
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

సెప్టెంబర్ 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-








మయూర్ హెర్బల్ ఫినాయిల్

ROSE, JASMINE, SANDAL, FRESH, LEMON

అందరికీ అందుబాటు ధరతో కేవలం రూ. 2/- లకే పౌచ్ ప్యాక్.

మీ పరిసరాల పరిశుభ్రతే పరిపూర్ణ ఆరోగ్యం !





# వినాయకచవితి శుభాకాంక్షలు !

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్



**శ్రీ వెంకట్ చంగవల్లి గారికి**

వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతూ...






ఇట్లు,
**శివానందస్వామి**
అర్చకులు,
పాకాల, చిత్తూరు జిల్లా,
సెల్ : 94948 07544

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : **యజ్ఞోపవీతం**, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966



# సాయిబాబా భక్తులకు అద్భుత అవకాశం !



ఐదు మంది చందాదారులను చేర్పించండి !
మీరు ఉచితంగా సంవత్సర చందా పొందండి !
పది మంది చందాదారుల్ని చేర్పించండి !
మీరు ఉచితంగా సంవత్సర చందాదారులుగా అవడమేకాక, సాయి పారాయణ గ్రంథం ఉచితంగా పొందటమే కాక, బాబా ల్యామినేటెడ్ ఫోటోను మీరు ఉచితంగా పొందండి !
ఈ అద్భుత అవకాశం పరిమిత కాలం మాత్రమే. త్వరపడండి !!

వివరాలకు : **సాయిసన్నిధి**, 5/52, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.
సెల్ : 99662 50595, 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే "స్వర్గధామమే" అవుతుంది.

ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగాచెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M = రు.10,000
కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. = రు. 2,000
2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M = రు. 9,000
39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M = రు. 8,000
హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M = రు. 4,000
లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) = రు. 5,000
లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) = రు. 2,500
లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) = రు. 1,500
మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి. మేనేజర్, యజ్ఞోపవీతం,



ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.




**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువః । ఓం త త్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్

సంపుటి : 13 (8) సెప్టెంబరు 2015 సంచిక : 6



## విషయసూచిక




| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| సెప్టెంబరు,నవంబరు,డిశంబరు,జనవరి నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| గూగుల్ సి.ఇ.ఓ సుందర్‌పిచాయ్ గురించి . .. | : | 7 |
| బ్రాహ్మణులకు మాత్రమే..బ్రాహ్మణులకు మాత్రమే అంటూ బ్రాహ్మణులను మోసం చేసిన బ్రాహ్మణుడు | : | 8 |
| ఒంగోలు తెలుగు బ్రాహ్మణ తమ్ముళ్ళచే సభా రసాభాస | : | 9 |
| దేవతా నానాత్వము-సనాతన ధర్మము. -బ్రహ్మశ్రీతెలకపల్లి | : | 10 |
| ధారావాహికం:మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 11 |
| ధారావాహికం:ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | : | 12,13,14 |
| వినాయక వ్రతకల్పం-పూజావిధానంతో సహా... | : | 15నుండి 25వరకు |
| శ్రావణమాసంలో చేయవలసిన పనులు | : | 26 |
| వార్తలు | : | 27 |
| ధారావాహికం:పురాణ మీమాంస -బ్రహ్మశ్రీ కప్పగంతుల | : | 28 |
| శ్రాద్ధమహిమ | : | 29,30 |
| వార్తలు | : | 31 |
| ధారావాహికం:విద్యా,ఉద్యోగ సమాచారం | : | 32 |
| ధారావాహికం :చిన్నారుల పేజి-శుక్రాచార్యుడు,కచుడు,ఆదర్శ గురుశిష్యులకథ: | | 33 |
| సెప్టెంబరు నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37 |
| ఉచిత వివాహ పరిచయ వేదికల సమాచారం | : | 38 |


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి.శాశ్వతమైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి సంచిక వెలువడింది).అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.


email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్బాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

### విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుడె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.7842691270.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260.
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీదేవులపల్లి పవన్‌కుమార్‌శర్మ,ఎర్రగొండపాలెం,ప్రకాశంజిల్లా,సెల్:9494868251.
శ్రీసోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.
శ్రీ కాకర.రామారావు,డొంకాడ అగ్రహారం,విజయనగరం,సెల్:7075487254.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది.

ఆశక్తి ఉన్నవారు సెల్: **9966250595**ను సంప్రదించగలరు. 2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవచ్చును.

**విజయవాడ,గుంటూరు,విశాఖపట్టణాలలో మా ప్రతినిధులుగా పనిచేసేవారు కావలెను. .సంప్రదించగలరు.**

### యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండ వని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

### ఆగష్టు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా


మా విజయనగరం ప్రతినిధి శ్రీ కాకర.రామారావు,డొంకాడ అగ్రహారం -14మంది వార్షికచందాలు.
మా నెల్లూరు ప్రతినిధి శ్రీ వంకా శ్రీహరి ప్రసాదరావు - 3 వార్షికచందాలు+ 3సం॥ల చందా ఒకటి.
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ డి.కాశీనాథ్‌శర్మ - ఒక వార్షిక చందా.
మాహైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు - రెండు వార్షిక చందాలు.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు - ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులు శ్రీకామేశ్వరప్రసాద్,నెల్లూరు వారు - ఒకచందా.
మా ఆత్మీయులు శ్రీ కే.వి.మోహన్,నెల్లూరు వారు - ఒక చందా.
మా ఆత్మీయులు శ్రీ బి.సూర్యనారాయణరావు,వెంకటగిరి - ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులు శ్రీ టి.యస్.కామేశ్వరరావు,రాయచూర్ - ఒక వార్షికచందా.

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

## శ్రావణమాసం పేరంటంలో శనగలు ఇవ్వడం ఎందుకు?

శనగలకు ప్రత్యేకమైన అక్షణం వుంది.శనగకానీ ఎవరికైనా ఇచ్చిన శనగను దారంతో గ్రుచ్చి దండచేసిన అది ఎవరికైనా వేయాలి. అంటే పెద్దస్థాయిలో ఉండేటటువంటి పరమ గురువలైనవారి మెడలో లేస్తారు. ఆ హారాలు ఢిల్లీలో ఇప్పటికీ ఒక దేవాలయం వుంది. దానిని మలయామందిర్ అని పిలుస్తారు. ఢిల్లీకి నడిబొడ్డులో ఒక కొండమీద వుంటుంది. సుబ్రహ్మణ్య దేవాలయం ఆదేవాలయం లోపలికి వెళుతుంటే ఎడమ చేతిప్రక్కన పూలు,పండ్లు అమ్మేకొట్లు వుంటాయి. అక్కడ శనగలు మాలలు కట్టి మేకుకు పెట్టివుంటాయి. అవి శంకరభగవత్పాదుల మెడలో వేయడానికి ఇస్తారు. పరమ గురువులైన వారి మెడలో అంకురములు కట్టే శనగల మాల కట్టి వేస్తారు. పరమ గౌరవం అలా వేయండి.యాలకుల మాలలు వేస్తూంటారు. ఇప్పటికీ కంచి కామకోటి పీఠాధిపతులకు యాలకుల మాల వేస్తుంటారు.సుగంధ ద్రవ్యమాలలు శనగగానీ ఇచ్చినట్లు యితే అంకుర స్వరూపంలావుండి అమ్మవారియొక్క పరిపూర్ణ అనుగ్రహమునకు అదిహేతువు. అందుకు శనగలు నానపోసి ఇస్తారు.తప్ప ఎండిపోయిన శెనగలు ఇవ్వరు. తడిపిన శనగలు ఇచ్చారు అనుకోండి లోపల అంకుర ప్రారంభం అయిపోతుంది. ఆవిడ తీసుకున్న ఇంట్లో పెట్టుకుంది అనుకోండి తెల్లవారేసరికి అంకురాలు వచ్చేస్తాయి. అలా అంకురం వచ్చే శనగలు సుహాసిని స్త్రీ పుచ్చుకుంది.అంటే సాక్షాత్తు లక్ష్మీ పుచ్చుకున్నట్లే. అపారమైన ఐశ్వర్యమునకు అది హేతువు. శ్రావణమాసం అంతా లక్ష్మీతత్వం విశేషంగా ప్రకాశిస్తుంది.చిన్న చిన్న పనులచేత లక్ష్మీదేవి అనుగ్ర హం పరిపూర్ణంగా కలిగేకాలం కాబట్టి శనగలు తాంబూలంతో కలిపి వచ్చిన సుహాసినిలకు ఇస్తారు.ఆరోజంతా ఇల్లు లక్ష్మీప్రదంగా గడుస్తుంది.

గాయత్రి యంత్రం







సంపాదకీయం

# బ్రాహ్మణ వ్యవస్థ ఎప్పుడు చైతన్యపడుతుంది?


బ్రాహ్మణ వ్యవస్థ ఎపుడు చైతన్యమవుతుంది? అసలు చైతన్యం కావాలనిపిస్తేగదా. ఈ సృష్టిలో 84లక్షల జీవరాశులు వున్నాయి. వాటిలో మానవజన్మలో బ్రాహ్మణ సామాజిక వర్గం కూడా వుంది. వీరిలో నూటికి 10శాతంలోపే వారికే తమవారిపట్ల అభిమానం,గౌరవం,మనవారికి సహాయమందించాలన్న కొంత తపనపడే వారున్నారు. మిగతా 90శాతం వారికి ఏదీ పట్టదు. ఆశ్చర్య విషయమేమంటే జాతీయ,రాష్ట్ర నాయకులమని డిజిగ్నేషన్‌లు పెట్టుకొని సభలకు,సమావేశాలలో హోదాతో గౌరవం పొందుతున్నవారి పరిస్థితి కూడా ఇంతే. ఇంత తీవ్రంగా ఆరోపిస్తున్నారేమిటండీ అని మీరునన్ను అడగవచ్చు. కానీ నావ్యధను సామాన్యులైన వారు,ఏహోదాలు లేనివారే గుర్తించారు. అందుకే వందలాదిమంది సామాన్యులైన బ్రాహ్మణులు గత సంచిక **"యజ్ఞోపవీతం"** పత్రికలో ప్రచురింపబడిన వ్యాసాలపై స్పంధించి అభినందనలు అందించారు. వారందరికీ మా ధన్యవాదాలు.

గత **"యజ్ఞోపవీతం"** పత్రికలో ప్రొఫెసర్ ఐలయ్య హిందువులపై,బ్రాహ్మణులపైచేసిన విమర్శలకు ఘాటుగా సమాధానాలు ఇచ్చాం. అలాగే ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ పీఠాధిపతులపై,హిందూమత ప్రబోధకులపై ఆయన చేసిన అనుచిత వాఖ్యలపై అత్యంత వివరంతో ఆయనకు సమాధానం ఇచ్చాము. దీనిపై సామాన్య బ్రాహ్మణులు ఎంతో మంది మా కార్యాలయానికి ఈమైల్స్,లేఖలు వ్రాసి ఆవేదన వ్యక్తపరిచారు. ఐతే ఒక్క బ్రాహ్మణసఘు జాతీయ,రాష్ట్ర నాయకులు దీనిపై ఒక్కరూ మాట్లాడలేకపోయారు. కారణం వారికి వారు పుట్టిపెరిగి పెద్దయై,హోదాలు అనుభవిస్తున్న కులంపై గౌరవం లేకపోవడమే. తమ వ్యక్తిగత హోదాకోసం డిజిగ్నేషన్‌కోసం సంఘం కావాలి తద్వారా సంఘంలో తాము నాయకులమని చెప్పుకోవాలి తద్వారా ఏదైనా తమ సామాజికవర్గంద్వారా పదవులు కావాలి తప్ప, తమ వర్గం వారి పట్ల తమహోదాతో చేయాల్సిన న్యాయం చేయడం లేదనే చెప్పాలి. తమకు వ్యక్తిగతంగా ఇబ్బంది లేదా నష్టం వచ్చినపుడు తనకు అందరూ మద్దతివ్వాలి. తమ వర్గంవారు ఏమైనా వారికి పట్టని స్థితిలో నేడు ఇంకా బ్రాహ్మణ వర్గం వుందంటే చాలా సిగ్గుచేటైన విషయం.

గుజరాత్‌లోని పటేల్ సమాజికవర్గంవారు తమను బలహీనవర్గం వారి జాబితాలో చేర్చాలని ఒక 23ఏళ్ళ కుర్రాడు పిలిపిస్తే లక్షలాది మంది ఆ సమాజికవర్గంవారు తరలి రావడంతో అక్కడున్న ప్రభుత్వమే కాదు,దేశ ప్రజలంతా ఎంతో ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఇలా బ్రాహ్మణులకు చైతన్యం వస్తుందా? ఖరా ఖండిగా అలాంటిది ఈ జన్మలో మీరూ,నేనూ చూడలేము. ఇలా అని నిరుత్సాహపర్చాలని కాదు. యువకుల్లో ఉండాల్సి చైతన్యం లేదు. లక్ష్యం లేదు. 84లక్షల జీవరాశుల్లో మనం కూడా వున్నాం అంతకంటే ఏమీ లేదనే చెప్పాలి.


మనకు చైతన్యం ఎపుడు వస్తుంది? మన సమస్యలను మనం పరిష్కరించుకోలేం. మరి ఇతరులనూ పరిష్కరించమనీ అడగలేం. మనం ఐక్యంగా ఉండలేం. ఐక్యతగా వుండాలని సభల్లో సమావేశాల్లో వేదికలపై ఉపన్యాసాలు ఇచ్చి మభ్యపెట్టగలం. ఆంధ్రరాష్ట్రం విడిపోయి రెండు రాష్ట్రాలై ఏడాదైనా ఇరు రాష్ట్రాల్లో బ్రాహ్మణసంఘాలు వారు ఎక్కడైనా కార్యాలయం ఏర్పాటు చేయగలిగారా? ఏ సామూహిక సమస్యను లక్ష్యంగా తీసుకున్నారా?. ఏది సాధించారు? అసలు మీకు ప్రణాళిక ఒకటి వుందా? ఒక్కసారి మీ మనసుపెట్టి ఆలోచించి మీకు మీరే నిజాయితీగా సమాధాన పడండి మహాశయా!





ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: yagnopaveetham@gmail.com



# సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల పండుగలు, సెలవులు మరియు శుభముహూర్తాలు



**సెప్టెంబరు – 2015**

2.సంకటహర చతుర్థి
5.ఉపాధ్యాయదినోత్సవం, శ్రీకృష్ణాష్టమి,
9.గురుమౌఢ్య త్యాగము
11.మాస శివరాత్రిచ
13.పోలాల అమావాస్య
14.ఉత్తర కార్తె
16.వరాహజయంతి
17.వినాయకచవితి
18.ఋషిపంచమి
21.జ్యేష్ఠపంచమి
24.పరివర్తనైకాదశి, వామన జయంతి
25.బక్రీద్
26.శని త్రయోదశి
27.అనంతపద్మనాభ వ్రతం
28.హస్త కార్తె, మహాలయ పక్షారంభం
30.ఉండ్రాళ్ళ తద్దె
31.సంకటహర చతుర్థి, ఇందిరాగాంధి వర్ధంతి

**అక్టోబరు 2015**

1.సంకటహర చతుర్థి
2.గాంధీజయంతి,
5.మద్వాష్టమి,
10.శనిత్రయోదశి
11.మాసశివరాత్రి, చిత్తకార్తె
12.మహాలయ అమావాస్య
13.దేవీనవరాత్రులు ప్రారంభం
15.మొహర్రం నెల ప్రారంభం
18.తులా సంక్రమణం
19.మూలా సర్వతీ పూజ, దేవిత్రిరాత్ర వ్రతం
21.దుర్గాష్టమి
22.మహర్నవమి
23.విజయదశమి
24.స్వాతి కార్తె, మొహర్రం
27.వాల్మీకి జయంతి
30.అట్లతద్దె

**నవంబరు 2015**

7.విశాఖ కార్తె
9.మాసశివరాత్రి
10.నరకచతుర్థి
11.దీపావళి అమావాస్య
12.కేదార గౌరి వ్రతం, కార్తీక స్నానారంభం, ఆకాశదీపారంభము
13.భగినీహస్త భోజనము
14.త్రిలోచన గౌరీవ్రతం, నేహ్రూ జయంతి
15.నాగుల చవితి
21.యజ్ఞవల్క్య జయంతి, అనూరాధ కార్తె
23.చిల్కుద్వాదశి, శ్రీసత్యసాయి జయంతి
25.కార్తీక పూర్ణిమ, గురునానక్ జయంతి
29.సంకటహర చతుర్థి

**డిసెంబరు 2015**

3.జ్యేష్ఠ కార్తె
6.అంబేద్కర్ వర్ధంతి
9.మాస శివరాత్రి
16.మూల కార్తె
17.సుబ్రహ్మణ్య షష్ఠి
19.కాలభైరవాష్టమి
21.గీతాజయంతి, ముక్కోటి, వైకుంఠ ఏకాదశి
22.మత్స్య ద్వాదశి
23.హనుమత్ వ్రతం
24.మిలాదున్‌నబీ
25.క్రిస్మస్, దతాత్రేయ జయంతి
26.శివ ముక్కోటి
29.సంకటహర చతుర్థి, పూర్వాషాఢ కార్తె

**జనవరి 2016**

1.ఆంగ్ల సంవత్సరాది
6.సఫలైకాదశి
8.మాస శివరాత్రి
11.ఉత్తరాషాఢ కార్తె
12.శ్రీవివేకానంద జయంతి
14.భోగి, మకర సంక్రమణం
15.మకరసంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం
16.కనుమ
17.ముక్కనుమ, సావిత్రీ గౌరీవ్రతం
20.పుత్రైకాదశి
21.కూర్మద్వాదశి
24.శ్రవణ కార్తె
26.రిపబ్లిక్ డే
27.సంకటహర చతుర్థి
30.మహాత్మాగాంధీ వర్ధంతి

**ఫిబ్రవరి 2016**

6.మాసశివరాత్రి, శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్ఠమి
18.భీష్మఏకాదశి, రామకృష్ణపరమహంస జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహర చతుర్థి

## అక్టోబరు శుభముహూర్తాలు

అక్టోబరు 18 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి, జ్యేష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.49ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు.

అక్టోబరు 19 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ షష్టి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.56 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

అక్టోబరు 23.శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

అకోబరు 26 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం.

అక్టోబరు 30 శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ తదియ, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.55 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

## నవంబరు శుభముహూర్తాలు

నవంబరు 1 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ షష్టి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.28 ని॥లకు ఉపనయనమూతన విద్యారంభం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు..

నవంబరు 2 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.58 ని॥లకు అన్నప్రాశన, గృహప్రవేశం, క్రవిక్రయాదులకు.

నవంబరు 5 గురువారం ఆశ్వీయుజ శుద్ధ దశమి, మఖనక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.15 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం నూతన వ్యాపారాదులకు

నవంబరు 6 శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.15ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయం, నూతన వ్యాపారాదులు

నవంబరు 16 సోమవారం కార్తీక శుద్ధ పంచమి, పూర్వాషాఢ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

నవంబరు 18 బుధవారం కార్తీక శుద్ధ సప్తమి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 22 ఆదివారం కార్తీక శుద్ధ ఏకాదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.9.45 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 27 శుక్రవారం కార్తీక బహుళ విదియ, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 30 సోమవారం కార్తీక బహుళ పంచమి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.05 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

## డిసెంబరు శుభముహూర్తాలు

డిసెంబరు 2 బుధవారం కార్తీక బముళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.55 ని॥లకు నూతన విద్యారంభం ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 16 బుధవారం మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి వ్యాపారాదులకు.

డిసెంబరు 17 గురువారం మార్గశిర శుద్ధ షష్ఠి, శతభిష నక్షత్రం, ధనురల్నం, ఉ.8.10ని॥లకు నూతనవిద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 18 శుక్రవారం మార్గశిర శుద్ధ సప్తమి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు

డిసెంబరు 20 ఆదివారం మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు విద్యారంభ, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 21 సోవవారం మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

డిసెంబరు 24 గురువారం మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 27 ఆదివారం మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.15ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు

డిసెంబరు 31 గురువారం మార్గశిర బహుళ షష్ఠి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.6.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

## పుష్యమాసము – శూన్యమాసము ముహూర్తాలులేవు. (డిసెంబరు’15, జనవరి’16)

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,

2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం

2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు

2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.

2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.



# గూగుల్ సి.ఇ.ఓ సుందర్ పిచాయ్ మనవాడే

అంతర్జాతీయ ఇంటర్నెట్ సామ్రాజ్యమైన గోగుల్ చక్రవర్తిగా మన భారతదేశం,అదీ దక్షిణాది రాష్ట్రంకు చెందిన సుందర్‌పిచాయ్ మన బ్రాహ్మణుడే అని తెలపడానికి **"యజ్ఞోపవీతం"** ఎంతో గర్వపడుతుంది.ఈ కీర్తి ప్రతి ఒక్క బ్రాహ్మణుడు ఆనందించాల్సిందే. మరో విషయం బ్రిటీష్ ప్రభుత్వం భారతీయుల్ని కట్టుబానిసలుగా చేసి భారతదేశాన్ని పాలించింది. ఇదే భారతీయుల్ని వారి మేధాసంపత్తికి నేడు అమెరికా దేశస్థులు పట్టంకడుతున్నారు.మన ఆంధ్రుడైన సత్య నాదెళ్ళ అమెరికా సంస్థ మైక్రోసాఫ్ట్ సి.ఇ.ఓగా నియమితులయ్యారు. ప్రపంచ చరిత్రలో భారతజాతి ఆణిముత్యాలుగా నిలిచిపోయారు.

వేలకోట్ల డాలర్లు ఆదాయాలు ఆర్జించే మరో అమెరికన్ దిగ్గజం కంపెనీకి మన భారతీయుడు సారథ్యంవహించారు.టెక్నాలజి దిగ్గజం గూగుల్‌కి తాజాగా భారతీయుడయ్యిన సుందర్ పిచాయ్ (43) సి.ఈ.ఓగా నియమితులయ్యారు.ఇప్పటదాకా ఆయన గూగుల్ ఇంటర్‌నెట్ వ్యాపారాలకు సంబంధించిన ప్రొడక్షన్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి ఇంన్‌చార్జిగా వున్నారు.

**యువతకు స్ఫూర్తి:-**చెన్నైయ్‌కి చెందిన తమిళ బ్రాహ్మణ కుటుంబంలో సుందర్ జన్మించారు.ఆయన కుటుంబం రెండుగదుల అపార్టుమెంటులో చిన్నతనం నుండి గడిపాడు.మధ్యతరగతి కుటుంబం నేపథ్యం కావడంతో చాలా కాలంపాటు ఇంట్లో టి.విగానీ,కారు గానీ ఏందేది కాదు. ఎక్కడికైనా వెళ్ళాలంటే స్కూటీలోనో లేకుంటే బస్సుల్లో వెళ్ళేవారు. సుందర్ స్కూల్‌లో క్రికెట్ కెప్టెన్‌గా కూడా వ్యవహరించేవారు.తన సారథ్యంలో పలుసార్లు ఆయన టీమ్ ప్రాంతీయ టోర్నమెంట్లు గెల్చుకుంది.సుందర్ తల్లి స్టెనోగ్రాఫర్‌గా పనిచేశారు తండ్రి రఘునాథ్ పిచాయ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్.బ్రిటన్ సంస్థ జి.ఈ.సి.కి చెందిన ఎలక్ట్రికల్ పరికరాల ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు చూసేవారు.సుందర్‌కు టెక్నాలజీనీ పరిచయం చేసింది ఆయనే.సుందర్‌కు 12ఏళ్ళ వయసు అప్పుడు వారింట్లోకి మొట్టమొదటిసారిగా టెలిఫోన్ వచ్చింది.టెక్నాలజి చేసే అద్భుతాలను అది పరిచయం చేసింది.తాను డయల్ చేసిన నెంబరును ఆయన గుర్తించుకొనేవారు.ఈ నైపుణ్యమే ఆయనకు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడిందది. సుందర్ అమెరికా ప్రయాణానికి విమాన టిక్కెట్లు కొనేందుకు ఇతర ఖర్చులకోసం తండ్రి ఋణం కోసం దరకాస్తుపెట్టుకున్నాడు.కానీ ఋణం రాకపోవడంతో అప్పటిదాకా పొగు చేసిన పొదుపు మొత్తంలోనుంచి డబ్బు ను ఖర్చు చేశారు.విమానచార్జీ ఆయన ఏడాది సంపాదన కంటే కూడా చాలా ఎక్కువ. ఐతే ట్రాన్స్‌పోర్టు చదువును మధ్యలోనే ఆపి అప్లయ్‌డ్ మెటీరియల్ అనే కండెక్టర్ తయారీ సంస్థలో ఇంజనీరింగ్ చేశారు.2002లో వార్టన్ నుంచి యం.బి.ఏ చేశారు.మెకిన్సీలో కన్సల్‌డెంట్‌గా పనిచేశారు.గూగుల్ సొంత బ్రౌజర్ రూపొందుంచుకోవాలని తొలిసారి ప్రతిపాదించినది ఆయనే.అప్పటికీ పి.ఈ.ఓ. ఏరిక్‌స్మిక్ తప్ప మిగతా సహ వ్యవస్థాపకులంతా సుందర్ ప్రతిపాదనకు మద్దతు పలికారు. మొబైల్స్,డెస్క్‌టాప్ పి.సి.లకు సంబంధించిన బ్రౌజర్ మార్కెట్‌లో గూగుల్ క్రోమ్‌కు దాదాపు 32శాతం వాటా వుంది.యాన్‌డ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను మరింత మెరుగుగా తీర్చిదిద్ది అత్యంత ప్రాచుర్యంలోకి తెచ్చినది సుందరే.సుందర్ భార్య పేరు అంజలి. వారికి ఒక కుమారుడు,ఒక కుమార్తె. పాఠశాల రోజుల నుంచి సుందర్‌కు అంజలికి పరిచయం వుండేది.అది కొన్నాళ్ళకు ప్రేమ వివాహానికి దారి తీసింది. ఐ.ఐ.టి. ఖరగ్‌పూర్‌లోని ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా అంజలికి సుందర్ ప్రపోజ్ చేశారు.

**వార్షిక జీతం: 310కోట్లు :** ప్రస్తుతం గూగుల్‌లో సహ ఉద్యోగులు ఆయనను అందరికీ ఆత్మీయుడుగా అభివర్ణిస్తారు.స్వతహాగా సుందర్ సిగ్గరి. సోషల్‌మీడియా మాధ్యమంగా తనకు అభినందనలు తెలిపేవారిని కూడా కొంతమందికే ధన్యవాదాల మెసేజ్‌లు పెట్టారు. వీరిలో మైక్రోసాఫ్ట్ భారత ప్రధాని మోడి,కేంద్ర ఐ.టి.శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్,ప్రెసిడెంట్ సాఫ్ట్‌బ్యాంకు నిఖేష్ ఆరోరా,సి.ఈ.ఓ. సత్యానాదేళ్ళ,యాపిల్ సి.ఈ.ఓ టీమ్‌కుక్ మొదలైనవాళ్ళు వున్నారు.

## బ్రాహ్మణులు,రాజ్‌పుట్‌లూ వెనుకబడిన వర్గాలవారే!



"సామాజికంగా రిజర్వేషన్లు దీర్ఘకాలిక పరిష్కారం కాదు. తాత్కాలి కంగా లేదా మధ్యకాలికంగా నైతే అవి భేష్... కానీ, ఏ సమస్యకైనా వాస్తవ పరిష్కారం కాలేవు. జాట్లు, పటేళ్ళవంటి వర్ధమాన సామాజిక వర్గాలు రిజర్వేషన్ కావాలంటుంటే బ్రాహ్మణులు, రాజ్‌పుట్‌లు, భూమిహర్లను మాత్రం ఎందుకు మినహాయించాలి? ఈరోజుల్లో అవి వెనుకబడిన వర్గాలే మరి" **- పటేళ్లఉద్యమనేత,హార్ధిక్ పటేల్‌కు కాంగ్రెస్ అధికార ప్రతినిధి.అభిషేక్‌సింఘ్వి,ట్విట్.**

## ప్రముఖుల జీవిత కాలం:-

| | |
|---|---|
| ఝాన్సీలక్ష్మీభాయి | 23సంవత్సరాలు. |
| అల్లూరిసీతారామరాజు | 24సంవత్సరాలు |
| భగత్‌సింగ్ | 24సంవత్సరాలు |
| చంద్రశేఖర్‌అజాద్ | 25సంవత్సరాలు. |
| జాన్‌కిట్స్ | 25సంవత్సరాలు |
| ఆదిశంకరాచార్య | 32సంవత్సరాలు. |
| శ్రీనివాస రామానుజ | 32సంవ్సరాలు |
| బ్రూస్‌లీ | 33సంవ్సరాలు. |
| స్వామి వివేకానంద | 39సంవ్సరాలు. |
| సుబ్రహ్మణ్యభారతి | 39సంవ్సరాలు. |
| మార్టిన్ లూథర్‌కింగ్ | 39సంవ్సరాలు. |

"క్రమశిక్షణే విజయానికి సోపానం"



# బ్రాహ్మణులకు మాత్రమే... బ్రాహ్మణులకు మాత్రమే అంటూ బ్రాహ్మణులను రూ.25కోట్ల వరకు మోసం చేసిన బ్రాహ్మణుడు

వేద గాయత్రి అగ్రహారం బ్రాహ్మణులకు మాత్రమే ఇళ్లస్థల ప్లాట్లు 100సులభవాయిదాల్లో కొనుగోలు చేయవచ్చు అంటూ **"భక్తి"**టీ.విలో విపరీతమైన ప్రచారం చేసి,బ్రాహ్మణ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి,బ్రాహ్మణులు నిర్వహించే ఆధ్యాత్మిక పత్రికల్లో ("దర్శనమ్") ప్రకటనలు ఇచ్చి బ్రాహ్మణులనే మోసం చేసిన బ్రాహ్మణుడు యల్లాప్రగడ ప్రభాకరశర్మ.

**మధ్యతరగతి మరియు పేద బ్రాహ్మణుల సొంత ఇంటి కలను నెరవేర్చాలి అనే ఆలోచనకు ప్రతిరూపమే ఈ వేద గాయత్రి అగ్రహారమని,భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ తరుణంలో సామాన్య మానవునికి సొంత ఇల్లు అనేది కలగానే మిగిలిపోతున్నదని,అటువంటి సమయంలో మధ్యతరగతి,పేద బ్రాహ్మణుల కలను నెరవేర్చడానికి అభివృద్ధి చేసినదే ఈ వేద గాయత్రి అగ్రహారమని,** [illegible] **అంతేకాదు ఈ అగ్రహారములో 200గజముల స్థలము ధర ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమేనని,అంతే కాకుండా ఈ అగ్రహారం వారు వాయిదాల పద్ధతి లో కూడా స్థలాలను ఇస్తున్నారని,మొత్తం సొమ్ములో 20శాతం ముందు చెల్లించి తమ పేరుమీద స్థలమును రిజిష్టర్ చేయించుకోవచ్చునని,** [illegible] 100 [illegible] **ప్రభాకరశర్మ తన గురించి తెలుపుతూ. . .** సనాతన ధర్మాలను,సదాచారాలను,పరిరక్షిస్తూ...సమాజ ఉద్ధరణలో,సమసమాజ స్థాపనలో కృషిని నిరుపమానంగా తాను నిర్వర్తిస్తున్నట్లు, ఒక నిబద్ధత,నియమము,సచ్ఛీలత పుట్టుకతోనే అలవర్చుకుని,ఆ విలువలను తమ రోజువారి జీవన సమయంలో ఆచరిస్తూ ముందుకు సాగిపోతారు బ్రాహ్మణులని,నిత్యాన్న హోత్రాలు,వేదవేదాంగాల అధ్యయనం,సదా దైవనామస్మరణలో గడిపే బ్రాహ్మణుల ఆచారవ్యవహారాలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు కొన్ని కారణములచేత బ్రాహ్మణులలో కొరవడిన ఐక్యతను సంఘటిత పరచటానికి **బ్రాహ్మణులు బ్రాహ్మణులుగా బ్రతకడానికి భూలోకంలో ఇంతకంటే యోగ్యమైన స్థలము ఇంకొకటి లేదు అనే విధముగా గాయత్రి మాత ఆశీస్సులతో,ఈ వేద గాయత్రి అగ్రహారమునకు శ్రీకారం చుట్టినట్టు రాఘవేంద్ర రియల్ ఎస్టేట్ అధినేత యలాలప్రగడ ప్రభారశర్మ అని ఆయన పేర్కొన్నారు**హైదాబాద్‌లోని కొత్తపేట,న్యూనాగోల్‌లో **"వేద గాయత్రి అగ్రహారం"**పేరుతో కార్యాలయం ప్రాంభించి,గత ఐదేళ్లగా నిర్వహించి తుదకు బోర్డు తిప్పేసారు.

ఇదే కోవలో **మరికొందరు బ్రాహ్మణులను మాత్రమే మోసం చేస్తున్న మేథావులున్నారు.** వారతో వై.వి.శాస్త్రి,ప్రస్తుతం వనితా టీ,విలో **"ఆనందసిద్ధి"** కార్యక్రమ (ప్రాయోజిత) నిర్వాహకులు. ద్రాక్షారామంలోనూ,కాశీలలో **"బ్రాహ్మణ సత్రాలు"**పెడతానని భక్తి టి.విలో జనాల దగ్గర వసూలు చేసిన మేధావి. కలకత్తాలో అమ్మవారి పూజకు పురోహితులు కావాలంటూ అనంతపురం,కడప,నెల్లూరు తదతర ప్రాంతాల్లోని వందలాది పురోహితులను తీసుకొని వెళ్తానని,వారి వద్ద చార్జీల నిమిత్తం వెయ్యిరూపాయల చొప్పున ఒక్కొక్కరివద్ద వసూలుచేసి దిగమింగిన ఘనుడీతడు. ప్రస్తుతం పూజలు,హోమాలపేరుతో **"భక్తి"** టివిలో ప్రకటనలు ఇస్తూ ప్రస్తుతం ఇంకా మోసం చేస్తూనే ఉన్నాడు.మరో వ్యక్తి గాయత్రీ సేవా ట్రస్టు పేరుతో వృద్ధాశ్రమం,శిసు సంరక్షణశాల అంటూ డబ్బు వసూలు చేసి దిగమింగుతున్న మరో వ్యక్తి పద్మనాభరావు.**ఇలా చాలా మంది మన చుట్టూ వుండి మనల్నే బ్రాహ్మణుల్నే మోసం చేస్తున్న ఈ బ్రాహ్మణుల పట్ల మనం అప్రమత్తంగా వుండాలి.**

# హిందూరాష్ట్రం కావాలని నేపాల్ ముస్లీముల ఆందోళన



**నేపాల్‌లో ఇదొక అసాధారణ చర్య :** హిందూరాష్ట్రం కావాలంటూ ముస్లీములు పోరాటం చేస్తున్నారు. లౌకిక రాజ్యాంగం క్రింద కంటే ఒక హిందూరాష్ట్రం క్రిందనే సురక్షితంగా ఉం టామంటూ ముస్లీములు వీధిపోరాటాలకు సిద్ధమై బలమై పోరాటం చేస్తున్నారు.దేశం యొక్క గత కాలపు హిందూమతం గుర్తింపు కావాలని,లౌకికరాజ్యం క్రింద జరుగు తున్న ప్రచారం వెనుక కొన్ని శక్తులు వున్నాయని నేపాల్‌దేశ ముస్లీములు భావిస్తున్నారు.ఇస్లాం మతం రక్షించుకోవడానికి ఒక హిందూమత రాష్ట్రం ప్రకటించాలని తాము డిమాండ్ చేస్తున్నామని, అందుకే ఇంతమంది ముస్లీములు తమ నోరు తెలరిచారని ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తున్న ముస్లీ సంస్థలు పెద్దలు చెబుతున్నారు.క్రైస్తవ మిషనరీలు ఇతర మత విశ్వాసాల నుండి ప్రజలు క్రైస్తవ మతం అనుసరించే విధంగా ప్రభావితం చేస్తున్నాయని సి.పి.యన్.యు.యం.యల్. సభ్యురాలు అనార్కలీమియా చెబుతున్నారు. దానికోతు తనకు వ్యక్తిగతంగా కూడా ఇలాంటి అనుభవం ఎదురయ్యిందని కూడా ఆమె చెబుతుంది.లౌకిక వాదాన్ని నేపాల్ దత్తత తీసుకోరాదని దీనివల్ల భవిష్యత్తులో మరింత సమస్యలు వస్తాయని కూడా ఆమె తెలిపారు.యు.సి.పి.యన్.(మావోయిస్ట్)కు అనుబంధంగా పనిచేస్తున్న ముస్లీం మతం ముక్తి,మోక్ష ఛైర్మన్ రుద్మిద్దిన్ ఫర్ కూడా నేపాల్‌లో క్రైస్తవ మతం యొక్క ప్రభావమెరగడం నిజమేనని ఒప్పుకున్నారు.దేశం లౌకికి టర్నింగ్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలంగా ఐక్యతగా వున్న ముస్లీములు మరియు హిందువులు విశ్చిన్నం అయ్యే ప్రమాదం వుందని కాబట్టి తోటి పౌరులు మత సహనంతో జీవించకడానికి దేశంలో పాత హిందూమతం మళ్ళీ రావాలని అక్కడి ముస్లీములు ఆకాంక్షిస్తున్నారు.

"ఆత్మవిశ్వాసమే అభివృద్ధికి మూలం"

# బ్రాహ్మణ సంక్షేమ కార్పరేషన్ యం.డి. వెంకట్ పాల్గొన్న సభలో బ్రాహ్మణ తెలుగు(దేశం) తమ్ముల వర్గపోరుతో రసాభాసాగా మారిన వైనం.

బ్రాహ్మణ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన వెంకట్ ఆంధ్రరాష్ట్రంలోని 13 జిల్లాలకు గాను 12 జిల్లాలలో విస్తృతంగా పర్యటించి,కార్పొరేషన్ లక్ష్యాలను,పథకాలను వివరించి జయప్రదంగా ముగించుకుని, ఆగష్టు 15వతేదీన ఒంగోలులో స్థానిక తెలుగుదేశం పార్టీకి అనుబంధ బ్రాహ్మణ సంఘమైన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సభ రసాభాసాగా జరిగింది.దీనికి ఎవరో ఇతరులు అంటే తెలుగుదేశం పార్టీకి చెందని వారివల్లో లేదా మరే ఇతర బ్రాహ్మణ సంఘాల వల్ల కాదు. సాక్షాత్తు తెలుగుదేశం పార్టీకి చెందిన బ్రాహ్మణ ఇరువర్గాల వర్గపోరువల్లే జరిగింది.ఈ సభలో ముఖ్య ప్రసంగీకులు,అతిథి అయిన వెంకట్ అసహనానికి గురికావాల్సి వచ్చింది.

తెలుగుదేశంపార్టీకి రెండు రాష్ట్రస్థాయి రెండు బ్రాహ్మణ సంఘాలు ఏర్పడ్డాయి.ఒకటి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మరో బ్రాహ్మణ సంఘమైన బ్రాహ్మణ చైతన్య వేదిక కార్యవర్గవారు కూడా హాజరయ్యారు.వెంకట్ సమక్షంలో ఇరువర్గాలవారు పరస్పరం ధూషించుకున్నారు.ఈ ధూషణలతో అక్కడికి వచ్చిన సామాన్య బ్రాహ్మణులకు గందరగోళ వాతావరణం ఏర్పడింది.ఒంగోలు శాసనసభ్యులు,జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఈ సభకు మరో అతిధిగా ఆహ్వానించారు. ఆయన తెలుగుదేశంపార్టీ ప్రసంగంలా ఆయన కొంత సమయం యధేశ్చగా వినియోగించుకున్నారు.ఈయన ప్రసంగంలో ఆయన స్థాయికి మించిన హామీలు కూడా ఇచ్చారు. బ్రాహ్మణులకు కార్పోరేషన్ స్థాయిలో పదవులను పందేరం చేయగలమని, ఒంగోలులో బ్రాహ్మణ అగ్రహారం ఏర్పాటు చేయగలనని హామీ ఇచ్చారు.రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో జభను నిర్వహించిన ఈ జిల్లానాయకత్వం రాష్ట్ర అధ్యక్షుడైన ఆనందసూర్య ఫోటోను ఫెక్సీమీద ముద్రించడమోగానీ,ఆయన పేరు సభలో ప్రస్థావించడం గానీ చేయకపోవడంతో ఆయన వర్గానికి చెందిన పలువురు బాహాటంగా ఆక్షేపణ చేశారు.

ఈ సమావేశానికి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వి.శ్రీరామమూర్తి,ఈ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కె.కుసుమ కుమారి,బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు సినిపురపు శ్రీధరశర్మ,డొక్కాబాబు,స్థానిక తెలుగుదేశం నాయకులు రాజేష్,దేనువకొండ సుబ్బారావు,అగస్త్యరాజు శివయ్య,చీమకుర్తి రాము,శ్రీనివాసఫణి,రాచకొండ శాస్త్రి,ఆలూరి వెంకట రమణారావు,గూడ రామమోహన్,ఒంగోలు లయన్సుక్లబ్ అధ్యక్షులు మహంకాళి వెంకట శేషయ్య తదితరులు హాజరయ్యారు.

# బ్రాహ్మణ సంక్షేమ కార్పరేషన్ ద్వారా ద్రోణాచార్య,చరక,చాణిక్య,ఆదిశంకరాచార్య పధకాలు - యం.డి. వెంకట్ వెల్లడి.

రాష్ట్రంలో భారతి స్కీము క్రింద ఇంటర్ మొదటి సంవత్సరంలోను,డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న 1173మంది విద్యార్ధులకు స్కాలర్ షిప్ గా బ్రాహ్మణ కార్పొరేషన్ మొదటి విడతగా విద్యార్ధుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని యం.డి వెంకట్ తెలిపారు. ఇంటర్‌వారికి రూ.10వేలు,డిగ్రీవారికి రూ.15వేలు చొప్పున చెల్లించడం జరిగిందని ఆయన చెప్పారు.

బ్రాహ్మణ నిరుద్యోగ యువకులకు ప్రావీణ్యం సంపాదించేం దుకుశిక్షణాతరగతులు అందించేందుకు **"ద్రోణాచార్య"** పథకం ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. తొలుతగా సెప్టెంబరు 1వ తేదీ నుండి విజయవాడలో బ్యాంకు పి.ఓలకు శిక్షణ యివ్వనున్నట్లు ఆయన చెప్పారు.త్వరలో సివిల్ సర్వీసెస్‌కు కూడా శిక్షణా తరుగతులు ఏర్పాటు చేయగలమని వెంకట్ అన్నారు.ఈ పథకానికి ఈ ఏడాది రూ.15కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు.

**చరక స్కీం** క్రింద అనారోగ్యులైన బ్రాహ్మణులకు ఆర్ధిక సహకారం అందిస్తామని,**చాణిక్య పథకం** ద్వారా వ్యాపారంచేసే బ్రాహ్మనులకు ఆర్ధికంగా సహకారం అందించబడుతుందని తెలిపారు.


**ఆది శంకరాచార్య పథకం** ద్వారా అపరకర్మలు చేసుకొనే భవనానికి మరియు అపరకర్మలు చేసుకొనేందుకు ఆర్ధిక సహకారం అందించగలమని వెంకట్ తెలిపారు.**తమ పథకాలన్నీ బ్రాహ్మణులకు మాత్రమే వర్తించబడతాయిని,ఇతర కులస్తులను వివాహం చేసుకున్న బ్రాహ్మణులకు ఈ పథకాలేవీ వర్తించవని ఆయన కరా ఖండితంగా వెల్లడించారు.**

**రాష్ట్రంలోనే అతి తక్కువ దరకాస్తులు : ప్రకాశం జిల్లాలో . ..**

ప్రకాశంజిల్లా వెనుకబడిన ప్రాంతమే అని మరోసారి ఋజువు చేసింది.బ్రాహ్మణ విద్యార్ధులకు స్కాలర్‌షిప్ దరకాస్తులు పెట్టినవారి సంఖ్య మిగతా జిల్లాలకంటే అతి స్వల్పం.దీనికి కారణం జిల్లాలోని బ్రాహ్మణసంఘాలవారిదే.

**వెంకట్ గారికి విన్నపం:-**

బ్యాంకు పి.ఓల శిక్షణ ఇస్తామని ఆగష్టు చివరివారంలో "ఆంధ్ర జ్యోతి"లో ప్రకటన ఇచ్చి,ఆగష్టు 30లోగా దరకాస్తుచేసుకోమని, సెప్టెంబరు ఒకటవ తేదీ నుండి విజయవాడలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు.ఇది నూటికి నూరుపాళ్ళు ప్రభుత్వ పథకం అనిపించేలా వుందే అంటే. .. మొక్కుబడి కార్యక్రమమే తప్ప ఎక్కువ మంది నిరుద్యోగులకు సమాచారం అందేదెలా? వచ్చేదెలా? మీరే ఆలోచించండి. తగిన సమయం దరకాస్తులకు కేటాయిస్తే ఎక్కువమంది వినియోగించుకోగలుగుతారు. ఆలోచించండి.



# దేవతా నానాత్వము-సనాతన ధర్మము

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

***శ్లో।। శుక్లాంబరధరం విష్ణు శశివర్ణం చతుర్భుజమ్ । ప్రసన్నవదనాం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాన్తయే***

అన్ని విఘ్నములు ఉపశమింపవలెనని కోరిక కలవాడు శ్రీమహావిష్ణుదేవుని ధ్యానింపవలెను.అనగా స్మరింపవలెను. ఆ విష్ణువును ఎట్టి వానినిగా ధ్యానింపవలెననగా తెల్లని వస్త్రములు కట్టుకొని యండవలెను.(పురాణముల ప్రకారము శ్రీమహావిష్ణువు యొక్క వస్త్రములు పసుపు నచ్చగా ఉండును) చంద్రుని వలె తెల్లని శరీరవర్ణము కలిగియుండవలెను.(శ్రీమహావిష్ణువు నల్లనివాడు అని పురాణములు) నాల్గు చేతులు కలవాడుగా ఉండవలెను.ఇది ఉభయత్ర సమానమే.ముఖములో అనుగ్రహించుభావము కనపడుచుండవలెను(అది ఉభయత్ర సమానమే)అని ప్రఖ్యాత విఘ్ననివారక మంత్రమిది.

***యేన నా యావకాభాకృతిర్భావ్యసే సో2పి లక్ష్మీసమస్తై: పరిక్రీడతే । కిం న సిద్ధ్యేత్ వపు: శ్యామలం కోమలం ధ్యాయత తస్య లీలాసరోవారధి కేళివనం నందనం తస్య భద్రాసనం భూతలం తస్య చాజ్ఞాకరీ శ్రీస్స్వయం।*** (మహాకవి కాళీదాస కృత శ్యామల దండకం) అమ్మా! నీవు ఊదారంగులో ఉన్నావని ధ్యానించినవాడు,వేలకొలది విధములైన లక్ష్ములతో క్రీడించును.
నీశరీరము నల్లగా కోమలముగా ఉన్నదని ధ్యానించినవానికి ఏమి సిద్ధించదు? అతనికి మహా సముద్రం కూడా క్రీడించు ఈతకొలను వలె అగును.అతనికి విహరించు వనము నందన వనమే అగును.అతనికి భూతలమే సుకుమారమైన బంగారు ఆసనమువలె ఉం డును.అతనికి సాక్షాత్ మహాలక్ష్మీదేవి ఆజ్ఞను పాటించే దాసి దాని వలె ఉండును.

ఈరెండు విధములైన ధ్యానములవలన (స్మరణలవలన) ఒకటే దేవుడు మన కోరికలను బట్టి వేరు వేరు విధములుగా ఉండునని ధ్యానించినచో ఆ కోరికలు సిద్ధించును.అంతేకాని దేవుడు వేరు కాదు.ఆ దేవునియొక్క రూపములు వేషములు మాత్రమే విభిన్నములైనవగును.వేదములో నిగడమను బ్రహ్మయజ్ఞప్రకరణమున ఒక భాగమిట్లు చెప్పుచున్నది.అనేక కోటి బ్రహ్మాండముల రూపమగు విశ్వమునకు సృష్టి కర్త ,పాలనకర్త,సంహారకర్త అయినవాడు సర్వేశ్వరుడు ఒక్కడే. ఆ ఒక్కడే కోట్లకొలది మానవుల కోరికల ప్రకారము భిన్నభిన్నముగా ఉండెనని ధ్యానింపవలెనని భావము. అందువలన 33కోట్ల దేవతలు అందురు. ఇతర మతస్థులు విమర్శించినట్లు పవిత్ర మహోన్నత సనాతన ధర్మము దేవతలు చాలామంది ఉందురని చెప్తారు. ఒక్కడే అయిన దేవుని మన అవసరము కొద్ది వైద్యము కోరినచో డాక్టర్ వేషములో ఉన్న మనిషిని ప్రార్ధింతుము. ఆ మనిషినే న్యాయము అడుగుట అవసరమనిపించినచో వకీలు వేషములో ఉన్న వానిని అడుగుదుము. రక్షణ కోరినచో పోలీసు వేషములో ఉన్న మనిషిని అడుగుదుము. మనుష్యత్వము ఒకటే లేదా ఒకటే మనుష్యునికి విభిన్న ఉద్యోగములు కూడా ఉండవచ్చును. అంతేకాని పామరులు అవివేకులు భావించినట్లు నానాపేర్లు గల దేవతలు వేరు వేరు కాదు. నామ్నీ,నాగ్రహ,అనగా పేరు ఏదైనను మాకు పక్షపాతము లేదు.స్వభావము మాత్రమే అవసరమే అది ఒక్కటే. ప్రజాపతి బ్రహ్మ ఒక దేవుడే అయినను ప్రజాపతియే స్వాహా అని హోమము చేసినను మరల బ్రహ్మణే స్వాహా అని మరొక పేరుతో కూడా హోమము చేయవలెను. ఆరెండును పేర్లు వేరేకాని దేవతాత్వము ఒకటే కదా!

శ్రీలక్ష్మీమదనందనంత్రిపసన్న:

**శ్రీ అనతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**



**దక్షిణభారత (ఉడిపి పర్యాయ,రామేశ్వర) యాత్ర**

తేదీ 1-1-2016 నుండి 20-1-2016 వరకు



ప్రతినిత్యం దేవతార్చన, మడితో భోజనము, రాత్రి ఉపాహారము,2 టీ/కాఫీ, వసతి సౌకర్యము, బస్సు చార్జీ, లగేజి కూలి చార్జీలు కలిపి.


**యాత్రాస్థలములు:** శ్రీశైలం,అహోబిలం,మహానంది,తిరుపతి,గోవిందరాజపట్టణం,మంగాపురం,గోల్డెన్ టెంపుల్,(వెల్లూరు),కంచి,తిరుక్కోయిలూరు,శ్రీముష్ణం,కుంభకోణం,తంజావూరు, శ్రీరంగం, మధురై, రామేశ్వరం, కన్యాకుమారి, సుసీంద్రం, తిరువనంతపురం,గురువాయూరు,సుబ్రమణ్యం ధర్మస్థళ,ఉడిపి,దుర్గాబెట్ట,పాజకాక్షేత్రం,గోకర్ణ,స్వాతిసవణూరు,హైదరాబాద్.

సీటు ఒక్కింటికి చార్జీ రూ. 14,800/-లు మాత్రమే,సీటు ఒక్కింటికి ముందుగా రూ. 3000/- చెల్లించి మీ సీటు రిజర్వు చేయించు కోగలరు. **వ్యవస్థాపకులు:**- డి.విజయేంద్ర చార్య కోస్గి,12-1-321/ఏ,ప్లాట్‌నెం. 12,ఆనంద్‌నగర్,రోడ్‌నెం. 4, నాగోల్,బండ్లగూడ, హైదరాబాద్, సెల్: 9866305191,9440702447.

**సూచన: 2015-నవంబరు,డిసెంబరులో 9రోజుల శ్రీలంక శాంకరీ దేవిశక్తి పీఠం యాత్ర కలదు.సీటు ఒక్కింటికి రూ.35,000/-**

"కండబలం కంటె బుద్ధిబలం గొప్పది"



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి

**735.** తండ్రి సదాచార వంతుడై, తల్లి శీలవతియైనప్పుడు బిడ్డలు సంస్కారవంతులవుతారు.

**736.** సర్వార్థసిద్ధి కొరకు రామాయణములోని యీ శ్లోకములను పఠించేది.

*శ్లో॥ జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబల: ।*
*రాజా జయతి సుగ్రీవో రాఘవేణా భిపాలిత: ॥*

*శ్లో॥ దాసోహం కోసలేంద్రస్య రామస్య క్లిష్టకర్మణ: ।*
*హనుమాన్ శత్రుసైన్యానాం నిహంతా మారుతాత్మజ: ॥*

*శ్లో॥ న రావణ సహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్ ।*
*శిలాభిస్తు ప్రహరత: పాదపైశ్చ సహస్రశ: ॥*

*శ్లో॥ అర్ధయిత్వా పురీం లంకామభి వాద్య చమైథిలీమ్ ।*
*సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్ ॥*

**737.** *"బ్రహ్మార్పణం బ్రహ్మహ విర్బ్రహ్మాగ్నే బ్రహ్మణాహుతమ్ ।*
*బ్రహ్మైవతేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా ॥*

హోమాగ్ని, హోమము చేయువాడు, హోమము చేయబడినది. అన్నియునూ బ్రహ్మ స్వరూపమునేయనెడి భావముతో కర్మలను చేయు మనుజుడు బ్రహ్మమునే పొందగలడు.

(భగవద్గీత -4అధ్యా - 24శ్లోకము)

**738.** సర్వకల్యాణమైన శివనామం జపించేవారిని ఎలాంటి దుష్టశక్తులూ బాధించలేవు. "ఓం నమశివాయ"

**739.** ధర్మబద్ధం కాని శృంగారం అనారోగ్యానికి హేతువు. నైతికమైన సంబంధాలే ఉత్తమం. అవగాహనతో అడుగేసేవారు ఆనందంగా ఆరోగ్యంగా సాగుతారు.

**740.** ఉత్తరాయనకాలం 14 జనవరి నుండి 16 జూలై వరకు, దక్షిణాది కాలం 17జూలై నుండి 13 జనవరి వరకుండు కాలం.

**741.** *"ప్రతిర్భార్యాం సంప్రవిశ్యగర్భో భూత్వేహ జాయతే ।*
*తస్మాద్భార్యాం నర: పశ్యేన్మాతృవత్పుత్రమాతరమ్ ॥"*

భర్త భార్యలో ప్రవేశించి బిడ్డగా మారి జన్మిస్తాడు. కాబట్టి సంతానవతియైన భార్యను తల్లిగానే భావిస్తూ ప్రేమానురాగాలతో సంచరిస్తుండాలి. దాసిలా, చెలిలా, భార్యలా, సోదరిలా, తల్లిలా సందర్భానుసారం చూస్తుండాలి.

**742.** <u>శ్రీహనుమత్పంచ రత్నములు</u> :

*శ్లో॥ వీతాఖిల విషయేచ్ఛం జాతానందాశ్రు పులక మత్యచ్ఛమ్ ।*
*సీతాపతి దూతాద్యం వాతాత్మజ మద్య భావయే హృద్యమ్ ॥*

*శ్లో॥ తరుణారుణ ముఖకమలం కరుణారసపూర పూరితా పాంగమ్ ।*
*సంజీవన మాశాసే మంజుల మహిమాన మంజనాభాగ్యమ్ ॥*

*శ్లో॥ శంబరవైరి శరాతిగ మంబు జదల విపుల లోచనోదారమ్ ।*
*కంబుగల మనిల దిష్టం బింబ జ్వలితోష్ఠమేక మవలంబే ॥*

*శ్లో॥ దూరీకృత సీతార్తి: ప్రకటీకృత రామవైభవ స్ఫూర్తి: ।*
*దారిత దశముఖకీర్తి: పురతో మమభాతు హనుమతో మూర్తి: ॥*

*శ్లో॥ వానరనికరాధ్యక్షం దానవకుల కుముద రవికర సదృక్షమ్ ।*
*దీన జనావన దీక్షం పవనతప: పాకపుంజ మద్రాక్షమ్ ॥*

<u>ఫలశ్రుతి</u> : *శ్లో॥ఏతత్పవనసుత స్తోత్రం య: పఠతి పంచరత్నాఖ్యమ్ ।చిరమిహనిఖిలాన్ భోగాన్ భుక్త్వా శ్రీరామ భక్తి భాగ్భవతి ॥*

(శ్రీ శంకరభగవత్పాదులు)

**743.** <u>సూర్యస్తవం</u> :ఉదయేబ్రహ్మా రూపశ్చ । మధ్యాహ్నే తుమహేశ్వర:।
అస్తకాలే స్వయం విష్ణు: । త్రిమూర్తిశ్చ దివాకర: ॥

**744.** మనసు కలుషితమైతే యితరులపట్ల అరిషడ్వర్గాలు బీజ మూలముగా నాటుకుంటాయి. అవి మనసులో వున్నంత వరకూ ఎన్ని మంచి పనులు చేసినా ఫలితముండదు.

**745.** ఇంట్లో పూజా మందిరము ఈశాన్య భాగంలో వుండుటచే పవిత్రభావం కల్గి యింటిలోని వారందరికి మనసు ప్రశాంతత కల్గి ఆహ్లాదకరంగా వుంటుంది. పూజా మందిరం ప్రతి గృహంలో వుండుట శ్రేయోదాయకం, శుభకరం.

**746.** అడగనిదే ఎవరికీ యేమియు చెప్పరాదు. ఆసామాషీగా అడిగే వారికసలే చెప్పలేదు. బుద్ధిమంతుడైన వాడు తెలిసిననూ తెలియని వానివలెనే లోకంలో ప్రవర్తించాలి.

**747.** శ్రీ కృష్ణుడు శ్రీముఖ నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి రోహిణి నక్షత్రము, క్రీ.పూ. 21-7-3228 నాడు అర్ధరాత్రి జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. కొందరు తిథికి ప్రాధాన్య తిస్తే, మరికొందరు నక్షత్రానికి ప్రాధాన్యతిస్తారు. రెండు కలసి వస్తే శ్రీకృష్ణజయంతి గాను,తిథియే వుంటే శ్రీకృష్ణ జన్మాష్టమిగా నిర్ణయిస్తారు. (రోహిణీ నక్షత్రం 4వ పాదం, బుధవారం, దక్షిణాయనం).దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా యదు వంశంలో జన్మించారు.

**748.** ప్రాణులలో ధర్మ విరుద్ధంగాని కామమే దైవ స్వరూపమని భగవద్గీత బోధిస్తున్నది. అధర్మమే మోక్షానికి తొలిమెట్టు.

మిగతా ప్రక్క పేజీలో . . .

"దైవనామం చేయువాడే ధన్యుడు".






# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

**గత సంచిక తరువాయి . . .**



అత్యంత తేజోమయుడైన భరద్వాజ ఋషిని జూచి భరతుడు భక్తి పూర్వకముగా సాష్టాంగ నమస్కారము చేసెను. దశరథ కుమారుడని గ్రహించిన భరద్వాజుడతన్ని ఆశీర్వదించి కుశలమునడిగెను. జటావల్కధారిగ భరతు దుండడము జూచిన భరద్వాజుడు రాజ్యము నేలు నీకీ జటావల్కము లేల? మునులు వసించు ఈ వనముల కేల వచ్చితివి యిన భరతుణ్ణి ప్రశ్నించగా భరుతుడు అశ్రుజల నేత్రుడై, స్వామీ సర్వమూ నెరింగిన వారు, నన్నిట్లు ప్రశ్నించుచున్నారని నాపై అనురాగము తోడనేనని తలంచుచునన్నాను, రామరాజ్యాభిషేకమును కైక విఘాతము కల్పించుట వలన వాసాదికము లేవీ నేనెరుంగను, మీ పాదములపై ప్రమాణము చేసి చెబుతన్నాను అంటూ ఋషిసత్తముని పాదములను తాకి, నేను దోషినో, కానో స్వయముగా తెలుసుకొనుడు.

రాజుగా రాముడుండగా నాకు రాజ్యముతో పనియేమి? నేను శ్రీరాముని దాసుడను. రాముని పాదములపై బడి, రాజ్యసంభారము నర్పించి, వశిష్టాదుల సమేమున రాముణ్ణి రాజ్యాభిషిక్తుణ్ణి చేయుటకు రాఘవుణ్ణి అయోధ్యకు గొనిపోవుటకు వచ్చియున్నాను. అతన్ని దాసాను దాసుణ్ణై సేవించెదను. అని భరతుని పల్కులు విని భరద్వాజుడు విస్మయమొంది, సంతోషముతో అతణ్ణి కౌగలించుకుని, శిరము మూర్కొని – "భరత కుమారా నా జ్ఞాన చక్షువులతో ముందు జరగబోవు విషయములు నెరింగితిని. శోకించవలదు. నీవు లక్షణుని పట్టనూ రాముని యందునూ భక్తి కలవాడవు. సేనాసహితుడవగు నీకు అతిథి సత్కారములు చేయదలచితిని. మీరందరూ నా ఆతిథ్యము గొని, ఈ రాత్రి యిచట విశ్రమించి, ఉదయముననే రాముని కడకు పోవచ్చును. అనగా భరతుడు మీరెట్లనిన అట్లే చేతుని అని భరతుడు సమ్మతిని తెలియజేసెను.

భరద్వాజుడు యజ్ఞశాలయందు ఉపవిష్ణుడై కామధేనువును స్మరించగా – కామధేనువు భరత శత్రుఘ్నాది అమాత్య సైనిక సిబ్బంది కంతకు ఆహార పదార్థములను సంసిద్ధముచేసెను. మునివర్యుడు శాస్త్ర విధిని వశిష్టుని పూజించి, సేనా సిబ్బంది సమేతుడగు భరతుణ్ణి సంతృప్తి పరచెను.

ఇవ్విధముగా ఆ రాత్రి అచటనే విశ్రాంతిగైకొని ఉదయమే పరివారముతో చిత్రకూటమునకు బయలుదేరెను, రాముని ఆశ్రమము జాడ తెలియని భరతుడు అక్కడ మునిజనమును ప్రశ్నించగా – మందాకినీ ఉత్తర తటమున వనములతో సుశోభితముగా నున్న ప్రశాంత ప్రదేశమున రాముని కుటీరమున్నదని గ్రహించి బయలు దేరెను.

ఆ కుటీర ప్రాంతమెంతో పుష్ప ఫల సముదాయముగా నుండుట జూచెను. వృక్షకాండములపై నారవల్కములు, మృగచర్మములూ వ్రేలాడబడి యుండెను. జానకీ శ్రీరాముల పాద చిహ్నములతో పాద ధూళితో ఆ ప్రాంతము పరమ పవిత్రమై, సుందర తేజోమయముగా విరాజిల్లు చుండుట భరతుడు గని అమితానంద భరితుడై సీతారామ పాదములు తాకిన ఆ పవిత్ర పాదముద్రలకు నమస్కరించి, శతృఘ్న సహితుడై ఆ పాదముద్రికలపై భక్తితో పొరలి పొరలి దొరలి అమితానంద భరితుడగుచూ నేడు కదా నేను ధన్యుడనైతిని. ఈ పాదధూళి కోసమే కదా మునులు, బ్రహ్మాదులు, దేవగణములు తమతహలాడు చుందురు అని తలచుకొని పులకరించెను.

రామపాదారవిందంతో పవిత్రమైన భూప్రదేశము సందర్శించుచుంటిని – అని మనమున తలచుకొనుచూ, రామ నివాస ప్రాంగణములోనికి ప్రవేశించెను. దూర్వాదళ శ్యాముడు, విశాల నేత్రుడు, పరమపావనుడు, జటాకిరీటధారి, బాలార్కతేజుడు, ప్రసన్న ముఖ మండలుడూ, త్రిభువనారాధికుడైన రాముడు ఆసీనుడై ఉండుట చూచెను. శుభలక్షణ తేజస్వీ, మహాలక్ష్మీ కళలుట్టి పడుతున్న జానకిని రాముడు ప్రసన్న హృదయుడై వీక్షిస్తుండగా, లక్ష్మణుడాయ పాదములు వత్తడము చూచి, పులకిత హృదయాంతరంగుడైన భరతుడు ఒక్క అంగమున పరుగుపెట్టినట్టు రామపాద యుగళముపై బడెను. హర్ష శోకములతో భరతుడు తన ఆనందభాష్పములతో రామ పాదములు కడిగినట్లయ్యెను. ఆజానుబాహుడూ, అరవింద దళాయతాక్షుడైన రాముని కనులు ఆనంద ఆవేదనా మిళిత బాష్పములు జాలువారు తుండగా, పాదములపై వ్రాలిన భరతుణ్ణి తన రెండు చేతులా పైకి లేవనెత్తి, ఆలింగనం, చేసుకుని, ఆవు లేగదూడను లాలిస్తున్నట్లు అతని మేనునంతా స్పృశిస్తూ – మాటిమాటికి కౌగలించు కుంటూండగా కౌసల్యాది మాత లెల్లరూ రాముణ్ణి గాంచుటకు పరుగుపరుగున వచ్చిరి. కౌసల్యను గాంచినంతనే రాముడు లేచి నిలిచి, జాలువారుతున్న కన్నీరును తుడుచుకుంటూ ఆమెకు పాదాభివందనము చేసెను. ఆమె అత్యంత దు:ఖానందతిశయంతో రాముణ్ణి కౌగలించుకున్నది. అదే రీతిని రాముడు ఇతర తల్లులకు కూడా పాదాభివందనము చేసెను. వశిష్టులవారు రావడం గని, వారికి సాష్టాంగ దండప్రణామముల్జేసి **"ధన్యుడనైతిని గురువర్యా"** అనెను. అందరూ యథోరీతిని ఆసీనులైన పిమ్మట – మా తండ్రిగారు క్షేమముగా నుండె కదా. నా వియోగమున దు:ఖితులై, నాకు ఏవి ఆజ్ఞనొసంగిరి అని ప్రశ్నించగా వశిష్ఠులు **"రామచంద్రా నీ వియోగముచేత అత్యంత దు:ఖితుడైన**

**మిగతా ప్రక్క పేజీలో . . .**



**12వ పేజీ తరువాయి . . .**

దశరథ మహారాజు **"హా రామా, రామా హా సీతా" యను మీ చింతనయే చేయుచు మీ తండ్రి ప్రాణములను విడిచెను"** అనెను.

కర్ణశూలములగు ఆ మాటలు వినిన వెంటనే రామలక్ష్మణులు **"హా హతవిధీ"** అనుచూ శోకించసాగిరి. అప్పుడు తల్లుఉ, అక్కడుండినవారు భోరుభోరున విలపించసాగిరి. రాముడూ సజల నేత్రుడై **"తండ్రీ! దయామయా! ధర్మశీలీ! నన్ను విడిచి యెచటకు పోతివి. నేననాధుడనైతిని. మమ్ము ఎవరు లాలింతురు! రామా నాయనా అని ఎవరు పిలుతురు'** అని విలపించగా – సీతయు లక్ష్మణుడు రామునికన్నా అధికముగా శోకించిరి. వశిష్టుల వారు సానునయ వాక్యములతో ఉపశమింపచేయగా, ఎల్లరూ, మందాకిన నదికేగి స్నానము చేసిరి. దశరథునికందరూ జలాంజలి నర్పించిరి. లక్ష్మణునితో కలసి రాముడు గారపండ్ల గుజ్జుతో, మధువును మేళవించి పిండప్రదానం చేసెను. (మనము దేనిని ఆహారముగా గ్రహింతుమో అదే పితృదేవతలకు ప్రియమైన ఆహారమనెడిది శృతి వాక్యం) అనంతరం మరల నదిలో స్నానమాచరించి, ఆశ్రమమునకు తిరిగి వచ్చిరి. అందరూ అదేవిధముగా చేసిరి. ఆనాడు అందరూ అదేవిధముగా ఉపవసించిరి. మరునాడు మందాకినీ జలమునందు స్నానమాచరించిన భరతుడు రాముని ఎంతకు వచ్చి **"రామా, మహానుభావా! నీవు రాజ్యాభిషేకము చేసుకొనుము. తండ్రి గారి రాజ్యము పాలించుటకు నీవే అర్హుడవు. నీవే పాలించవలెను. నీవు మా అగ్రజుడవు. పితృసమానుడవు. ప్రజలను పాలించుట క్షత్రియ ధర్మము కదా! అగ్రజుడే రాజ్యభారము వహించవలెను. కావున మీరు రాజ్యపాలనము చేస్తూ, వివిధ యజ్ఞములు చేసి, వంశాభివృద్ధికి పుత్రులను వడసి, వారిని సింహాసనము అధిష్టింపచేసి వనవసాము పోవుదురు కదా! ప్రభూ! వనవాసము చేయుటకు మీకు ఇంకనూ సమయము రాలేదు మీరు మా యందు దయవుంచి ప్రసన్నులవుతూ, నా తల్లియొక్క అపరాధము మన్నింపుడు. మమ్ము రక్షింపుడు"**అని చెబుతూ రాముని పాదములు తన శిరస్సుపై పెట్టుకొనెను. అనంతరము అతని పాదపంకజములపై పడెను.

రాముడు భరతుణ్ణి లేవనెత్తి, తన తొడపై కూర్చుండబెట్టుకొని, కనుల నీరు జలదరిస్తుండగా – తమ్ముడా నా మాటలు ఆలకింపుము. నీవన్నది అంతయు సత్యమే ! కానీ మన తండ్రి గారు – నన్ను పదునాలుగేండ్లు వనమున ఉండి అయోధ్యకు తిరిగి రమ్మని ఆజ్ఞాపించిరి. రాజ్యము నీకిచ్చిరి అన్నది స్పష్టము, అటులనే దండకారణ్యము నాకు యిచ్చిరి. కావున మన మిరువురమూ తండ్రి ఆజ్ఞను పాలించవలెను, తండ్రి ఆజ్ఞను ఉల్లంఘించి, స్వేఛ్ఛాయుతముగా వర్తించెడు తనయుడు బ్రతికి ఉండియు మరణించినవాడే యగును. మంణానంతరం నరక ప్రాప్తి పొందును. కావున నీవు రాజ్యము పాలించుము. నేను దండకారణ్యము పాలింఎదను. ఈ మాటలు భరతునికి రుచింపలేదు.

**"అగ్రజా! మన తండ్రి కాముకుడై, స్త్రీ వశవర్తియై, భ్రాంతిచిత్తుడూ, మూఢబుద్ధితో పలికి ఉండవచ్చును. అట్టి మాటలను బుద్ధివంతుడు పరిగణించినట్లు, సత్యమని భావింపనవసరం లేదు"** అని భరతుడనంగా –


**"తండ్రి , స్త్రీ వశీవర్తుడై, కాముకుడై, మూఢమతియై అవ్విధముగా పలుకలేదు. తల్లి కైకేయి కిచ్చిన వరములకు కట్టుబడి, సత్య వాక్పరిపాలకుడై, ధర్మవర్తియై, వచన భంగం రాకుండా యిచ్చిన వరములు, మహాత్ములు సత్యపాలన చేయకుండుట నరకము కన్నా భయంకరం. కావున మన తండ్రి తల్లికిచ్చిన వరదానమును సత్యము చేయుచున్నాను. రఘువంశ సంజాతుడనై, తండ్రి వాక్యమును ఎటుల అసత్యము చేయుదును"** అనంగనే భరతుడు – **"సువ్రతా! అటులైన వల్కధారినై నీకు ప్రతినిధిగా నేను వనవాసము చేయుదును. నీవు సుఖముగా రాజ్యపాలనము చేయుము"** అని బ్రతిమ లాడెను.

**"అదెట్లు సోదరా! తండ్రి నీకు యిచ్చినది రాజ్యపాలనమ్ము, కానుగ్రహించినది వనవాసంబు, రెండింటిని తారుమారు చేసిన అసత్యము అసత్యముగ ఉండునేగాని సత్యపాలనం కాదు"** రాముడనంగనే **"అట్లయిన నేనునూ వనవాసమున మీతో ఉండి, లక్ష్మణునితో బాటు సేవలు చేసెదను, లేనిచో అన్నపానములు మాని ప్రాణములు త్యజించివైచెదను"** ని ఎండలో దర్భలు పరుచుకుని, తర్పు దిశగా కూర్చుని ప్రాయోపవేశమునకు పక్రమించెను. రాముడు భరతుని పట్టుదను జూచి, విస్మతుడై, ఇహ లాభము లేదనుకుని గురువు వశిష్టుని వంక చూసి కంటిసైగ చేసెను. అది గ్రహించిన గురువరేణ్యుడు వశిష్టుడు భరతుణ్ణి ఏకాంతమునక పలిచి, వత్సా, భరతా! నీకో పరమ రమస్యమునుచెప్పుచున్నాను, రమ్ము, ఆలకించుము:

రాముడు సాక్షాత్తూ శ్రీమన్నారాణుడు. బ్రహ్మ ప్రార్థించిన కారణంగా రావణాసురుణ్ణి సంహరించుట కొరకు దశరథునకు పుత్రునిగా అవతరించినాడు. యోగమాయ జనకనందిని సీతగా అవతరించినది. ఆదిశేషుడు లక్ష్మణుని రూపమున రాముణ్ణి అనుసరించుచున్నాడు. వారు రావణ సంహారమునకై బయలుదేరిన వారు. నిస్సందేహముగా కానల్లో ఉండవలసినదే? కైక వరము కోరుట, నిష్కర్షగా మాట్లాడుట అంతయూ దైవప్రేరితమే! గాకున్న ఆమె ఈ రీతిన ఎటుల మాట్లాడగలదు? కావున నీవు రాముణ్ణి మరలించు పట్టును వీడుము, రాముడు రావణుని సకులముగా సంహరించి అయోధ్య చేరగలడు. వశిష్టుని ఈ వాక్యములు భరతునికి పరమ ఆశ్చర్యము కలుగచేసినవి. విప్పారిన హృదయం, సంతోషంతో కూడిన హృదయంతో భరతుడు రాముణ్ణి సమీపించి "రామా జగత్పూజ్యములైన నీ పాదుకలను నాకు రాజ్యలపాలనమునకై **అనుగ్రమించుము. నీవు తిరిగి అయోధ్య వచ్చువరకు వానిని సేవించుకుందును"** అంటూ భరతుడు రాముని పాదుకలు తొడిగెను. భరతుడా పాదుకల్ని గైకొని రామునికి ముమ్మా ప్రదక్షిణముల్జేసి నమస్కరించి

**మిగతా ప్రక్కపేజీలో . . .**

13వ పేజీ తరువాయి . ..



భక్తావేశమున గద్గదమగు కంఠస్వరముతో **"రామా! పదు నాలుగేండ్లు దాటిన మొదటి దినమున నీవు రాకున్నచో నేను మహాగ్నిలో ప్రవేశించి, ప్రాణార్పణ చేసుకుందునని"** పలుకగా రాముడట్లేక వత్తునని వాగ్దానము చేసెను, భరతుడు రామ పాదుకలను శిరస్సున ధరించి, శతృఘ్నాది పరివారమూ, వశిష్ఠుడూ, తల్లులూ, మంత్రులతో బయుదేరుట కాయత్తమయెను.

కైకేయి రాముణ్ణి ఏకాంతమున కలిసి చేతులు జోడించి – **"రామా! మాయమోహితనై, అల్పబుద్ధినై, నేను నీ రాజ్యాభిషేకమునకు విఘ్నము కల్పించితిని, నీవు నా కుటిల బుద్ధిని క్షమింపుము, సాధుమూర్తులు సదా క్షమాశీలురై ఉండెదరు కదా. నీవు సాక్షాత్తూ శ్రీమహావిష్ణువు, పరంధా ముడవు, నీ మాయామానుష రూపముతో సమస్త విశ్వమునూ మోహింపచేయుదువు. నీ ప్రేరణముననే రూపముతో సమస్త విశ్వమునూ మోహింపచయుదువు. నీ ప్రేరణముననే మాన వులు శుభాశుభ కర్మలు చేయుదురు. సూత్రధారుని అనుసరించే బొమ్మలు కదులునట్లు నీ యిచ్ఛానుసారమే ఈ ప్రపంచము నడుచుచున్నది. శతృదమనా – దేవకార్య మొనర్చు మీచే ప్రేరేపితురాలనై పాపినై, దుష్ట కార్యము నొనరించితిని. పరమేశ్వరా! అనంతా! జగన్నాథా! పరంధామా! నన్ను రక్షింపుము. శరణాగతను, మీ జ్ఞానాగ్ని రూప ఖడ్గముతో నాకున్న పుత్రధనాది స్నేహ బంధమునకు ఖండిపుము"** అని కూక పలుకంగనే రాముడొక మందహాసము చేసి **"అమ్మా నీవు పలికినది సత్యమే నా ప్రేరణచేతనే దేవకార్య సిద్ధికై నీనోట అట్టి మాటలు బయల్వెడలినవి. ఇందు నీ దోషమేమియునూ లేదు, ఇంక నీవు పొమ్ము. నిరంతరమూ నీ హృదయములో నన్ను భావన చేయుటచే ఏ విషయము నదునూ ఆసక్తిలేనిదానివై నాయం దలి భక్తి వలన శీఘ్రముగ ముక్తురాల వయ్యెదవు. నేను సర్వత్రా సమదర్శుడను. నాకెవరూ ప్రియులునూ, అప్రియు లునూ లేరు. గారడీవాడు తాను సృజించిన వస్తువులయందు రాగద్వేషములు కలిగి ఉండుదు ఆ విధంగానే నాకు రాగద్వేష ముల్లేవు. ఎవ్వరు ఏవిధంగా నన్ను భజింతురో అవ్విధము గానే నేను వారిని ఆ తలుపుతోనే అనుసరించెదను. నీ భాగ్యవిషమున నీలో సంసార భయము హరించునట్టి నా తత్వజ్ఞానము కలిగినది. నీవు నన్ను స్మంచుకొను చునే ఉండుము. అపుడు నిను కర్మబంధములు అంటవు"** రాము డిట్లు పలుకంగానే కైకేయి ఆనందాశ్చర్యములతో రామునికి ప్రదక్షిణ జేసి, పలుమారులు నమస్కరించి, ప్రసన్నురాలై ఇంటికి మరలెను. భరతుడు మంత్రులతో తల్లులతో వశిష్ట మహర్షితో గూడి రాముని స్మరించుచు అయోధ్యకు మరలెను.

ఉత్తముడూ ఉన్నత మనస్కుడైన భరతుడు సమస్త పురవాసులనూ, ఎల్లరనూ అయోధానగరమును నివసింప చేస్తూ, తాను మాత్రం నందిగ్రామమున వాసమేర్పరుచుకుని, సింహాసనముపై శ్రీరామ పాదుకల నుంచీ – వాటిని శ్రీరాము నితో సమానముగా భావిస్తూ, నిత్యమూ గంధపుష్పా క్షతలతో పూజిస్తూ, సమస్త రాజలాంఛనములతో వాటిని గౌరవిస్తూ, ఫలమూలాదు లనే తినుచూ, ఇంద్రియ నిగ్రహుడై, భూశయనం చేస్తూ, బ్రహ్మచర్య మవలంభించి శతృఘ్న సహితుడై రాజ్యపాలనము చేస్తూ, సమస్త రాజ్య కార్యములనూ రామ పాదులకే నివేదిస్తున్నాడు. జటావల్కధారియైన భరతుడు నిరతమూ నిష్ఠతో రాముని ప్రతినిధిగా పాలనం చేస్తూ రోజుల్ను గణిస్తూ, మునిలా కాలం గడుపుచున్నాడు.

సీతా లక్షణ సమేతుడైన రాముడు చిత్రకూటమున ఉండెనను విషయం గ్రహించిన పరిసర ప్రాంత జనులు ఎల్లవేళలా రామదర్శనంకై వస్తుండేవారు. ఇలా జనకూటము లు వస్తూండిన కారణముగా ఇతర మునుల ప్రశాంతతకు భంగము కలగుననీ, వారి ఏకాగ్రత నిష్ఠాదులకు భంగము వాటిల్లుననెడి తలంపుతో దండకారణ్యము పోవలెనని రామభద్రుడు నిశ్చయించి, సీతా లక్షణ సమేతుడై అత్రిమహాముని ఆశ్రమ మునకు వెళ్లి – ఆ మునీశ్వరునికి దండ ప్రణామములు చేసి –

**"నేను రాముడను నమస్కరించుచున్నాను! మా తండ్రి గారి ఆనతి కారణంగా దండకారణ్యము వచ్చితిని. ఈ వనవాస కారణమున మీ దర్శనము గావించి ధన్యుడనైతిని"** అనగా ఆ మునీశ్వరుడు రాముడు సాక్షాత్తు పరమేశ్వరునిగా గుర్తించి, అత్యంత భక్తిపూర్వకముగా పూజించెను, సీతారాముని కూర్చుండబెట్టి వారికి అతిథి సత్కారముల్జేసి – నా పత్ని అనసూయ, వృద్ధురాలు, ధర్మజ్ఞురాలు, గొప్ప తపస్విని, ధర్మమునందు ప్రేమ కలది. శ్రీరామా – సీతను ఆమెను జేచుగాక – అనగా రాజీవ లోచనుడైన రాముడు **"కల్యాణీ జానకీ!** నీవు శీఘ్రమే అనసూయా దేవిని చూసి నమస్కరించి రమ్ము. అనినతోడనే, సీత రామాజ్ఞగా లోనికి వెళ్ళి, అనసూయాదేవికి ప్రణమిల్లెను. **"చిరంజీవీ జానకీ, సౌభాగ్యవతీ, సీతా!"** అంటూ అనసూయ ఆమెను ప్రేమతో కౌగలించుకుని విశ్వకర్మ చేసి రెండు దివ్యమగు కుండలములను, రెండు దివ్యమై పట్టుచీరలనూ యిచ్చె ను. ఇంకనూ సీతకు అంగరాగ లేపనమునిచ్చి – **"పద్మముఖీ, ఈ లేపనము కారణంగా నీ శరీశోభ వన్నె తగ్గదు. సదా పాతివ్రత్యము పాటించుము. శ్రీరాముణ్ణి అనుసరించుము. రాముడు నీతో కుశలముఆ గృహము చేరుగాక"** అంటూ ఆశీర్వదించెను. అతిథి మర్యాదపూర్వకముగా ముప్వురికీ భోజనం పెట్టి – **"రామా ఈ సమస్త భునముల్ను సృజించి, వాటిని రక్షించుటకు దేవ మనుష్యాది యోనులలో శరీర ధారణ చేయుచుందువు. అయిననూ దేహగుణములు నిన్నంటవు. సర్వలోకమునూ మోహింపచేయు మాయ కూడా సర్వదా నీకు భయపడుచుండునూ"** అనెను.

ఆధ్యాత్మ రామాయణాంతర్గత
అయోధ్యకాండము సమాప్తము.

'ఈర్ష్యయే కలహకారణం"

## వినాయక వ్రతకల్పము

విఘ్నేశ్వర పూజాద్రవ్యములు

శ్రీవిఘ్నేశ్వరుని పూజకు ముందుగా సమకూర్చుకోవలసినవి - ***పూజా ద్రవ్యములు:-***

పసుపు, కుంకుమ, వినాయకప్రతిమ, అగరవత్తులు, హారతి, కర్పూరం, అక్షతలు, బియ్యం, దీపంకుంది, వత్తులు, అగ్గిపెట్టె, ఆవునేయి లేదా నువ్వుల నూనె, పంచామృతాలు, **(ఆవు పాలు, పెరుగు, నేయి, తేనె, పంచదార )** తమలపాకులు, పోక చెక్కలు, పువ్వులు, పళ్ళు, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పంచ పాత్ర, ఉద్ధరిణి, పళ్ళెం, కొబ్బరికాయలు, నైవేద్య పదార్ధ ములు, పత్రి, పాలవెల్లి.

**నైవేద్యం:-** ఉండ్రాళ్లు-21, వడపప్పు, పానకం, అటుకులు, కొబ్బరి, పిండివంటలు మరియు ఆహారపదార్ధాలు.

**విద్యార్ధులు:**తమ పాఠ్యపుస్తకాలు, పెన్ను, పెన్సిల్, వ్యాపారులైతే, వారి వ్యాపార పుస్తకాలు ఏ వ్యాపారం చేస్తుంటే ఆ వస్తువులు ,... వీటికి గంధం, బొట్టుపెట్టి దేవుని దగ్గర ఉంచాలి. పూజా నంతరం అక్షతలు వాటిపై వేసి నమస్కరించాలి.

***విశిష్టత:-గణేశుని పూజ***

మట్టితో చేసిన గణపతి విగ్రహాన్ని పూజించడం వలన కరువు కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండుతాయని ప్రతీతి. వ్యవసాయ అభివృద్ధి కలుగుతుంది. బంగారు గణపతి ప్రతిమ ఐశ్వర్యాభివృద్ధిని, వెండి ప్రతిమ ఆయురారోగ్యాన్ని, రాగి ప్రతిమ సంకల్పసిద్ధిని, శిలా ప్రతిమ మోక్ష జ్ఞానాలను అనుగ్రహిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

***పూజకు ఏర్పాట్లు:-***

ముందుగా పీట మీద ముగ్గువేసి, బియ్యంవేసి, దానిమీద మట్టి వినాయకుడి బొమ్మను ఉంచాలి. పైన పాలవెల్లి కట్టాలి. పసుపుతో వినాయకుణ్ణి చేయాలి. పూజ చేసేవాళ్ళు బొట్టుపెట్టుకుని దీపారాధనచేసి వినాయకునికి నమస్కరించి పూజ ప్రారంభించాలి. ముందుగా పసుపుతో చేసిన వినాయకుణ్ణి పూజించాలి.

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమ:**

***దీపారాధన:*** **(ఈ క్రింది శ్లోకాన్ని చదువుతూ దీపాన్ని వెలిగించి దీపం కుందివద్ద అక్షతలు ఉంచి నమస్కరించాలి.)**


**శ్లో॥ భోదీపదేవి రూపస్త్వం, కర్మసాక్షి హ్యావిఘ్నకృత్ ।**
**యావత్పూజాం కరిష్యామి తావత్వం సిద్ధిదో భవ ॥**
**దీపారాధన ముహూర్తస్సు సుముహూర్తోస్తు ॥**

***పరిశుద్ధి:-*** **(పంచపాత్రలోని నీటిని ఉద్ధరిణి (చెంచా) తో తీసుకుని కుడిచేతి బ్రొటనవ్రేలు, మధ్య ఉంగరపు వేళ్ళతో నీటిని ఈ క్రింది మంత్రం చెబుతూ తలపై చల్లుకోవాలి.)**

**అపవిత్ర: పవిత్రో వా సర్వావస్థాంగతోపి వా!**

**యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాంతరశ్శుచి:**
**పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమ:** (1)

**శ్రీరస్తు! శుభమస్తు! అవిఘ్నమస్తు!!**



## శ్రీవినాయకవ్రతకల్పము

శ్రీ గణేశాయ నమ:

*శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం*
*ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాన్తయే ॥*
*అగజానన పద్మార్కం గజానన మహర్నిశం*
*అనేక దన్తం భక్తానాం యేకదన్త ముపాస్మహే ॥*
*శ్రీ గణేశ షోడశ నామ ప్రతిపాదక శ్లోకా:*
*శ్లో॥ సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణక:*
*లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిప:।*
*ధూమకేతుర్గణాధ్యక్ష: ఫాలచంద్రో గజానన:*
*వక్రతుండ: శూర్పకర్ణో హేరమ్బస్స్కన్దపూర్వజ:*
*షోడశైతాని నామాని య:పఠేచ్ఛృణుయాదపి:*
*విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా,*
*సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥*

***ఆచమ్య :-*** ఓం కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా , మాధవాయ స్వాహా **(అని 3 సార్లు తీర్ధం పుచ్చుకోవాలి. )** గోవిందాయ నమ: విష్ణవేనమ:, మధుసూదనాయ నమ:, త్రివిక్రమాయ నమ:,వామనాయనమ:, శ్రీధరాయనమ:, హృషీకేశాయ నమ:, పద్మనాభాయ నమ:, దామోదరాయ నమ:, సంకర్షణాయ నమ:, వాసుదేవాయ నమ:, ప్రద్యుమ్నాయ నమ:, అనిరుద్ధాయ నమ:, పురుషోత్తమాయ నమ:, అధోక్షజాయ నమ:, నారసింహాయ నమ:, అచ్యుతాయ నమ:, జనార్ధనాయ నమ:, ఉపేంద్రాయ నమ:, హరయే నమ:, శ్రీ కృష్ణాయ నమ:,

**శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచా: ! ఏతే భూమి భారకా :**
**ఏతేషామవిరోధేన ! బ్రహ్మకర్మ సమారభే !**

ఓం భూ: ఓం భువ: ఓగ్ం సువ: ఓం మహ:, ఓం జన: ఓం తప: ఓగ్ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్ ॥ ఓమాపో జ్యోతి రసోమృతం బ్రహ్మాభూర్భువస్సురోమ్ ॥

మిగతా ప్రక్కపేజీలో . . .

15వ పేజీ తరువాయి . . . .

**సంకల్పము:-** మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహుర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణ: ద్వితీయ పరార్ధే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూద్వీపే భరత వర్షే భరత ఖండే మేరో: దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే కృష్ణా గోదావర్యో: మధ్యదేశే స్వగృహే **(సొంత ఇల్లుకానివారు వసతిగృహే అని చెప్పుకోవాలి.)** సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ ఖరనామ సంవత్సరే దక్షిణాయనే వర్ష ఋతౌ భాద్రపదమాసే శుక్లపక్షే చవితి తిథౌ రవి వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ, శ్రీమాన్ గోత్ర: ..... **(మీ గోత్రం చెప్పవలెను )** నామధేయ: .... **(ఇంటి పెద్ద / యజమాని తన పేరు చెప్పుకోవలెను. )** శ్రీమతి గోత్రస్య, నామధేయస్య, ధర్మపత్నీ, సమేతస్య మమ సకుటుంబస్య క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సకల ధన కనక విద్యా ప్రాప్త్యర్థం, వస్తువాహన సమృద్ధ్యర్థం సర్వాభీష్ట ఫల సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం, శ్రీ గణపతి దేవతా ముద్దిశ్య శ్రీ గణపతి దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే ॥


**(కుడిచేతి ఉంగరపు వేలిని నీటిలో ముంచవలెను.)**

తదంగ కలశపూజాం కరిష్యే:

**(మరలా కుడిచేతి ఉంగరపు వేలిని నీటిలో ముంచవలెను)**

**(కలశాన్ని గంధం, పుష్పములు, అక్షతలతో పూజించి కలశము పై కుడిచేతిని ఉంచి క్రింది శ్లోకము చెప్పుకొనవలెను)**

*శ్లో॥ కలశస్య ముఖే విష్ణు: కంఠేరుద్ర సమాశ్రిత:*
*మూలేతత్రస్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా స్మృతా:*
*కుక్షౌతు సాగరా: సర్వేసప్తద్వీపా వసుంధరా !*
*ఋగ్వేదోథయజుర్వేదస్సామవేదో హ్యథర్వణ:*
*అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రిత:*
*గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి !*
*నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు ॥*



**అయాంతు శ్రీ గణపతి పూజార్థం దురితక్షయ కారకా:**
**కలశోదకేన దేవమాత్మానం పూజా ద్రవ్యాణి చ సంప్రోక్ష్య:**

**(కలశము నందలి నీటిని శిరస్సు పై చల్లుకొని పూజా ద్రవ్యముల పై చల్లవలెను.)**

గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవింకవీనా ముపమశ్రవస్త వం జ్యేష్ఠరాజం బ్రహ్మణా బ్రహ్మణాస్పత ఆనస్పృణ్వ నూతిభిస్సీద సాదనం.

**(పసుపుతో గణపతిని చేసి తమలపాకుపై ఉంచి కుంకుమతో బొట్టు పెట్టవలెను. పసుపు విఘ్నేశ్వరుని క్రింది విధంగా పూజించాలి.)**

శ్రీ మహాగణాధిపతయే నమ: ధ్యాయామి ధ్యానం

(2) సమర్పయామి **(నమస్కరించాలి)**

ఆవాహయామి ఆవాహనం సమర్పయామి

**(నీటిని చల్లవలెను)**

పాదయో: పాద్యం సమర్పయామి **( మరల నీటిని చల్లవలెను)**

ఔపచారిక స్నానం సమర్పయామి **( నీటిని చల్లవలెను )**


స్నానానంతర ఆచమనీయం సమర్పయామి **(నీటిని చల్లవ లెను)**

వస్త్రం సమర్పయామి

**(దూదితో చేసిన వస్త్రం లేదా పుష్పం ఉంచాలి )**

గంధాన్ ధారయామి **(గంధమును చల్లవలెను)**

గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి



**(అక్షతలు చల్లవలెను)**

## పుష్పై పూజయామి

**( ఈ క్రింది నామాలు చదువుతూ పుష్పములతో పూజచేయవలెను)**

ఓం సుముఖాయ నమ:, ఓం ఏకదంతాయ నమ:, ఓం కపిలాయ నమ:, ఓం గజకర్ణకాయ నమ:, ఓం లంబోదరాయ నమ:, ఓం వికటాయ నమ:, ఓం విఘ్నరాజాయ నమ:, ఓం గణాధిపాయ నమ:, ఓం ధూమకేతవే నమ:, ఓం గణాధ్యక్షాయ నమ:, ఓం ఫాలచంద్రాయ నమ:, ఓం గజాననాయ నమ:, ఓం వక్రతుండాయ నమ:, ఓం శూర్పకర్ణాయ నమ:, ఓం హేరంబాయ నమ:, ఓం స్కంద పూర్వజాయ నమ:, ఓం మహాగణాధిపతయే నమ:, నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి

**(పుష్పాలతోను, పత్రితోనూ పూజించవలెను)**

ధూపం ఆఘ్రాపయామి **(అగరువత్తుని వెలిగించవలెను)**

దీపం దర్శయామి **(దీపమును చూపవలెను)**

నైవేద్యం సమర్పయామి **(బెల్లం ముక్కను నైవేద్యం పెట్టాలి)**

**ఓం భూర్భువస్సువ:, తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి:,ధియోయోన: ప్రచోదయాత్॥ సత్యం త్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరమసి(అని చెప్పి నైవేద్యము పై చుట్టూ నీటిని త్రిప్పి నైవేద్యంపై నీటిని అభికరించి ఎడమ చేతితో కుడిచేతిని పట్టుకొని, కుడిచేతితో నైవేద్యాన్ని గణాధి పతికి చూపిస్తూ ఈ క్రింది మంత్రాలు చెప్పుకో వలెను.)**

ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం సుబ్రహ్మణే స్వాహా, శ్రీ మహాగణాధిపతయే నమ:, యధా భాగం గుడం నివేదయామి **(బెల్లం ముక్కను నివేదించాలి)**

మధ్యేమధ్యే పానీయం సమర్పయామి **(నీటిని చల్లవలెను)**

తాంబూలం సమర్పయామి **(తాంబూలం ఉంచవలెను)**

ఆచమనీయం సమర్పయామి **(నీటిని చల్లవలెను)** ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి **(కర్పూరము వెలిగించాలి)**

*శ్లో॥ వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ ।*
*అవిఘ్నంకురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా ॥*

మిగతా ప్రక్కపేజీలో . . .

16వ పేజీ తరువాయి . . . . .



**శ్రీ మహాగణాధిపతయే నమ:**
**ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.**

గణాధిపతి: సుప్రీత: సుప్రసన్నో వరదో భవతు. మమ ఇష్టకామ్యార్థ ఫలసిద్ధ్యర్థం గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి **(గణపతికి పూజచేసిన అక్షతలను తీసుకొని శిరస్సున ఉంచుకొనవలెను)** శ్రీమహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి

## వరసిద్ధి వినాయక పూజ ప్రారంభం

**(కేశవ నామాలు చెప్పుకుని పువ్వులు, అక్షతలు చేతిలో తీసుకొని గణపతి పాదాలను వాటితో పట్టుకుని ఈ క్రింది మంత్రాన్ని చదవాలి)**

**ప్రాణప్రతిష్ఠ:** ఓమ్ అసునీతే పునరస్మాను చక్షు: పున:ప్రాణమిహానో దేహి భోగమ్। జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంతమనుమతే మృడయానస్వస్తి అమృతం నై ప్రాణా: । ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే ॥ స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకమ్ । తావత్త్వం ప్రతిభావేన ప్రతి మేస్మిన్ సన్నిధిం కురు ॥ సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీ పుత్రం పరివార సమేతం శ్రీ సిద్ధివినాయక స్వామిన్ ఆవాహితో భవ, స్థాపితో భవ, సుముఖోభవ, సుప్రసన్నోభవ, వరదో భవ, స్థిరాసనంకురు, ప్రసీద: ప్రసీద: ప్రసీద ॥

**ధ్యానం:- (పువ్వులు, అక్షతలు, చేతితో పట్టుకుని గణపతికి నమస్కరిస్తూ ఈ క్రింది ప్రార్థన చేసిన తరువాత ఆయన పాదాల వద్ద ఉంచాలి)** ఓం భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం । విఘ్నాంధకారభాస్వంతం విఘ్నరాజ మహం భజే ॥ ఏక దంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం । పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్ ॥ ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం ॥ భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్ ॥ ధ్యాయేద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం । చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితం ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ:, ధ్యాయామి.

**ఆవాహనమ్ : ( పువ్వులు అక్షతలు చేతితో పట్టుకుని గణపతికి నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకాన్ని చదివిన తరువాత ఆయన పాదాల వద్ద ఉంచాలి )** అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర । అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: ఆవాహయామి ॥

**ఆసనమ్: ( పువ్వులు,అక్షతలు చేతితో పట్టుకొని గణపతికి నమస్కరిస్తూ ఈక్రింది శ్లోకాన్ని చదివిన తరువాత ఆయన పాదాల వద్ద ఉంచాలి.)** మౌక్తికై: పుష్పరాగైశ్చ నానారత్నైర్విరాజితం । రత్నసింహాసనంచారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:, నవరత్నఖచిత సింహాసనార్థ పుష్పాక్షతాన్ సమర్పయామి ॥

**పాద్యమ్:- (పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)** గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక । భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధివినయక స్వామినే నమ: తమ పాదయో: పాద్యం సమర్పయామి ॥

**అర్ఘ్యమ్ : ( పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)** గౌరీపుత్ర । నమస్తేస్తు శంకర ప్రియనందన। గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ:, హస్తయో: అర్ఘ్యమ్ సమర్పయామి ॥

**ఆచమనీయమ్ : (పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)** అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణవర పూజిత: గృహాణాచమనం దేవ: తుభ్యం దత్తం మయాప్రభో ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:, ముఖే ఆచమనీయం సమర్పయామి ॥

**మధుపర్కం : ( గణపతికి మధుపర్కం సమర్పించాలి )** దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం ॥ మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:,మధుపర్కం సమర్పయామి.

**పంచామృత స్నానమ్ : (పంచామృతాలతో ఈ క్రింది చెప్పిన వరుసలో గణపతికి అభిషేకం చేయాలి )**

**పాలు :** ఓం ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమవృషిణయం । భవా వాజన్య సంగథే ॥ శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయక స్వామినే నమ: క్షీరేణ స్నాపయామి॥

**పెరుగు :** ఓం దధిక్రావుణ్ణో ఆకారిషం । జిష్ణోరశ్వస్య వాజిన: సురభినో ముఖాకరత్ । ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:దధ్నా స్నాపయామి ॥

**నేయి :** ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్యరశ్మిభి: శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:ఆజ్యేన స్నాపయామి ॥

**తేనె :** ఓం మధువాతా ఋతాయతే । మధుక్షరంతి సింధవ: మాధ్వీర్నస్సంత్వోషధీ! మధునక్తముతోషసి మధుమత్పార్థిగ్ంరజ: । మధుద్యౌరస్తున: పీతా। మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్ం అస్తుసూర్య: మాధ్వీర్గావో భవంతున: ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: మధునా స్నాపయామి ॥

**పంచదార :** ఓం స్వాదు:పవస్వ దివ్యాజన్మనే । స్వాదురింద్రాయ సుహవీతు నామ్నే । స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయమే । బృహస్పతయే మధుమాగ్ం అదాభ్య: శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:,శర్కరేణ స్నాపయామి ॥

**(మిగిలిన పంచామృతాలన్నింటిని ఈ క్రింది శ్లోకం చెబుతూ అభిషేకం చేయాలి )**

స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక। అనాథనాథ ।

మిగతా ప్రక్కపేజీలో . . .

17వ పేజీ తరువాయి . . . .

(4)

సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత ॥ శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయక స్వామినే నమ: పంచామృత స్నానం సమర్పయామి.

**ఫలోదకమ్ : ( కొబ్బరినీటితో అభిషేకం చేయాలి)** యా:ఫలి నీర్యా ఫలాపుష్పాయాశ్చ పుష్పిణీ: । బృహస్పతి ప్రసూతాస్తానో ముంచస్త్వగ్ంహన: ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: ఫలోదకేన స్నాపయామి ॥

**శుద్ధోదకమ్ : ( ఈక్రింది శ్లోకంతో కలశంలోని నీటితో అభిషే కం చేయాలి. ఇక్కడ గణపతి ఉపనిషత్తు, పురుషసూక్త, నమక చమకాదులతో యధాశక్తి అభిషేకం చేయవచ్చు.)** గంగాది సర్వతీర్దేభ్య: అహృతైరమలైర్జలై: స్నానం కురుష్వ భగవాన్ ఉమా పుత్ర నమోస్తుతే ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ: శుద్ధోదకస్నానం సమర్పయామి ॥ స్నానానం తరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥**( అంటూ కలశంలోని పుష్పంతో నీటిని పళ్ళెంలో విడవాలి. తరువాత ప్రతిమను శుభ్రంగా బట్టతో తుడిచి గంధం కుంకుమలతో అలంకరించి యధాస్థానంలో ఉంచాలి )**

**వస్త్రమ్ : (నూతన వస్త్రములనుగాని, పత్తితో చేసిన వస్త్రద్వ యాన్నిగాని ఈక్రింది శ్లోకం చదివాక గణపతి పాదాలవద్ద ఉంచాలి )** రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యం చ మంగళం॥ శుభప్రదం గృహాణత్వం లంబోదర హరాత్మజ ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:, వస్త్రయుగ్మం సమర్ప యామి ॥

**యజ్ఞోపవీతమ్: (పత్తితో చేసిన యజ్ఞోపవీతాన్ని గాని పుష్పాక్ష తలనుగాని దేవునివద్ద ఉంచాలి)** రాజితం బ్రహ్మసూత్రం చ కాంచనంచోత్తరీయకం । గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్ట దాయక ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ: యజ్ఞోపవీతం సమర్పయామి ॥

**గంధమ్: ( ఒక పుష్పాన్ని చందనంలో ముంచి గణపతి పాదాల వద్ద ఉంచాలి )** చందనాగరుకర్పూర కస్తూరీ కుంకుమాన్వితం । విలేపనం సురశ్రేష్ఠ । ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: గంధాన్ ధారయామి.

**అక్షతలు: (అక్షతలు దేవుని పాదాల వద్ద ఉంచాలి )** అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ । గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: అలంకరణార్థం అక్షతాన్ సమర్ప యామి ॥

**పుష్పమ్: ( సుగంధ పుష్పాలను దేవుని పాదాలవద్ద ఒక్కొక్క నామానికి ఒక్కొక్క పుష్పం చొప్పున అథాంగపూజ, అష్టోత్తరా లను చెబుతూ అలంకరణ చేయాలి. పుష్పాలు సరిపోని పక్షంలో అక్షతలనుగానీ, పత్రితోగాని పూజించాలి. ఏకవింశతి పత్రి పూజ సమయంలో పత్రితోనే పూజించాలి. దూర్వాయుగ్మ పూజా సందర్భంలో దూర్వాలతో పూజించాలి. లేని పక్షంలో అక్షతలతో పూజించాలి )** సుగన్ధాని చ పుష్పాణి జాజీకుందముఖాని చ ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ: పుష్పై: పూజయామి ॥

**అథాంగ పూజ :** గణేశాయ నమ: పాదౌ పూజయామి । ఏకదం తాయ నమ: గల్ఫౌ పూజయామి । విఘ్నరాజాయ నమ: జానునీ పూజయామి । కామారిసూనవే నమ: జంఘే పూజయామి । ఆఖువాహనాయ నమ: ఊరూ పూజయామి । హేరంబాయ నమ: కటిం పూజయామి । లంబోదరాయ నమ: ఉదరం పూజ యామి । గణనాథాయ నమ:, హృదయం పూజయామి । స్థూలకంఠాయ నమ:, కంఠం పూజయామి । పాశహస్తాయ నమ: హస్తౌ పూజ యామి । గజవక్త్రాయ నమ: వక్త్రం పూజయామి । విఘ్నహంత్రే నమ: నేత్రౌ పూజయామి । శూర్పకర్ణాయ నమ:,కర్ణౌ పూజయామి । ఫాలచంద్రాయ నమ:, లలాటం పూజయామి । సర్వేశ్వరాయ నమ:, శిర: పూజయామి । శ్రీ గణాధిపాయ నమ: సర్వాణ్యంగాని పూజయామి ॥

## ఏకవింశతి పత్ర పూజ



సుముఖాయ నమ: మాచీపత్రం పూజయామి । గణాధిపాయ నమ: బృహతీ పత్రం పూజయామి । ఉమాపుత్రాయ నమ: బిల్వపత్రం పూజయామి । గజాననాయ నమ: దూర్వాయుగ్మం పూజయామి । హరసూనవే నమ: దత్తూర పత్రం పూజయామి । లంబోదరాయ నమ:,బదరీ పత్రం పూజయామి । గుహాగ్రజాయ నమ: అపామార్గ పత్రం పూజాయామి । గజకర్ణకాయ నమ: తులసీ పత్రం పూజయామి । ఏకదంతాయ నమ: చూత పత్రం పూజయామి । వికటాయనమ: కరవీర పత్రం పూజయామి । భిన్న దంతాయ నమ: విష్ణుక్రాంత పత్రం పూజయామి । వటవే నమ: దాడిమీ పత్రం పూజయామి । సర్వేశ్వరాయ నమ: దేవదారు పత్రం పూజయామి । ఫాలచంద్రాయ నమ: మరువక పత్రం పూజయామి । హేరంబాయ నమ: సింధువార పత్రం పూజయామి । శూర్ప కర్ణాయ నమ: .జాజీపత్రం పూజయామి । సురాగ్రజాయ నమ: గండకీపత్రం పూజయామి । ఇభవక్త్రాయ నమ:శమీపత్రం పూజయామి । వినాయకాయ నమ: అశ్వత్థపత్రం పూజయామి । సుర సేవితాయ నమ: అర్జునపత్రం పూజయామి । కపిలాయ నమ: అర్కపత్రం పూజయామి । శ్రీ గణేశ్వరాయ నమ: ఏకవింశతి పత్రై:పూజయామి ॥

## దూర్వాయుగ్మ పూజ

ఓం గణాధిపాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి । ఉమాపుత్రాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి । ఆఖువాహనాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి । వినాయకాయనమ:। ఈశపుత్రాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి । సర్వసిద్ధిప్రదాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి । ఇభవక్త్రాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి ।

మిగతా ప్రక్కపేజీలో . . .

18వ పేజీ తరువాయి . . . . (5)
మూషికవాహనాయ నమ: దూర్వాయుగ్మేన పూజయామి । కుమార గురవే నమ: దూర్వాయుగ్మేన పూజయామి ।

## శ్రీ గణపతి అష్టోత్తర శతనామావళి

ఓం గజాననాయ **నమః**, ఓం గణాధ్యక్షాయ **నమః**, ఓం విఘ్నరాజాయ **నమః**, ఓం వినాయకాయ **నమః**, ఓం ద్వైమాతురాయ **నమః**, ఓం ద్విముఖాయ **నమః**, ఓం ప్రముఖాయ **నమః** ఓం సుముఖాయ **నమః**, ఓం కృతినే **నమః**, ఓం సుప్రదీపాయ **నమః**, ఓం సుఖనిధయే **నమః**, ఓం సురాధ్యక్షాయ **నమః**, ఓం సురారిఘ్నాయ **నమః**, ఓం మహాగణపతయే **నమః**, ఓం మాన్యాయ **నమః**, ఓం మహాకాలాయ **నమః**, ఓం మహా బలాయ **నమః**,ఓంహేరంబాయ **నమః**, ఓం లంబకర్ణాయ **నమః**, ఓం హ్రస్వగ్రీవాయ **నమః**, ఓం మహోదరాయ **నమః**, ఓం మహోర్కటాయ **నమః**,ఓం మహావీరాయ **నమః**, ఓం మంత్రిణే **నమః**, ఓం మంగళస్వరూపాయ **నమః**, ఓం ప్రమధాయ **నమః**, ఓం ప్రథమాయ **నమః**, ఓం ప్రాజ్ఞాయ **నమః**, ఓం విఘ్నకర్త్రే **నమః**, ఓం విఘ్నహంత్రే **నమః**, ఓం విశ్వనేత్రే **నమః**, ఓం విరాట్పతయే **నమః**, ఓం శ్రీపతయే **నమః**,ఓం వాగ్పతియే **నమః**,ఓం శృంగారిణే **నమః**, ఓం ఆశ్రితవత్సలాయ **నమః**, ఓం శివప్రియాయ **నమః**, ఓం శీఘ్రకారిణే **నమః**, ఓం శాశ్వతాయ **నమః**, ఓం బలాయ **నమః** ఓం బలోత్థితాయ **నమః**, ఓం భవాత్మజాయ **నమః**, ఓం పురాణ పురుషాయ **నమః**, ఓం పూష్ణే **నమః**, ఓం పుష్కరక్షిప్త వారిణే **నమః**, ఓం అగ్రగణ్యాయ **నమః**, ఓం అగ్రపూజ్యాయ **నమః**, ఓం అగ్రగామినే **నమః** , ఓం మంత్రకృతే **నమః**, ఓం చామీకరప్రభాయ **నమః** , ఓం సర్వస్మై **నమః**, ఓం సర్వోపాస్యాయ **నమః**, ఓం సర్వకర్త్రే **నమః**, ఓం సర్వనేత్రే **నమః**, ఓం సర్వసిద్ధిప్రదాయ **నమః**, ఓం సర్వసిద్ధయే **నమః**, ఓం పంచ హస్తాయ **నమః**, ఓం పార్వతీ నందనాయ **నమః**, ఓం ప్రభవే **నమః**, ఓం కుమార గురవే **నమః**, ఓం అక్షోభ్యాయ **నమః**, ఓం కుంజరాసుర భంజనాయ **నమః**, ఓం ప్రమోదోత్తాన నయనాయ **నమః**, ఓం మోదకప్రియాయ **నమః**, ఓం కాంతిమతే **నమః**, ఓం ధృతిమతే **నమః**, ఓం కామినే **నమః**, ఓం కపిత్థ పనసప్రియాయ **నమః**, ఓం బ్రహ్మచారిణే **నమః**, ఓం బ్రహ్మ రూపిణే **నమః**, ఓం బ్రహ్మవిద్యాధిపాయ **నమః**, ఓం విష్ణవే నమః, ఓం విష్ణుప్రియాయ **నమః**, ఓం భక్తజీవితాయ **నమః**, ఓం జితమన్మథాయ **నమః**, ఓం ఐశ్వర్యకారణాయ **నమః**, ఓం జ్యాయసే **నమః**, ఓం యక్షకిన్నరసేవితాయ **నమః**, ఓం గంగాసుతాయ **నమః**, ఓం గణాధీశాయ **నమః**, ఓం గంభీరనినదాయ **నమః**, ఓం వటవే నమః, ఓం అభీష్టవరదాయినే **నమః**, ఓం జ్యోతిషే **నమః**, ఓం భక్తనిధయే **నమః**, ఓం భావగమ్యాయ **నమః**, ఓం మంగళ ప్రదాయ **నమః**, ఓం అవ్యక్తాయ **నమః** ఓం అప్రాకృతపరాక్రమాయ **నమః**, ఓం సత్యధర్మిణే **నమః**, ఓం సఖ్యే **నమః**, ఓం సరసాంబునిధయే**నమః**, ఓం మహేశాయ **నమః**, ఓం దివ్యాంగాయ **నమః** ,ఓం మణికింకిణీ మేఖలాయ **నమః**, ఓం సమస్తదేవతామూర్తయే **నమః**, ఓం సహిష్ణవే **నమః**,ఓం సతతోత్థితాయ**నమః**, ఓం విఘాతకారిణే **నమః**, ఓం విశ్వదృశే **నమః**, ఓం విశ్వరక్షాకృతే **నమః**, ఓం కళ్యాణ గురవే **నమః**, ఓం ఉన్మత్తవేషాయ నమః, ఓం అపరాజితే **నమః** ఓం సమస్త జగదాధారాయ **నమః**, ఓం సర్వైశ్వర్యప్రదాయ **నమః**, ఓం ఆక్రాన్తచిదచిత్ప్రభవే **నమః**, ఓం శ్రీ విఘ్నేశ్వరాయ **నమః**, **శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: అష్టోత్తర శతనామపూజాం సమర్పయామి.**

**ధూపమ్: (అగరవత్తులను వెలిగించి ఆ ధూపాన్ని గణపతికి కుడిచేతిలో చూపించాలి. అంతేగాని అగరువత్తులను చుట్టూ తిప్పకూడదు )** దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం ॥ ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదో భవ ॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః, ధూపమాఘ్రాపయామి.

**దీపమ్: (కర్పూర దీపాన్ని గాని, నేతి దీపాన్ని గాని కుడిచేతితో భగవంతునికి చూపాలి.)** స్వాజ్యంత్రివర్తి సంయుక్తం వహ్నినా ద్యోతితం మయా । గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ: దీపం దర్శయామి ॥.

**నైవేద్యమ్: (గణపతికి నివేదించాల్సిన అన్ని ఫలాలను, పిండివంటలను పళ్లెంలో ఒక ఆకువేసి ఆ ఆకులో పెట్టి ఉంచాలి. వాటిపై ఈ క్రింది మంత్రంతో నీళ్ళు చల్లాలి)**
ఓమ్ భూర్భువస్సువ: । ఓం తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి । ధియోయన: ప్రచోదయాత్ ॥ **(పుష్పంతో నీటిని పదార్థాల చుట్టూ తిప్పాలి)**–ఓమ్ సత్యంత్వర్తేన పరిషించామి ॥ ఓమ్ ఋతంత్వా సత్యేన పరిషించామి ॥ సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్ నైవేద్యం గృహ్యతాం దేవచణముద్గైః ప్రకల్పితాన్ । భక్ష్యం భోజ్యం చ లేహ్యంచ చోష్యం పానీయమేవచ । ఇదం గృహాణ నైవేద్యం మయా దత్తం వినాయక ॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: మహానైవేద్యం సమర్పయామి. **(పుష్పంతో నీటిని రెండు సార్లు పళ్ళెంలో విడిచి పెట్టాలి)** ఓమ్ అమృతమస్తు ! ఓమ్ అమృతోపస్తరణమసి ॥ **(అయిదు సార్లు ఎడమచేతితో కుడిమోచేయిని పట్టుకుని కుడి చేతితో గణపతివైపు నైవేద్యాన్ని చూపాలి)**
ఓమ్ ప్రాణాయస్వాహా । ఓమ్ అపానాయ స్వాహా । ఓమ్ వ్యానాయ స్వాహా । ఓమ్ ఉదానాయ స్వాహా ఓమ్ సమానాయ స్వాహా ॥ **(తరువాత సమర్పయామి అన్నప్పుడల్లా పుష్పంతో పళ్ళెంలో నీళ్ళు వదలాలి )** మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ।

మిగతా ప్రక్కపేజీలో . . .

19వ పేజీ తరువాయి . . . .

అమృతాపిధానమసి ఉత్తరోపశనం సమర్పయామి హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి । శుద్ధాచమనీయం సమర్పయామి॥


**తాంబూలమ్: ( మూడు తమలపాకులు, వక్కలు, అక్షతలు, పుష్పం, ఫలం, సుగంధద్రవ్యాలు, దక్షిణలతో తాంబూలాన్ని గణపతి వద్ద ఉంచాలి. )** పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం । కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: తాంబూలం సమర్పయామి ॥ సదానంద విఘ్నేశ పుష్కలాని ధనాని చ । భూమ్యం స్థితాని భగవాన్ స్వీకురుష్వ వినాయక ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: సువర్ణ పుష్పం సమర్పయామి ॥

**నీరాజనమ్ : (హారతి కర్పూరాన్ని వెలిగించి ఆ దీపాన్ని తిప్పుతూ గణపతికి చూపించాలి )** ఘృతవర్తిసహస్రైశ్చ కర్పూరశకలైస్తదా । నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ ॥ సామ్రాజంచ విరాజంచ అభిశ్రీ: యాచనోగృహే లక్ష్మీరాస్త్స్యయాముఖే తయామా సగ్ం సృజామసి ॥ సంతత శ్రీరస్తు । సమస్త సన్మంగళానిభవంతు । నిత్య శ్రీరస్తు నిత్యమంగళాని భవంతు ॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: నీరాజనం దర్శయామి ॥ నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి ॥

**( అని పుష్పంతో పళ్ళెంలో నీటిని విడవాలి )**

**మంత్రపుష్పమ్ : ( ఇక్కడ మంత్రపుష్పాన్ని పెద్దదిగాని, చిన్నదిగాని చెప్పవలెను.రానివారు ఈశ్లోకాలతో మంత్రపుష్పాన్ని సమర్పించాలి.)**

గణాధిప నమస్తేస్తు,ఉమాపుత్రా విఘ్ననాశన,
వినాయకేశ తనయ సర్వసిద్ధి ప్రదాయక॥
ఏకదంతైక వదన తథా మూషికవాహన,
కుమారగురవే తుభ్యమర్ప యామి సుమాంజలిమ్॥
తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి,
తన్నోదంతి ప్రచోదయాత్ ।
శ్రీ సిద్ధి,బుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమ:
**।,మంత్రపుష్పాంజలిం సమర్పయామి॥**



**ఆత్మప్రదక్షిణ నమస్కారమ్: (పువ్వులు,అక్షతలు తీసుకుని లేచి నిలబడి నమస్కారం చేయాలి.అంతేగాని తనచుట్టూ తాను తిరగకూడదు)**
ప్రదక్షిణం కరిష్యామి సతతం మొదకప్రియ। నమస్తే,విఘ్నరాజాయ। నమస్తే విఘ్ననాశన॥,

**శ్లో ॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతాని చ**
**తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదేపదే**
**పాపోహం పాప కర్మానాం పాపాత్మా పాపా సంభవ:**
**త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల।**
**అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ**
**తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష వినాయక ॥**
**శ్రీసిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:**
। ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి॥ ॥ సర్వేజనాస్సుఖినో భవంతు ॥

(6) ప్రార్థన: -(పుష్పాక్షతలతో ప్రార్థించి,తరువాత వాటిని గణపతి పాదాల వద్ద ఉంచాలి)
నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన। ఈప్సితం మే వరం దేహి పరత్ర చ పరాంగతిమ్॥ వినాయక సమస్తుభ్యం సతతం మోదకప్రియ। నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥ అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం మయా పుత్రోయమితి మామత్వా క్షమస్వ గణనాయక॥ శ్రీసిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ:ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి॥


**సాష్టాంగ నమస్కారమ్:**-ఉరసా శిరసా దృష్ట్వా మనసా వచనా తథా। పాదాభ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణా మోష్టాంగ ఉచ్యతే॥ శ్రీసిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: సాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి॥

## విఘ్నేశ్వరుని కథా ప్రారంభము

***(అక్షతలు చేతిలో ఉంచుకొని కథ చదవాలి లేదా వినాలి )***

**సూ**తమహాముని శౌనకాది మునులకు విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోష కారణంబును, తన్నివారణమును చెప్పదొడంగెను.

పూర్వము గజరూపము గల రాక్షసేశ్వరుండు శివుని గూర్చి ఘోర తపంబొనర్చెను. అతని తపమునకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరంబు కోరుకోమనెను. అంత గజాసురుండు పరమేశ్వరుని స్తుతించి, స్వామీ !



నీవెల్లప్పుడు నా యుదర మందు వసించియుండుమని కోరెను. భక్త సులభుండగు నా పరమేశ్వరుం డాతని కోర్కె దీర్చి గజాసురుని యుదరమందు ప్రవేశించి సుఖంబున నుండెను.

కైలాసమున పార్వతీదేవి భర్త జాడ తెలియక పలుతెరంగుల నన్వేషించుచు కొంత కాలమునకు గజాసుర గర్భస్థుడగుట తెలిసికొని రప్పించుకొను మార్గముగానక పరితపించుచు విష్ణుమూర్తిని ప్రార్థించి తన పతి వృత్తాంతము తెలిపి, **"మహాత్మా ! నీవు పూర్వము భస్మాసురుని బారి**

మిగతా ప్రక్కపేజీలో . . .

20వ పేజీ తరువాయి . . . . (7)

**నుండి నా పతిని రక్షించి నాకు యొసంగితివి. ఇప్పుడు కూడా నుపాయాంతరముచే నా పతిని రక్షింపుము. "** అని విలపింప, శ్రీహరి యా పార్వతి నూరడించి పంపె. అంత నా హరి బ్రహ్మాది దేవతలను పిలిపించి, గజాసుర సంహారమునకు గంగి రెద్దుమేళమే యుక్తమని నిశ్చయించి,నందిని గంగిరెద్దుగా నలంకరించి బ్రహ్మాది దేవతలందరిచేతను తలొక వాద్యమును ధరింపజేసి తానును చిరుగంటలు, సన్నాయిలు దాల్చి గజాసుర పురంబు జొచ్చి జగన్మోహనంబుగా నాడించుచుండగా, గజాసురుండు విని వారలను తన చెంతకు పిలిపించి తన భవనమందు నాడింప నియోగించెను. బ్రహ్మాదిదేవతలు వాద్య విశేషంబుల బోరు సలుప జగన్నాటక సూత్రధారియగు నా హరి చిత్ర విచిత్ర కరంబుగ గంగిరెద్దును ఆడించగా, గజాసురుండు పరమానంద భరితుడై **" మీకేమి కావలయునో కోరుడొసంగెద "** ననిన, హరి వానిని సమీపించి, **" ఇది శివుని వాహనమగు నంది "** శివుని కనుగొనుటకై వచ్చె కావున శివునొసంగు " మనెను.

ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపడి, అతనిని, రాక్షసాంతకుడగు శ్రీహరిగా నెరింగి, తనకు మరణమే నిశ్చయమను కొనుచు తన గర్భస్థుండగు పరమేశ్వరుని**"నా శిరసు త్రిలోకపూజ్యముగా జేసి, నా చర్మము నీవు ధరింపు"**మని ప్రార్థించి విష్ణుమూర్తికి అంగీకారము తెలుప నాతడు నందిని ప్రేరేపించెను. నందియు తన శృంగములచే గజాసురుని చీల్చి సంహరించెను.అంత శివుడు గజాసుర గర్భము నుండి బహిర్గతుడై విష్ణుమూర్తిని స్తుతించెను. అంత నా **" హరి దుష్టాత్ములకిట్టి వరంబు లీయరాదు. .. ఇచ్చినచో పామునకు పాలుపోసినట్లగు "** నని ఉపదేశించి బ్రహ్మాదిదేవతలను వీడ్కొలిపి తాను వైకుంఠమున కేగెను. శివుడు నంది నెక్కి కైలాసమున కతివేగంబున జనియె.






## వినాయకోత్పత్తి

**కై**లాసంబున పార్వతీదేవి భర్త రాకను దేవాదుల వలన విని ముదమంది అభ్యంగన స్నానమాచరించుచు నలుగుబిండితో నొక బాలునిగ జేసి., ప్రాణం బొసగి, వాకిలి ద్వారమున కాపుగా నుంచెను. స్నానానంతరము పార్వతి సర్వాభరణముల నలంకరించుకొనుచు పత్యాగమునమును నిరీక్షించుచుండె. అపుడు పరమేశ్వరుడు నంది నధిరోహించి వచ్చి లోపలికి పోబోవ వాకిలి ద్వారమునన్న బాలుడడ్డగించెను. శివుడు కోపించి త్రిశూలముతో బాలుని కంఠంబు దునిమిలోనికేగెను.

అంత పార్వతీదేవి భర్తను గాంచి, ఎదురేగి, అర్ఘ్య పాద్యాదులచే పూజించె, వారిరువురును పరమానందమున ప్రియ భాషణములు ముచ్చటించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగ ము వచ్చె. అంత మహేశ్వరుండు తానొనరించిన పనికి చింతించి, తాను తెచ్చిన గజాసుర శిరంబును బాలునికతికించి ప్రాణంబు నొసంగి **" గజాననుడు "** అని నామం బొసంగె. అతనిని పుత్ర ప్రేమంబున ఉమా



మహేశ్వరులు పెంచుకొను చుండిరి. గజాననుడు తల్లి దండ్రులను పరమ భక్తితో సేవించుచుండెను. అతడు సులభముగా ఎక్కితిరుగుటకు అనిందుృడను నొక ఎలుక రాజును వాహనముగా జేసికొనెను. కొంతకాలమునకు పార్వతి పరమేశ్వరులకు కుమారస్వామి జనియించెను. అతడు మహాబలశాలి. అతని వాహనరాజము నెమలి. దేవతల సేనానాయకుడై ప్రఖ్యాతి గాంచి యుండెను.





## విఘ్నేశాధిపత్యము

**ఒ**కనాడు దేవతలు, మునులు పరమేశ్వరుని సేవించుచు విఘ్నముల కొక్కని అధిపతిగా తమ కొసంగుమని కోరిరి. గజాననుడు తాను జ్యేష్ఠుడు గనుక అయ్యాధిపత్యము తనకొసంగు మనియు **"గజానుడు " మరుగుజ్జువాడు. అనర్హుడు, అసమర్థుడు గనుక అయ్యాధిపత్యము తన కొసంగు "** మని కుమారస్వామియు తండ్రిని వేడుకొనిరి.


శివుండక్కుమారులను జూచి, **" మీలో నెవ్వరు ముల్లోకములందలి పుణ్యనదులలో స్నానమాడి ముందుగా నా యొద్దకు వచ్చెదరో, వారికీయాధిపత్యం బొసంగుదు "** నని మహేశ్వరుండు పలుక, వల్లెయని సమ్మతించి కుమారస్వామి నెమలి వాహనంబు నెక్కి వాయు వేగంబున నేగె. అంత గజాననుడు ఖిన్నుడై, తండ్రిని సమీపించి ప్రణమిల్లి " **అయ్యా ! నా అసమర్థత తామెరింగియు నిట్లానతీయ దగునే ! నీ పాదసేవకుడును నాయందు కటాక్షముంచి తగు నుపాయంబుదెల్పి రక్షింపవే "** యని ప్రార్థింప, **మహేశ్వరుడు దయాళుడై, కుమారా ! ఒకసారి " నారాయణ మంత్రంబు పఠించు "** మని నారాయణ మంత్రాన్ని ఉపదేశించెను.

**" సకృత్ నారాయణేత్యుక్త్వాపుమాన్ కల్పశతత్రయం గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక "**అంత గజాననుడు సంతసించి, అత్యంత భక్తితో నమ్మంత్రంబు జపించుచు కైలాసంబున నుండె.

ఆ మంత్ర ప్రభావమున అంతకు పూర్వము గంగానదికి స్నానమాడనేగిన కుమారస్వామికి గజాననుండా నదిలో స్నానమాడి తనకెదురుగా వచ్చుచున్నట్లు గాన్పింప,


మిగతా ప్రక్కపేజీలో . . .

21వ పేజీ తరువాయి . . . . (8)



నతండును మూడు కోట్ల ఏబది లక్షల నదులలో కూడ అటులనే చూచి ఆశ్చర్యపడుచు, కైలాసంబున కేగి తండ్రి సమీపమందున్న గజాననుని గాంచి, నమస్కరించి, తన బలమున నిందించుకుని **" తండ్రీ ! అన్నగారి మహిమ తెలియకట్లంటిని క్షమింపుము. ఈ ఆధిపత్యంబు అన్నగారికే యొసంగు "** మని ప్రార్థించెను.


అంత పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థినాడు గజాననునికి విఘ్నాధి పత్యం బొసంగుబడియె. ఆనాడు సర్వ దేశస్తులు విఘ్నేశ్వరుని తమవిభవముల కొలది కుడములు, అప్ప ములు, మున్నగు పిండివంటలు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పండ్లు పానకము, వడపప్పు, మొదలగునవి సమర్పించి పూజింప, విఘ్నేశ్వరుండు సంతుష్టుడై కుడుములు మున్నగునవి భక్షించియు, కొన్ని వాహనమున కొసంగియు, కొన్ని చేత ధరించియు, మందగ మనంబున సూర్యాస్తమయం వేళకు కైలాసంబున కరిగి తల్లిదండ్రు లకు ప్రణామంబు సేయబోవ ఉదరము భూమి కానిన చేతులు భూమి కందవయ్యే, బలవంతంబుగ చేతులానిన చరణంబు లాకా శంబు జూచె,ఇట్లు దండ ప్రణామంబుసేయగడు శ్రమనొందు చుండ, శివుని శిరంబున వెలయు చంద్రుడు జూచి వికటంబుగ నవ్వె, అంత **'రాజదృష్టి '** సోకినరాలుకూడ నుగ్గగు నను సామెత నిజమగునట్లు విఘ్నదేవుని గర్భంబు పగిలి అందున్న కుడుములు



తత్ప్రదేశంబెల్లెడల దొర్లెను. అతండును మృతుండయ్యె, పార్వతి శోకించుచు చంద్రుని జూచి, **"పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణిం చెను గాన నిన్ను చూచినవారు పాపాత్ములై నీలాపనిందలు నొందుదురుగాక "** అని శపించెను.

## ఋషిపత్నులకు నీలాపనిందలు

ఆ సమయం బున సప్త మహర్షులు యజ్ఞంబు చేయుచు తమ భార్యలతో ప్రదక్షిణము చేయుచుండిరి. అగ్నిదేవుడు ఋషిపత్నులను జూచి మోహించి శాప భయం బున అశక్తుడై క్షీణించు చుండగా,నయ్యది అగ్ని భార్యయగు స్వాహాదేవి గ్రహించి అరుంధతీ రూపము దక్క తక్కిన ఋషిపత్నుల రూపంబు తానే దాల్చి పతికి ప్రియంబు చేసె, ఋషు లద్దానింగ నుగొని అగ్నిదేవునితో నున్నవారు తమ భార్యలేయని శంకించి తమ భార్యలను విడనాడిరి. పార్వతీ శాపానంతరము ఋషి పత్నులు చంద్రుని చూచుట చే వారికట్టి నీలాపనింద కలిగినది.



ఋషిపత్నుల యాపద పరమేష్టికి దెల్ప నాతండు సర్వజ్ఞుండగుటచే అగ్నిహోత్రుని భార్యయే ఋషి పత్నుల రూపంబు దాల్చి వచ్చుటం దెల్పి సప్త ఋషులను సమాధానపరచె. వారితో కూడా బ్రహ్మ కైలాసం బున కేతెంచి, ఉమా మహేశ్వరుల సేవించి మృతుడై పడి యున్న విఘ్నేశ్వరుని బ్రతికించి ముదంబుగూర్చె.

అంత దేవాదులు, **" ఓ పార్వతీ దేవి ! నీ శాపంబున లోకంబులకెల్ల కీడు వాటిల్లుచున్నది. దాని నుపసంహరిం పుము."** మని ప్రార్థింప, పార్వతి సంతసించి, **" ఏ దినంబున విఘ్నేశ్వరుని చూచి చంద్రుడు నవ్వెనో నా దినంబున చంద్రుని జూడరాద"**ని శాపోపశమనంబునొసంగె, అంత బ్రహ్మాదులు సంతసించి తమ గృహంబులకేగి, భాద్రపద శుద్ధ చతుర్థి యందు మాత్రము చంద్రుని జూడక జాగరూ కులై సుఖంబుగ నుండిరి.



## శమంతకోపాఖ్యానము




**ద్వా**పరయుగంబున ద్వారకావాసియగు శ్రీకృష్ణుని నారదుడు దర్శించి, స్తుతించి, ప్రియ సంభాషణములు జరుపు చు,**" స్వామీ ! సాయం సమయమయ్యె నేడు వినాయక చతుర్థి. పార్వతీదేవి శాపంబుచే చంద్రుని జూడరాదు గాన నిజగృహం బున కేగెద శెలవిండు ! "** అని పూర్వ వృత్తాంతమంతయు శ్రీ కృష్ణునికి తెల్పి నారదుడు స్వర్గలోకమున కేగెను.

అంత శ్రీకృష్ణుడు ఆనాటి రాత్రి చంద్రుని నెవ్వరూ చూడరాదని పురంబున చాటించెను. నాటి రాత్రి శ్రీకృష్ణుడు క్షీర ప్రియుండుగాన , తాను మింటివంక చూడక గోష్ఠమునకు బోయి పాలు పితుకుచు, పాలలో చంద్రుని ప్రతిబింబమును జూచి **" ఆహా! ఇక నాకెట్టి యపనింద రానున్నదో "** యని సంశయమున నుండెను. కొన్నాళ్ళకు సత్రాజిత్తు అను రాజు సూర్యవరముచే శమంతకమణి సంపాదించి, ద్వారకా పట్టణ మునకు శ్రీకృష్ణ దర్శనార్థమై వచ్చెను. శ్రీకృష్ణుడాతనిని


మిగతా ప్రక్కపేజీలో . . .

22వ పేజీ తరువాయి . . . . (9)



మర్యాదచేసి **" ఆ మణిని తనకొసంగు మనెను "** అతడది ఎనిమిది బారువుల బంగారము దినంబున కొసగునట్టిది. ఇట్టి మణిని ఏ మందమతియైన నివ్వడనిన, పోనిమ్మని శ్రీ కృష్ణుడూరకొనెను.

అంత నొకనాడు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడా మణిని కంఠమున ధరించి వేటాడ నడవికి వెళ్ళగా ఒక సింహం అతని మెడలోని మణిని మాంసఖండమని భ్రమించి, అతణ్ణి చంపి ఆ మణిని తీసుకపోవ దారిలో నొక భల్లూక మాసింగమును దునిమి యా మణిని గొని తమ కుమార్తెకు ఆటవస్తువుగా ఒసంగెను. మరునాడు సత్రాజిత్తు తమ్ముని మృతినాలించి, **" కృష్ణుడు మణి ఇవ్వలేదని నా సోదరుని జంపి రత్నమపహరించె"**నని నగరమున చాటెను. కృష్ణుడది విని నాడు క్షీరమున చంద్రబింబమును జూచిన దోష ఫలంబని ఎంచి దాని బాపుకొన బంధుసమేతుండై యరణ్యమునకు బోయి వెదకగా నొకచోట ప్రసేన కళేబరం బును, సింగపు కాలిజాడలను, భల్లూక చరణ విన్యాసంబులు గాన్పించెను. ఆ దారిపట్టి బోవుచుండ నొక పర్వత గుహ ద్వారంబుజూచి, పరివారమును విడిచి కృష్ణుండు లోపలికేగి అచట బాలిక ఉయ్యాలపై కట్టబడియున్న మణిని జూచి అచ్చటికి బోయి ఆ మణిచేత పుచ్చుకొని వచ్చుచున్నంత ఉయ్యాలలోని బాలిక యేడ్వదొడంగెను. అంతదాదియును వింత మనిషి వచ్చెననుచు కేకలువేసెను.




అంతట జాంబవంతుడు రోషావేశుండై చనుదెంచి శ్రీకృష్ణుని పైబడి అరచుచు, నఖంబుల గ్రుచ్చుచు, కోరల గొఱకుచు, ఘోరముగా యుద్ధము చేయ, కృష్ణుడు వానింబడద్రోసి వృక్షములచేతను, రాళ్లచేతను, తుదకు ముష్టిఘాతములచే తను రాత్రింబవళ్ళు ఎడతెగక ఇరువదెనిమిది దినంబులు యుద్ధ మొనర్ప జాంబవంతుడు క్షీణబలుండై దేహంబెల్ల భీతి జెందుచు తన బలంబును హరింపజేసిన పురుషుండు రావణ సంహారియగు శ్రీరామ చంద్రునిగా తలంచి, అంజలి ఘటించి, **" దేవదిదేవా ! ఆర్తజనపోషా ! భక్తజనరక్షా !** నిన్ను శ్రీరామచంద్రునిగా నెఱింగితి, ఆ కాలంబున నాయందలి వాత్సల్యముచే నన్ను వరంబు కోరుమని ఆజ్ఞయొసంగ నా బుద్ధిమాంద్యంబున మీతో ద్వంద్వ యుద్ధంబు చేయవలెనని కోరుకొంటిని. కాలాంతరమున నది జరుగ గలదని సెలవిచ్చితిరి. ఇప్పుడు నా కోరిక నెరవేర్చితిరి. నా శరీరమంతయు శిథిల మయ్యెను. ప్రాణములు కడబట్టె జీవితేచ్ఛ



నశించె, నా అపరాధ ములు క్షమించి కాపాడుమని ప్రార్థింప, శ్రీకృష్ణుడు దయాళుడై జాంబవంతుని శరీరమంతయు తన హస్తంబున నిమిరి భయంబు బాపి, **"భల్లూకేశ్వరా ! శమంతక మణి నపహరించినట్లు నాపై నారోపించిన అపనింద బాపుగొన నిటు వచ్చితిని గాన మణి నొసంగుము నేనేగెద"** ననిన జాంబవంతుడు శ్రీకృష్ణుని మణి సహితముగా తమ కుమార్తె యగు జాంబవతిని కానుకగా నొసంగెను.

అంత తన ఆలస్యమునకు పరితపించు బంధుమిత్ర సైన్యముల కానందంబు కలిగించె, కన్యారత్నముతోను, మణితోను శ్రీకృష్ణుడు పురంబుచేరి సత్రాజిత్తును రావించి, పిన్న పెద్దలను జేర్చి యావద్వృత్తాంతమును చెప్పి శమంతకమణి నొసంగిన నా సత్రాజిత్తు **"అయ్యో ! లేనిపోని నిందమోపి దోషంబునకు పాల్పడితి"** నని విచారించి మణిసహితముగా తన కూతురగు సత్య భామను శ్రీకృష్ణునికి భార్యగా సమ ర్పించి, తప్పు క్షమిం పమని వేడుకొనెను. శ్రీకృష్ణుడు సత్యభామను గైకొని మణి వలదని మరల నొసంగెను. శ్రీకృష్ణుడు శుభ ముహూర్తమున జాంబవతీ సత్యభామలను పరిణయం బాడ నచ్చటికి వచ్చిన దేవాదులు, మునులు, స్తుతించి, **" మీరు సమర్థులు గనుక నీలాపనింద బాపుకొంటిరి. మాకేమి గతి "** యని ప్రార్థింప శ్రీకృష్ణుడు దయాళుడై **" భాద్రపద శుద్ధ చతుర్థిని ప్రమాదంబు చంద్రదర్శన మయ్యేనేని ఆనాడు గణపతిని యధావిధి పూజించి ఈ శమంతకమణి కథను విని అక్షతలు శిరంబున దాల్చు వారు నీలాపనింద నొందకుండెదరు గాక!"** అని ఆన తీయ, దేవాదులు సంతసించి తమ



నివాసంబుల కేగిరి. ఇట్లు సూత మునీంద్రుడు గణాధిపతి శాపమోక్ష వృత్తాంతంబు శౌనకాది మునులకు వినిపించి వారిని తోడ్కొని నిజాశ్రమంబున కరిగెను.



మిగతా ప్రక్కపేజీలో . . .


23వ పేజీ తరువాయి . ..

## విఘ్నేశ్వరుని కళ్యాణం:-

వినాయకుని వివాహం గురించి చక్కటి పౌరాణిక గాథ. ప్రళయవేళ శ్రీమహావిష్ణువు నాభినుంచి వచ్చిన తామర పువ్వుపై బ్రహ్మ అవతరించాడు. ప్రళయానంతరం విష్ణువు మేల్కొని జీవనసృష్టి కార్యకలాపాన్ని ప్రారంభించమని తన కొడుకైన బ్రహ్మను ఆదేశించాడు.బ్రహ్మ సృష్టినారంభించాడు. కానీ అంతా వక్రంగా ఉంది. అప్పటికీ ఎన్నో కల్పాలలో సృష్టులు చేస్తూ వస్తున్న బ్రహ్మకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించింది. ఆలోచనలో పడ్డాడు. అప్పుడు నారదుడు కార్యారంభానికి ముందు వినాయక పూజ చేయనందువల్ల ఈ వైకల్పికము వచ్చిందని గణేశ అర్చనం చేయమని బ్రహ్మకు బోధించాడు.

బ్రహ్మ వినాయకునికై కఠోరతపస్సు చేశాడు. ప్రత్యక్ష మైన వినాయకుడు బ్రహ్మఆంతర్యాన్ని గ్రహించి జ్ఞానం,క్రియ లనే శక్తులను ఉపాసించమని బోధించాడు. బ్రహ్మ ఆ ఉపాసన చేశాడు. అప్పుడు ఆ రెండు శక్తులు సిద్ధి, బుద్ధి అనే రూపాలతో ప్రత్యక్షమయ్యాయి. బ్రహ్మకోరిక మేరకు వారిరువురూ ఆయన కుమార్తెలుగా జన్మిం చారు.ఆ తర్వాత బ్రహ్మ చేసిన సృష్టి సక్రమముగా కొనసాగింది. సిద్ధి,బుద్ధులు యవ్వనవతులయ్యారు. వారి వివాహం చెయ్యాలని బ్రహ్మ సంకల్పించాడు. ఈలోగా నారదుడు కథ నడిపి సిద్ధి,బుద్ధులూ గణేశుని కోరుకున్నారని ఆయనకు చెప్పాడు. వినాయకుడు అంగీకరించాడు. తర్వాత గణేశుడు మిమ్మల్ని కోరుతున్నాడని వారిద్దరికీ చెప్పాడు.

బ్రహ్మ సమక్షములో వినాయకునికి పెళ్ళి జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించి నారదుడు వినాయకుని వైపు ఆశ్చర్యంగా చూచాడు.అతని ఆంతర్యాన్ని గ్రహించిన వినాయకుడు నారదా! మామధ్య కలహం వస్తుందని నీవు భావించావు, ఈ సిద్ధీ,బుద్ధి ఎవరోకాదు, నా ఆంతరంగిక శక్తులైన జ్ఞానం,క్రియ. అందుకే మేము మళ్ళీ ఒకటయ్యాము. నీ కలహ చింతన లోకోపకారమైంది. భవిష్యత్ మానవుడు సిద్ధీ,బుద్ధీ సమేతుడనైన నన్ను ఆరాధిస్తే వారికి సమస్త విఘ్నాలు తొలగి సుఖశాంతులు పొందుతారని చెప్పాడు.ఇది వినాయకుని పెళ్ళి కథ ఆంతర్యం.



**పునఃపూజ:-** ఛత్రమాచ్ఛాపయామి। చామరేణ నీచయామి। నృత్యం దర్శయామి। గీతం శ్రావయామి।ఆందోళికా నారోహయామి। గణానారోహయామి॥ అశ్వానారోహయామి। సమస్త రాజోపచార.భక్త్యోపచార, శక్త్యోపచార పూజాన్ సమర్పయామి॥

(స్వామిపై పుష్పాక్షతలు వేయాలి).

(10) *శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిపతి యత్పూ జితం. యమాదేవ పరిపూర్ణంతదస్తుతే, అనేక పూజావిధానేన శ్రీమహాగణాధిపతి సుప్రీత స్సుప్రసన్నో వరదోభవతు॥* (నేను చేసిన పూజలో మంత్రలోపము, క్రియాలోపము, భక్తిలోపము ఉన్నను అవన్నీ తొలగిపోవుగాక.గణపతి ఈ పూజతో సంతృప్తి పొందుగాక)

*అపరాధ ప్రార్ధన:-* **(రెండు చేతులు జోడించి గణపతికి సమస్కరించి చెంపలు వేసుకోవాలి).**

అపరాధ సహస్రాణి క్రియంతేహం అహర్నిశా। పుత్రోయమితి మామత్వా క్షమస్వ గణనాయక॥ ఆవాహనం నజానామి నజానామి విసర్జనం। పూజాంచైవ నజానామి క్షమ్యతాం గణనాయక॥ శ్రీసిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమ: అపరాధ నమస్కాన్ సమర్ప యామి॥

**(ఈ కింది మంత్రాలను చెబుతూ అక్షతలను నీటితో పళ్లెంలో విడిచిపెట్టాలి).**


అనేక మయాకృతేన కల్పోక్త ప్రజారేణ గణపతి అష్టోత్తర శతనామ సహిత యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజానేన భగవాన్ సర్వాత్మక: శ్రీసిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయకస్వామిన్ సుప్రీత: సుప్రసన్న: వరదో భవంతు.



## శ్రీ గణేశ ప్రార్ధన

*తుండమునేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్ ,*
*మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్*
*కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై యుండెడి*
*పార్వతీ తనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ।*
*తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటి నందన నీకు మ్రొక్కెదన్*
*ఫలితము సేయుమయ్య నిను ప్రార్ధన చేసెద నేకదంత*
*నా వలపటి చేతి గంటమున వాక్కున నెప్పుడు బాయకుండు మీ*
*తలపున నిన్ను వేడెద దైవగణాధిప । లోకనాయకా !*

*తలచితినే గణనాధుని తలచితినే విఘ్నపతిని*
*తలచిన పనిగా దలచితినే హేరంబుని*
*దలచితి నా విఘ్నములు దొలగుట కొఱకున్*
*అటుకులు కొబ్బరిపలుకులు చిటిబెల్లము*
*నానుబ్రాలు చెరకు రసంబున్*
*నిటలాక్షు నగ్రసుతునకు*
*పటుతరముగ విందు సేతు ప్రార్ధింతు మదిన్*



## వినాయకుని దండకము

శ్రీ పార్వతీపుత్ర లోకత్రయాస్తోత్ర, సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్త్రా మహాకాయ, కాత్యాకనీనాథ సంజాత స్వామీ శివాసిద్ధి విఘ్నేశ, నీ పాదపద్మంబులన్, నీదు కంఠంబు నీ బొజ్జ నీ మోము నీ మౌళి బాలేందు ఖండంబు నీ నాల్గు హస్తంబులన్నీ కరాళంబు నీ పెద్ద వక్త్రంబు దంతంబు నీ పాద యుగ్మంబు లంబోదరంబున్ సదా మూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని తొండంబు

మిగతా ప్రక్కపేజీలో . . .

24వ పేజీ తరువాయి . .. (11)

నీ గుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీ గంధమున్ గుంకుమం బక్షతలాజులున్ చంపకంబున్ తగన్ మల్లెలన్మొల్ల న్మంచి చేమంతులున్ తెల్లగన్నేరులన్ మంకెలన్ పొన్నలన్ పువ్వులు న్మంచి దుర్వంబులందెచ్చి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి పూజించి సాష్టాంగంబు జేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయలుం పొన్నంటి పండున్ మరిన్మంచివౌ ఇక్షుఖండంబులు, రేగుబండ్లప్పడాల్ వడల్ నేతిబూరెల్ మరీస్ గోధుమప్పంబులు, న్వడల్ పున్గులున్ గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుంజున్న బాలాజ్యమున్నాను బియ్యంబు చాప్రంబు బిలయ్యంబు వేల్ బంగరున్ బళ్లెమందుంచి నైవేద్య ముంబంచనీ రానంబుల్ నమస్కారముల్ జేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్యదైవంబుల్ ప్రార్ధనల్చేయుటల్ కాంచనం బొల్లకే యిన్మదాగోరు చందంబుగారే మహాదేవ యో భక్తమందారయో సుందరాకార యో భాగ్య గంభీర యో దేవ చూడామణి లోకరక్షకామణి బంధు చింతామణీ స్వామి నిన్నెంచ నేనెంత నీదాస దాసాదిదాసుండ శ్రీదొంత రాజన్వయుండ రామాభిధానుండ నన్నిప్డు చేపట్టి సుశ్రేయునింజేసి శ్రీమంతుగనూచి హృత్పద్మసింహాసనారూఢతన్నిల్పి కాపాడుటే కాదు నిన్గొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధి యున్విద్యయున్నాడియున్ బుత్ర పౌత్రాభివృద్ధిన్ దగన్గల్గగాజేసి పోషించుమంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా ఇవే వందనంబుల్ శ్రీ గణేశా నమస్తే ...నమస్తే...నమ:.

## విఘ్నేశ్వరుని మంగళహారతులు

**శ్రీ శంభుతనయునకు సిద్ధిగణనాధునకు వాసిగల దేవతా వంద్యునకును ఆ సరసవిద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లోక పూజ్యునకును -**

**జయ మంగళం నిత్య శుభమంగళం !**

నేరేడు మారేడు నెలవంక మామిడి దూర్వారచెంగల్వ ఉత్తరేణు వేరువేరుగా
దెచ్చి వేడ్కతో పూజింతు పర్వమున దేవ గణపతికి నెపుడు ॥ జయ ॥
సుచిరముగ భాద్రపద శుద్ధచవితి యందు పొసగ సజ్జనులచే పూజగొల్తు
శశి చూడరాదన్న జేకొంటినోక వ్రతము పర్వమున దేవగణపతికి నిపుడు
॥ జయ ॥
పానకము వడపప్పు పనస మామిడి పండ్లు దానిమ్మ ఖర్జూర ద్రాక్షపండ్లు
తేనెతో మాగిన తియ్యమామిడి పండ్లు మాకు బుద్ధినిచ్చు గణపతికినిపుడు
॥ జయ ॥
ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్ల మీదికి దండుపంపు
కమ్మనీ నెయ్యియు కడుముద్దపప్పును బొజ్జనిండుగ దినుచును పొరలుచును.
॥ జయ ॥
వెండి పళ్లెములోన వేవేల ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి
మెండుగను హారములు మెడనిండ వేసుకొని దండిగా నీకిత్తు ధవళారతి
॥ జయ ॥
పువ్వులను నినుగొల్తు పుష్పాల నినుగొల్తు గంధాల నినుగొల్తు కస్తూరినీ
ఎప్పుడూ నినుగొల్తు ఏకచిత్తమ్మున పర్వమున దేవగణపతికి నిపుడు।
। జయ ॥
ఏకదంతంబున ఎల్లగజవదనంబు బాగైన తొండంబు వలపు కడుపు జోకయిన
మూషికము పరకనెక్కాడుచు భవ్యుడగు దేవ గణపతికి నిపుడు
॥ జయ ॥
మంగళము మంగళము మార్తాండ తేజునకు మంగళము సర్వజ్ఞ వందితునకు
మంగళము ముల్లోక మహిత సంచారునకు మంగళము దేవ గణపతికి
నిపుడు ॥ జయ ॥
సిద్ధి విఘ్నేశ్వర ప్రసిద్ధిగా పూజింతు ఒనరంగ నిరువది యొక్క పత్రి
దానిమ్మ మరువమ్ము దర్భవిష్ణుక్రాంత యుమ్మెత్త దూర్వార యుత్తరేణి
॥ జయ ॥
కలువలు మారేడు గన్నేరు జిల్లేడు దేవకాంచన రేగు దేవదారు జాజి
బలురక్కసి జమ్మిదానపువ్వు గరిక మాచిపత్రి మంచి మొలక ॥ జయ॥
అగరు గంధాక్షత ధూప దీప నైవేద్య తాంబూల పుష్పోపహారములును
భాద్రపద శుద్ధ చవితిని కుడుములు నానుబాలు ॥ జయ ॥
ఉండ్రాళ్లు పప్పుపాయసము జున్ను తేనెయు భక్తిమీర కోరి పూజింతు
నిన్నెపుడు కోర్కెలలర ॥ జయ ॥
బంగారు చెంబుతో గంగోదకము దెచ్చి సంగతిగ శిశువునకు జలకమార్చి
మల్లెపువ్వుల దెచ్చి మురహరిని పూజింతు రంగైన నా ప్రాణలింగమునకు
॥ జయ ॥
పట్టు చీరలు మంచి పాడిపంటలు గల్గి ఘనముగా కనకములు కరులు
హరులు ఇష్ట సంపదలిచ్చి యేలిన స్వామికి పట్టభద్రుని దేవగణపతికి
నిపుడు । జయ ॥
ముక్కంటి తనయుడని ముదముతో నేనును చక్కనైన వస్తుసమితి గూర్చి
నిక్కముగ మనమును నీయందె నేనిల్పి ఎక్కుడగు పూజలాలింప జేతు
॥జయ॥
మల్లెలా మొల్లలా మంచి సంపెంగలా చల్లనైన గంధసారములను ఉ
ల్లమలరగ మంచి ఉత్తమపు పూజలు కొల్లలుగ నేజేతు కోరి విఘ్నేశ
॥జయ॥
దేవాదిదేవునకు దేవతారాధ్యునకు దేవేంద్రవంద్యునకు దేవునకు దేవతలు
మిముగొల్చి తెలిసి పూజింతురు. భవ్యుడగు దేవగణపతికి నిపుడు ॥జయ॥
చెంగల్వ చేమంతి చెలరేగి గన్నేరు తామరలు తంగేడు తరచుగాను
పుష్పజాతలు తెచ్చి పూజింతు నేనిపుడు బహుబుద్ధి గణపతికి బాగుగాను
॥జయ॥
మారేడు మామిడి మాదీఫలంబులు ఖర్జూర పనసలును కదళికములు
నేరేడు నెంవంది టెంకాయ తేనెయు చాలాగా నిచ్చెదరు చనువుతోడ
॥జయ॥
ఓ బొజ్జగణపతి ఓర్పుతో రక్షించి కాచి నన్నేలు మీ కరుణతోను
మాపాలగలవని మహిమీద నెల్లపుడు కొనియాడు చుందును కోర్కెదీర
జయమంగళం నిత్య శుభమంగళం ! ॥జయ॥

***ఉద్వాసనమ్*** :- **( ఈక్రింది మంత్రంతో గణపతి ప్రతిమ ఈశాన్య దిశగా మూడుసార్లు కదపవలెను)** యజ్ఞేన యజ్ఞమయజంత దేవా:। తాని ధర్మాణి ప్రధమాన్యాసన్ ॥ తేహనాకం మహిమానస్యచంతే । యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవా: ॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామిన్ యధాస్థానము ద్వాసయామి ॥

పూజా విధానం సంపూర్ణమ్. ***సర్వేజనా సుఖినోభవంతు*** ॥

**వినాయక వత్రకల్పపూజ సమాప్తం.**

**వాయన దానము** శ్లో ॥ గణేశ: ప్రతిగృహ్ణాతు గణేశో వైదదాతి చ

**గణేశ: తారకోభాభ్యాం గణేశాయ నమోనమ:**

( ఈ శ్లోకము వాయనమిచ్చువారు చెప్పవలెను )

**మంత్రము**– దేవస్యత్యాసవితు: ప్రసవేశ్వినోర్బాహుభ్యాం పూషో హస్తాభ్యామా దదా ! ( ఈ మంత్రము వాయనము పుచ్చుకొనువారు చెప్పవలెను )

**చంద్రదర్శన దోషశాంతి శ్లోకం:** వినాయక చతుర్థినాడు చంద్రుని చూడరాదు. పొరపాటున చూచినచో విష్ణుపురాణములోని ఈ క్రింది శ్లోకమును చదివినచో ఆ దోషము తొలగిపోవునని నిర్ణయ సింధువులో చెప్పబడినది.

శ్లో॥  సింహ: ప్రసేన మవధీత్ సింహోజాంబవతా హత:
సుకుమారక మారోదీ: తవ హ్యేషస్స్య:మంతక:

సమాప్తం

## పరమేశ్వరుడు శ్రావణమాసం గురించి స్వయంగా చెప్పినమాట:-

12మాసములలో నాకు అత్యంత ప్రీతిపాత్రమైనది శ్రావణము. దీనికి పేరు శ్రవణ నక్షత్రంతో కూడిన పూర్ణిమనాడు రావడంవల్ల మాత్రమే కాక,దీనియొక్క మహాత్మ్యం వినుటకు ఆనందకరమై యోగ్యమై అనేక సిద్ధులను ఇచ్చినది కావున ఈ పేరు వచ్చినది. శ్రావణ మాసంలో విధింపబడిన విధులల్లో ఏ ఒక్కటియైనా శ్రద్ధగా చేసినవాడు నాకు అత్యంత ప్రియులు.నాకు ఈ మాసం కంటే ప్రియమైనది మరియొకటి లేదు. ఈ మాసములో కోరికలతో పూజించిన వారి కోర్కెలను తీరుస్తాను.కోరికలు లేకుండా పూజించినవారికి మోక్షాన్ని ఇస్తాను. ఈ మాసంలో ఏ ఒక్క తిథి,వారం కూడా వ్రత ప్రాముఖ్యం లేకుండా లేవు. మహాభారతంలో అనుశాసనిక పర్వంలో ఈ మాసం గురించి చెప్తూ ఎవరైతే శ్రావణమాసంలో ఏక భుక్తం (ఒక్క పూట భోజనం) చేస్తూ ఇంద్రియ నిగ్రహంతో గడుపుతారో వారికి అన్ని తీర్థములయందు స్నానము చేసిన ఫలితమే గాక. వారి వంశాభివృద్ధి కూడా జరుగుతుంది. ఈనెలలో దైవ కార్యాలు స్వల్పంగా చేసినాసరే,అవి అనంత ఫలితాలను ఇస్తాయి.మాసమంతా వ్రతం చెయ్యదలచినవారు భూశయనం,బ్రహ్మచర్యం పాటిస్తూ,సత్యమునే పలకాలి. ఫలహారం లేదా హవిష్యాన్నము ఆకులలో మాత్రమే భుజించాలి. ఆకు కూరలు తినరాదు. ఈ మాసంలో చేసే నమస్కారములు,ప్రదక్షిణలు సాధారణ సమయాలలో చేసే వాటికన్నా వేలరెట్ల ఫలితాలను ఇస్తాయి.

***లక్ష్మీదేవి మన ఇంట కొలువై ఉండేందుకు:-*** **1.** మీ ఇంటి ముఖ ద్వారానికి ఒక మంచి రోజు బయట,లోపల లక్ష్మీదేవి ఫోటో వుంచండి.ఆ లక్ష్మీదేవి వెనుక రెండు ఏనుగుల బంగారపు కలశాలతో లక్ష్మీదేవికి అభిషేకం చేస్తూవుండాలి. అలా వుంచిన మీ ఆర్థిక పరమైన పనులలో ఆటంకములు వుండవు. **2.** లక్ష్మీదేవికి ఏడుశుక్రవారాలు ముత్తైదువులకు ఇంటి గృహిణి ద్వారా సౌభాగ్య సామాగ్రి (కుంకుమ,పసుపు,చందనం, తాంబూలం, వీలైతే ఎరుపురంగు జాకెట్టు గుడ్డ,దక్షిణ) కానుకగా ఇప్పించండి. అలాచేస్తే మీఇంటి గృహానికి మంచిని తప్పక లక్ష్మీదేవి చేకూర్చుతుంది. **3.** ప్రతినెలా వచ్చే అమావాస్యనాడు ఇంటినంతటిని శుభ్రపర్చండి. **4.** మీ ఇంటిలో వుండే దేవుని మందిరంలో ఒక మంచిరోజు ఒక కుంకుమ భరిణలో గోమతి చక్రం అనేది కుంకుమ భరణిలో వుంచి, మూత పెట్టి కదిలించకుండా దేవుని మందిరంలో ఉంచండి.దానికి పూజాదికార్యక్రమాలు ఏమిఈ చేయనవసరం లేదు.అలా చేస్తే మీ గృహంలో పరిష్కారం కాని సమస్యలు ఏమైనా వుంటే పరిష్కారం అవడానికి అవకాశం వున్నది.(గోమతి చక్రం,పూజ సామాగ్రి అమ్మే దుకాణంలో దొరుకును).గోమతి చక్రాలు మూడు తీస్కోండి. వాటిని పొడిచేసి ఒక మంచిరోజు ఇంటిముందర చల్లండి. మీ ఆర్థిక బాధలు తొలగిపోతాయి. **5.** సాయంత్రం,ఉదయం లైటు వేసిన తరువాత ఇల్లు చిమ్మరాదు. **6.** మూత లేకుండా డస్ట్‌బిన్ ఉండకూడదు.ఇంట్లో పగిలిన అద్దం ఉండకూడదు.

## శ్రావణమాసంలో ఆచరించాల్సిన విధులు ,ఫలితాలు:-

ప్రాతస్నానాలు చేసినవారు సంవత్సరమంతా ప్రాతస్నానాలు చేసిన ఫలాన్ని పొందుతారు.

***"మహాదేవ దయాసింధో శ్రావణేమాసీ ఉషస్యహం,***
***ప్రాత: స్నానం కరిష్యామి నిర్విఘ్నం కురు మే ప్రభో"***

అని సంకల్పించుకొని ప్రాత స్నానం చేయ్యవలెను.

మంత్ర పురశ్చరణకు చాలా యోగ్యమైనది.పురుషసూక్త పారాయణాదులు అధిక ఫలితాన్ని ఇస్తాయి.

ఈ ఒక్కమాసంలో నక్త వ్రతం చేసిన వారికి సంవత్సరమంతా నక్త వ్రతం చేసిన ఫలితం వస్తుంది.గృహస్థులకు సంధ్యాసమయం తర్వాత మొదటి నక్షత్రం కనిపించిన వెంటనే ఆహార స్వీకరణ నక్త వ్రతం అనబడుతుంది.యతులు,వైధవ్యం ప్రాప్తించిన స్త్రీలు సూర్యుడు వుండగనే నక్త భోజనం చేయవలెను.

**లక్షపత్రి పూజ:-** లక్ష బిల్వ దళములతో పూజించిన ఐశ్వర్యప్రాప్తి, శాంతి కోరువారు లక్ష దూర్వాదళములతో పూజింపవలెను. సమీపంగా పూలతో పూజించిన ఆయుష్షు లభించును.మల్లెలు, జాజిపూలతో పూజించిన విద్యాప్రాప్తి,తులసితో పూజించిన హరిహరులు ఇద్దరూ ప్రసన్నులవుతారు.(తులసితో విష్ణువుతు,శివునకు కూడా పూజింప వచ్చును).

దుస్వప్న దోషం పోవడానికి ధాన్యంతో పూజించవలెను.

బ్రహ్మచర్యవ్రతం ఆచరించిన వారికి వీర్యవృద్ధి జరగడమేగాక, ఓజస్సు,బలం,దేహధారుధ్యము కలుగుతాయి.

మౌనవ్రతాన్ని ఆచరించినవాడు మహావక్త కాగలడు.

భూశయనం చేసినవాడు కైలాశాన్ని చేరుకుంటాడు.

ఈ శనివారములు అశ్వత్థ వృక్షమునకు పూజ చేసిన ఆలింగమును చేసుకొనిన యెడల సర్వ సంపత్వృద్ధి కలుగుతుంది.శనివారం తప్ప అన్య దినములయందు అశ్వర్థ వృక్షమును స్పర్శించరాదు. సాధారణంగా వచ్చే శనివారములలో కెల్లా శ్రావణ మాస శనివారములలో చేసిన దానికి అత్యధిక ఫలితం ప్రాప్తిస్తుంది.

శ్రావణమాస శుద్ధ చవితినాడు **"దూర్వాగణపతి వ్రతం"** మరియు కృష్ణ చవితినాడు **"సంకష్ట హరచతుర్థీ వ్రతాన్ని"** ఆచరించాలి. గణపతి ప్రతిమ యందు కానీ, కలశం నందు కానీ ఆవాహన చేసి దూర్వాలతోనూ,ఎర్రని పువ్వులతోనూ,పంచపల్లవములతోనూ పూజించవలెను.వీలున్నచో బంగారముతో దూర్వా దళమును చేయించి సమర్పించవలెను.ఇది ఆచరించడం వలన దూర్వాదులు ఒక కాండము నుండి అల్లుకుంటూ ఎలా వర్ధృద్ధి చెందుతాయో అదే విధంగా వారి వంశము వృద్ధి చెంది సకల భోగభాగ్యాదులతో తులతూగుతారు.సంకష్ట హర చతుర్థి నాడు పూజించిన పిదప మహిమాన్వితమైన ఈ మంత్రమును శక్త్యానుసారం జపించాలి.

**"నమో హేరంబాయ మదమోదితాయ సంకష్టస్య నివారణాయ నమ:'**

**"అహంకారము అలంకారము కాకూడదు."**

## ఒంగోలులో వైభవంగా జరిగిన ప్రకాశంపంతులు 144 జయంతి వేడుకలు



శ్రీగాయత్రీ ఆధ్యాత్మిక సాంస్కృతిక మండలి ఒంగోలు వారి ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులుగారి 144వ జయంతి ఉత్సవములు సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘు అధ్యక్షులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు,కార్యదర్శి చీమలమర్రి వెంకట సుబ్బారావు, ఆంధ్రకేసరి వివాహ సమాచార కేంద్ర నిర్వాహకులు కొప్పోలు హనుమంత రావు,వ్యాపారవేత్త దేవతి శ్రీరాములులకు సన్మానం జరిగింది. ఈకార్యక్రమాన్ని మైనంపాటి సాయికుమార్ నిర్వహించారు.

బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే
"యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!

## వెంకటగిరిలో ఘనంగా గురుపూర్ణిమ ఉత్సవాలు



వెంకటగిరి: స్థానిక శంకరమఠంలో జులై 30,31వతేదీలలో (రెండు రోజులపాటు) గురుపౌర్ణిమ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలు అర్చక సమాఖ్య మరియు బ్రాహ్మణ సంఘం వారు సంయుక్తంగా వనం వెంకటశర్మ,వీరయ్యస్వామిల ఆధ్వర్యంలో అశేష భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహించారుగురువారం (30వతేది) శ్రీలక్ష్మీనృసింహస్వామి యాగం, సాయంత్రం లలితా మహిళా సమాజంవారు శ్రీమతి సురభి కనక పద్మావతమ్మ ఆధ్వర్యంలో లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామం,ఇతర స్తోత్రాలు,పాటలు మధురంగా గానం చేశారు. శుక్రవారం (31వతేది) శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులకు మహన్యాసపూర్వక సహస్రాభిషేకాలు, సాయంత్రం అనేక మంది భక్తుల సందోహంతో భాజాభజంత్రీలతో నామ సంకీర్తనలతో శ్రీశంకరాచార్యుల పల్లకీసేవ తిరువీధులలో వైభవంగా జరిగింది. -భాస్కర సూర్యనారాయణ.

## తెలంగాణ దేవాలయాల ఉద్యోగులకు పి.ఆర్.సి.

హైదరాబాద్: ఆలయ ఉద్యోగులకు ఇచ్చిన హామీ తెలంగాణా ముఖ్యమంత్రి కే.సి.ఆర్ నిలబెట్టుకున్నారు. దేవాలయాల ఉద్యోగులకు పి.ఆర్.సి.2015 వర్తింపచేసే ఫైలుపై ఇటీవల సంతకం చేశారు.రీజనల్ జాయింట్ కమీషనర్ (ఆర్.జె.సి),డిప్యూటి కమీషనర్(డి.సి),అసిస్టెంట్ కమీషనర్ హోదాలను ఆలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు పి.ఆర్.సి- 2015ను వర్తింపచేసేలా ఆదేశాలిచ్చారు.సి.యం సంతకం చేసిన గంట వ్యవధిలోనే రాష్ట్ర దేవాదాయ సైఎక్రటరీ శివశంకర్ జి.ఓలను జారీచేసిన ఆర్.జె.సి.డి.సి దేవాలయాల ఉద్యోగులకు పి.ఆర్.సి-2015 వర్తిస్తుందని ఉత్తర్వులిచ్చారు. 2010లో 9వ పి.ఆర్.సి తీసుకున్న రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పి.ఆర్.సి నిబంధనలన్నీ నోషనల్ మానిటర్ ప్రయోజనాలని ఆర్.జె.సి దేవాలయాల ఉద్యోగులకు వర్తిస్థాయని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆర్.జే.సి.హోదాగల యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం, వేములవాడ శ్రీరాజశస్త్వరస్వామి దేవస్థానం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాణంతో పాటు డిప్యూటీ కమీషనర్,అసిస్టెంట్ కమీషనర్ హోదాగల దేవాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పి.ఆర్.సి.-2015వర్తిస్తుంది.డిప్యూటీ కమీషనర్,అసిస్టెంట్ కమీషనర్ దేవాలయాల్లో దేవాదాయచట్టం-33,2007 సెక్షన్ 57ప్రకారం విధిగా పరిపాలన వ్యయం 30శాతం కన్నా మించకుండా వుండాలని నిబంధన విధించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులద్వారా ఉజ్జయినీ మహంకాళీ దేవాలయ,కొమ్మురవెల్లి మల్లన్న కొండగట్టు ఆంజనేయ దేవస్థానం వంటి దేవాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పి.ఆర్.సి వర్తిస్తుంది. ముఖ్యమంత్రి తమకు ఇచ్చిన మామీ నిలబెట్టుకున్నారని ఆర్.జె.సి.డి.జి దేవాలయాల్లో పనిచేస్తుపన్న ఉద్యోగులకు పి.ఆర్.సి.చక్కెర పొంగలి కానుగా ఇచ్చినందును కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని దేవాలయాల ఉద్యోగుల జే.ఏ.జి చైర్మన్ గజ్వేల్ రమేష్ పేర్న్నొన్నారు.పి.ఆర్.సి.ని వరంగా ఇచ్చిన సి.యం.కే.సి.ఆర్ ఇందుకు సహకరించిన దేవాదాయశాఖామంత్రి అలల్లో ఇంద్రకిరణ్‌రెడ్డి,టి.యన్.జి.ఓ నాయకులు దేవీప్రసాద్ కారం రవీంద్ర రెడ్డిని తమ ఆలయాలకు ఆహ్వానించి సన్మానం చేస్తామని ఆర్.జే.సి.అర్చక సమాఖ్య అధ్యక్షులు రంగాచార్య యాదాద్రి,ప్రధాన అర్చకుడు నల్లంతిగళ్ లక్ష్మీనరసింహాచార్య ఉపప్రధాన అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు పేర్నొన్నారు.

"గురువులను గౌరవించవలయును"



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

**34.స్త్రీలు గాజులు ఎందుకు ధరించాలి?**

బాలికలను, వివాహం అయిన స్త్రీలను లక్ష్మీస్వరూపంగా గౌరవించడం మన సంప్రదాయం. లక్ష్మీత్వంగల మంగళ ద్రవ్యాలుగా పసుపు, కుంకుమ, పూలు, గాజులు, సూచించారు. ఈ మంగళ ద్రవ్యాలను ధరించడం వలన లక్ష్మీప్రదానమైన చిహ్నాలు మరింత పెరుగుతాయి. అంతేగాక, లక్ష్మిని అంటే స్త్రీని కాపాడవలసిన బాధ్యతకూడా ఉందని స్త్రీకి రక్షణ కూడా కల్పించడం జరిగింది. అంతేగాక గాజులు ధరించడం ఆరోగ్యప్రదమైనది. అక్యుపంక్చర్ సుత్రాలు దీనిని సమర్ధిస్తున్నాయి. లలితా సహస్ర భాష్యం చదివితే ముక్కుపుడక, చెవుల దిద్దులు, బొట్టు వివరాలు తెలుస్తాయి.

**35.శైవులు, వైష్ణవులు అనే బ్రాహ్మన వర్గీకరణ సరి అయినదేనా?**

దేవీ భాగవతం మన ఈ సంశయాన్ని తీర్చగలదు. జన్మతోనే బ్రాహ్మణుడుగా తెలుపబడుతుంది. ఉపనయనంలో గాయత్రీ ఉపదేశం చేయబడుతుంది. వేశాస్త్ర విజ్ఞాన అర్జనకు అర్హత ప్రారంభం అవుతుంది. ఈ గాయత్రీ ఉపదేశంతోనే కొన్ని నియమాలు కూడా విధింపబడినవి. బ్రాహ్మణ, క్షత్రియ వైశ్యులకు ఉపనయనంతో గాయత్రీ దీక్ష ప్రారంభం అవుతుంది. ప్రతి బ్రాహ్మణునికి గాయత్రీ శాశ్వత దీక్ష అందుకే బ్రాహ్మణులు అందరూ శాక్తేయులు అని వర్ణించినది దేవీభాగవతం. అయితే శైవులు, వైష్ణవులు అనే వర్గీకరణం కేవలంమనం సృష్టించుకున్నదే. శివారాధన ప్రాముఖ్యం వలనవారు శైవులు. విష్ణు ఆరాధన ప్రాధాన్యత కలవారు వైష్ణవులు. సృష్టికి శివకేశవులు యిరువురూ ఒకటే. అంతేకాక శివ, కేశవులకు భేదం చూసినవారు నరక ప్రాప్తిని పొందుతారు అని పురాణములు తెలుపుచున్నవి. అంతేకాక బ్రాహ్మణులు అంతా శైవులు కారు, వైష్ణవులు కారు, "శాక్తేయులు" అని దేవీభాగవతం సూచిస్తున్నది. శైవులు శివకేశవ ఆరాధన చేయవసినదే. వైష్ణవులు కూడా శివకేశవ ఆరాధన చేయవలసినదే. శివకేశవ ఆరాధనల యందు భేదం చూపరాదనే పురాణాలు తెలుపుచున్నవి. యింకా విశేషములు కావలెను అనిన ఎడల శివపురాణం, విష్ణుపురాణం, దేవీభాగవతం చదవండి. మీకు మరిన్ని విశేషాలు తెలుస్తాయి. "బ్రాహ్మణోస్య ముఖమాసీత్" పురుషసూక్తం, బ్రాహ్మణుల సృష్టి పురుషోత్తముడిది. శైవం, వైష్ణవం సృష్టి మహర్షి సాంప్రదాయం అనుసరించి వచ్చినది.

**36.వానరులలో రాముడికంటే ముందు జన్మించిన వారెవరు? ఆంజనేయుడి తండ్రి ఎవరు?**

రామాయణం బాలకాండ 17వ సర్గ ఆధారంగా జాంబవంతుడు రామావతారం కంటే ముందుగానే జన్మించినట్లు తెలియుచున్నది. రామావతారం అయిన తదుపరి బ్రహ్మగారి ప్రేరణతో, వివిధ దేవతల అంశల ప్రభావంగా వాలి, సుగ్రీవ, నల, హనుమంత మొదలగు వారు పుట్టిరి. దీనిని బట్టి వానరులలో రాముల వారి కంటే ముందు జన్మించినది కేవలం జాంబవంతుడే.

ఆంజనాదేవి, కేసరి (వానర రాజు)ల యొక్క పుత్రుడు ఆంజనేయస్వామి, అంజనాదేవి సంతానం కోసం వేంకటాచలం (ప్రస్తుత తిరుపతి కొండ) మీద తపస్సు చేయగా శివుని ఆజ్ఞతో వాయువు శివతేజమున అంజనాదేవి గర్భమున ప్రవేశపెట్టెను. అందుకే ఆంజనేయస్వామి శివాంశ, వాయుపుత్రుడు, కేసరినందనుడుగా పిలువబడుతాడు.

**37.మీరు టీవి1, టీవి9లలో జ్యోతిషం ప్రోగ్రామ్స్ ఎందుకు మానేశారు?**

ప్రజలలో ఉన్న కోరిక అతిగా ఉన్నది. టీవి 1లో అదృష్టం ప్రోగ్రామ్ చేశాము. జాతకం ప్రశ్నలకు ఎమ్‌సెట్ పేపర్ మోడల్‌లో ఒక్క నిమషంలో జాతకానికి ఆన్సర్ చెప్పడం కుదిరే పనికాదు. ప్రజలు కోరుకుంటున్నారు. అది వారి అతి ధోరణి. కనీసం తొమ్మిది గ్రహాలు 12 భావాలు వాటిని గ్రహజం, రాశిజం, భావజం, గ్రహశిజం, గ్రహభావజం. యోగజం పరిశీలించాలి అంటే కనీసం ఒక జాతకానికి 10 నిమిషాల వ్యవధి కూడా లేకుండా చెప్పడం అనేది ప్రజలను మోసం చేసినట్టే అనిపించింది. అందుకే టివి 1 మానివేసాను. ప్రస్తుతం టీవిలలో ఈ ప్రోగ్రామ్ చేసేవారుఅ ద నిజమా కాదా అనేది వారి మనోభావాన్ని వారే ప్రశ్నించుకోవాలి.

**38.రాహుకాలమంటే ఏమిటి? ఇది అందరికి వర్తిస్తుందా? మరి ఇంతకాలంగా లేనిది, ఇటీవలే బాగా వాప్తిలోనికి ఎలా వచ్చింది?**

రాహుకాలం యమగండం, గుళిక, దుర్ముహూర్తం, వర్జ్యం వంటి కాలములు మహర్షుల చేత చెప్పబడినవి. 1980 వరకు ఆంధ్రాలో రాహుకాలం వాడకం లేదు. గుళిక యమగండ కాలములు ఎక్కువగా కేరళాలో వాడకం ఉన్నది. శ్రీలంక తమిళనాడు నుండి నెల్లూరు వరకు మాత్రమే రాహుకాలం వాడకం. 1980 నుండి క్యాలెండర్‌లలో రాహుకాలం ప్రచురణ ఎక్కువగా జరగడం రాహుకాలానికి ప్రాచుర్యానికి కారణం అయినది. ఆంధ్రాలో దుర్ముహూర్తమే ఎక్కువ వాడకం ఉన్నది. ముహూర్త, విషయాలు ముహూర్త గ్రంథాలు మీరు పరిశీలిస్తే ఏ వింశతి దోషాలలో వార జనిత దుర్ముహూర్తం అనేది మాత్రమే ఉన్నది. అందుకే సుముహూర్త విషయాలకు దుర్ముహూర్త పట్టింపు మాత్రమే ఉన్నది కాని రాహుకాల పట్టింపు లేదు. మనవారు ప్రత్యేకంగా విషయం తెచ్చి పెట్టుకున్నారు. రాహుకాలం శాస్త్రమే కానీ మన పూర్వులు వాడలేదు. ఇలా అన్నీ వాడాలి అంటే రోజూ వర్జ్య కాలమే అవుతుంది. అందుకే మనవారు రాహుకాలం, గుళిక, యమగండ కాలాలలో సుముహూర్తాలు వ్రాశారు. దానికి మన పాత పంచాంగాలే ఆధారంగా కనబడతాయి.

మిగతా వచ్చే సంచికలో . . .

# శ్రాద్ధమహిమ

-మూర్తి వెంకటరామశర్మ

**పి**తృదేవతల అనుగ్రహము అమోఘము. దాని మహిమ వర్ణింప శక్యము గాదు. మార్కండేయ పురాణము నందునూ, గరుడ పురాణమునందునూగల, శ్రాద్ధములందు, పఠించుచున్న సప్త ఋషి పుత్రుల కథ తెలుసుకొన తగియున్నది,

పూర్వయుగమునందు భరద్వాజ మహర్షి కుమారులు ఏడు గురు ఒక గురుకులమందు అధ్యయనము చేయుచూ ఒకరోజు గురువు గారి హోమధేనువును మేపుటకు అరణ్యమునకు వెళ్ళిరి. మధ్యాహ్న సమయమగు సరికి వారికి ఆరోజు పితృశ్రాద్ధము చేయవలసిన సంగతి జ్ఞప్తికి వచ్చి, మరల గ్రామమున కరిగి శ్రాద్ధము చేయుటకు అపరాహ్ణకాలము అతిక్రమించునని భయముతో, లేడి, కుందేలు మొదలగు జంతువులను పట్టి ఆమాంసముతో పితృదేవతలకు శ్రాద్ధము జరుపవలెనని వెదుకగా, అట్టి యోగ్యమైన జంతువు ఒక్కటియూకాన రాక చిట్టచివరకు గురువగారి హోమధేనువునే వధించి, ఆ మాంసం తో పితృశ్రాద్ధమును సమంత్రకముగా శ్రద్ధతో ఆచరించి సాయంత్రము నకు గురువు గారింటికి చేరిరి – (పూర్వయుగములందు శ్రాద్ధములలో మాంసవినియోగము నిషేధము కాదు – కలిగియుగమందు నిషేధమే)

హోమధేనువు లేకుండా వచ్చిన శిష్యులను ధేవువు ఏది? అని ప్రశ్నించిన గురువర్యునితో ఆవును పెద్దపులి భక్షించినది అని అబద్ధము చెప్పిరి. కాని వారు పశ్చాత్తాప హృదయముతో నుండుట గమనించిన ఆమహర్షి తన యోగ దృష్టితో జరిగిన విషయమును గుర్తించి తుచ్ఛులారా! నా ధేనువును వధించి గోహత్యాపాతకమును అర్జించుటయేగాక నాకు కల్లలు చెప్పినమీరు ఛండాలులగుదురు గాక! యని శపించెను. అప్పుడువారు గురుపాదములపై బడి తాము బుద్ధి పూర్వకముగా చేసిన తప్పుగాదనియూ పితృశ్రాద్ధము నతిక్రించకుం డుటకు ఈ రీతిగా చేసిసితిమని క్షమింపని వేడగా, మీరు పితృ దేవతలను ప్రార్థించుడు. వారు మీకు శాపాంతమునునుగ్రమించెదరు అని చెప్పగా వారు పితృదేవతలను ప్రార్థించిరి. **"పితరో సమస్యా:"** అనెడి వేద ప్రమాణముచే వారి పితరులు అనుగ్రమించి మీరు నాలుగు జన్మలలో గురుశాపమునుండి విముక్తులు కాగలరని శాపాంతమును తెలిపిరి.

*శ్లో౹౹ సప్తవ్యాధా ధశార్ణేషు మృగా: కాలాంజనే గిరౌ౹*
*చక్రవాకా శ్శరద్వీపే హంసాస్సరసి మానసే౹౹*
*శ్లో౹౹ యే స్మ జాతా: కురుక్షేత్రే బ్రాహ్మణా వేదసారగా:౹*
*ప్రస్థితా దీర్ఘ మధ్వానం యూయం తేభ్యోవసీదత౹౹*

మొదటి జన్మలో ఈ ఏడుగురు దశార్ణ దేశమున బోయవారై పుట్టినప్పటికీ పితృదేవతానుగ్రహమువలన పూర్వజన్మ జ్ఞానము కలిగి, మృగాదులను హింసిపక, శుష్కపర్ణ, ఫలాదులతో, భగవదారాదన ముతో జీవితము పరిపూర్తి చేసిరి. 2వ జన్మలో కాలాంజనగిరి యందు లేళ్ళుగా పుట్టి పూర్వజన్మ స్మృతితో తపస్సుతో జన్మపూర్తి గావించిరి. 3వ జన్మలో శరద్వీపమున చక్రవాక పక్షులై తపస్సుతో జన్మ పూర్తి చేసుకొనిరి. 4వ జన్మలో వీరు మానస సరోవరమందు హంస జన్మతో తపస్సు చేసుకొనుచుండగా ఆ ప్రాంత మహారాజు అంత: పుర కాంతలతో జల విహారార్థమై వచ్చి జలక్రీడలు సలుపు చుండగా ఈ ఏడుగురి సోదరులలో ఒకడు జీవితమనగా ఇట్టి భోగములతో సౌఖ్యములతో జీవించుట గదా! అని భోగవాంఛలను కోరుకొనగా ఇంకొక సోదరుడు నిజము పల్కితివి అని వంత పాడెను. అప్పుడు మిగిలిన ఐదుగురు సోదరులు మనము ఈ జన్మతో శాపాంతమును బొందుచుండగా మీకు ఇట్టి దుర్బుద్ధులేల పుట్టెను అని మందలించిరి. ఇక గురుశాపము అంతరించి ఈ ఏడుగురుకు మానవజన్మ కలిగెను. భోగభాగ్యముల నాశించిన సోదర ద్వయములో మొదటివాడు కురుక్షేత్ర మహారాజు పుత్రునిగాను వంత పాడిన సోదరుడు మంత్రికుమారునిగాను జన్మించి, పూర్వజన్మ జ్ఞాన హీనులైరి. మిగిలిన ఐదుగురు కురు క్షేత్రములో వేద పండితుడైన బ్రాహ్మణుని ఇంట జన్మించి ఉపన యనాది సంస్కారానంతరము తండ్రీ! మాకు అనుజ్ఞ ఇచ్చుడు మేము తపస్సుకై అరణ్యములను పోవుదము! అని అడుగగా వృద్ధులైన తల్లిదండ్రులు ఈ స్థితిలో ఉన్న మమ్ము వదలి మీరు వెళ్ళుట ధర్మము గాదు – మమ్ము మీరు కడతేర్చ వలసియున్నది. ఈ చిన్న వయస్సులో మీకు తపస్సు పాడిగాదు అని వారించగా, మేము శాపవసమున తపోబలమును కోల్పోయితిమి. అది మరల సంపాదించవలసి యున్నది. మీకు శేష జీవితమునకు ఎట్టి ఇబ్బం ది లేకుండా మేము ఉపాయము చెప్పెదము అటుల చేసిన మీకు సకల సౌకర్యములు కలుగగలవు అని వారిని సమ్మతింపచేసి

**శ్లో౹౹ సప్తవ్యాధా..... అవసీదత౹౹**

అనెడి శ్లోకములను పత్రముపై వ్రాసి ఈ పత్రమును రాజకుమారునకు చూపించుడు – వారు మీకు సకలోపచారములు కల్పింతురని చెప్పి, నమస్కరించి వారు అరణ్యములకేగిరి.

ఇక ఈ వృద్ధ బ్రాహ్మణుడు రాజసందర్శణము కష్టతర ము గదా! ఎటుల దర్శింతునోయని చింతాక్రాంతుడై రాజవీధిన వెళ్ళుచుండగా మంత్రి కుమార సహితుడైన యువరాజు రాజ వీధిలో రధారూఢుడై వెళ్ళుటగమనించి ఈ బ్రాహ్మణుడు రక్షింపు డు, రక్షింపుడని బిగ్గరగా కేకలిడెను. ఆశ్చర్యముతో యువరాజు ఆ బ్రాహ్మణుని పిలిచి ఏమిటని ప్రశ్నింప తన చేతి యందున్న తన పుత్రులిచ్చిన పత్రమును యువరాజుకివ్వగా అప్పుడు యువ రాజుకు, మంత్రికుమారునికి పూర్వజన్మస్మృతి కలిగినది. ఆ పత్రమునందున్న విషయము, మేమైదుగురము కురుక్షేత్రములో బ్రాహ్మణుని ఇంట జన్మించి తపోనిమిత్తముఅరణ్యముల కేగుచుం టిమి. మీరు గూడా మాతో వచ్చి కలవ వలసినది. అని వెంటనే రాజు, మంత్రికుమారులు ఆరధమునందే బ్రాహ్మణుని ఎక్కించు కొని అంత:పురమునకు వచ్చి రాజ్యభారమును సోదరుల కప్పగించి ఈబ్రాహ్మణ దంపతులను సకల సౌఖ్యములతో ఆదరిం పుడని ఆజ్ఞాపిం వల్కల ధారులై వారిరువురూ అరణ్యములకేగి సోదరులతో కలసి బ్రహ్మజ్ఞానులైరి. కావున పితృదేవతా

మిగతా ప్రక్కపేజీలో . . .

"పరాక్రమ వంతుడి కంటె అదృష్ట వంతుడు మిన్న"

29వ పేజీ తరువాయి . . ..

అనుగ్రహము అసామాన్యమని తెలియుచున్నది.

**శ్రాద్ధవిహితములు – త్యాగములు – ధర్మములు:**శుచిత్వము గలిగిన, మంత్రవేత్తలైన యోగ్యులైన బ్రాహ్మణులను ఆబ్దికాదులయందు భోక్తలుగా నియంత్రింపవలెను మేనల్లుళ్ళు, భావమరుదులు ఇటువంటి యోని సంబంధీకులుగానీ మంత్ర సంబం ధీకులుగానీ, (శిష్యులు) భోక్తలకు పనికిరారు. మరియు సగోత్రీకులను కూడా భోక్తగా నియమిం చరాదు. అభావ పక్షములో విశ్వేదేవస్థాన మందు నియమింప వచ్చును. నిత్య శ్రాద్ధమందునూ, గయా శ్రాద్ధ మందునూ,సోదకుంభ శ్రాద్ధములం దునూ, సగోత్రుని నియమించ వచ్చునని బృహస్పతి వాక్యము. భార్య రజస్వల అయిన కాలములోనూ, ఆరవ మాసమునిండిన గర్భవతి భర్తయూ, శ్రాద్ధ భోకతలుగా ఉండుటకు అర్హులుగారు. సాధారణముగా బ్రాహ్మణ శోధన చేయకూడదు. విశేష ధర్మమేమనగా పితృకర్మలందు బ్రాహ్మణులను పరీశీలించి, యోగ్యులనే నియమించుకొన వలెను. తీర్థ క్షేత్రముల యందు చేయు శ్రాద్ధములందు తీర్థవాసులను నియమిం చవలెను. వారిని శోధించ నక్కర లేదని స్కాందపురాణవచనము. భోక్తలను నియత్రించు నప్పుడుబ్రాహ్మణున కుడిపాదమును స్పృశించి నియంత్రించవలెను. క్షత్రియులు ఎడమపాదమును స్పృశించియూ, వైశ్యులు, రెండుపాద ములు పట్టుకొనియూ, శూద్రులు ప్రార్థనపూర్వకముగాను, బ్రాహ్మణులను నియంత్రించుకోవలెను. విశ్వేదేవులు లేకుండా శ్రాద్ధము జరిపినచో, పిశాచ,రాక్షస, యక్ష,భూతములూ శ్రాద్ధమును నష్టపరుచుదురు. కావుననే విశ్వేదేవతలను పూజించుట శ్రాద్ధములందు విధించబడినది.

**కర్తృ నియమములు:**శ్రాద్ధకర్త తద్దినము రోజుననూ, పూర్వాపర దినములం దునూ పరాన్నమును స్వీకరింపరాదు. స్వీరించినచో పితృ ఘూతకుడగు ను. శ్రాద్ధదినమున కర్త, దంత ధావనము, (కాష్టాదులతో) తాంబూల చర్వణము, క్షౌరము, అభ్యంగనము, స్త్రీ సాంగత్యము, ఔషదసేవనము, అల్పాహారము చేయుట పరాన్నము, అని ఈ ఎనిమిది పనులు చేయరాదు. శ్రాద్ధ దినమున ఘంటానాదము చేయుట, రుద్రాక్ష ధారణ పనికిరాదు, మరియు కర్తగానీ. భోక్తగాని, ఒక్క వస్త్రముతో ఉండరాదు. విడిగా విధిగా ఉత్తరీయమును ధరించవలెను. మరియూ శ్రాద్ధమునకు ముందుగా,దానములు చేయుట,అధ్యయమును చేయుట విశేష దేవతారాధనలు, జపములు, హోమములు వ్రతాను ష్టానములు, భిక్షువులకు ఆహారమిచ్చుట మొదలగునవి పనికిరావు. మరియూ, మరణవార్త విన్ననూ, పుత్రజననమైనప్పుడు సంక్రమణ ముల యందు నూ, శ్రాద్ధ దినములదదునూ, పర్వదినములందునూ (గ్రహణాదులు) చండాల, అశౌచముగల వారిని స్పృశించిననూ, వేడినీటి స్నానము చేయరాదు. చన్నీటి స్నానము చేయవలెను. తెలిసియూ, అనారోగ్యాది నిమిత్తములు లేకుండానూ వేడినీటి స్నానము చేసినచో గోహత్యా పాతకములు కలుగునని స్మృతి వచనము. గోధుమ, పెసర, మినుము, నూనె, నెయ్యి మొదలైన పదార్థహులు లేకుండా ఆబ్దికము పెట్టిననూ నిరర్థకమేయగును. కావున ఆవస్తువులను ఆబ్దికము నందు విశేషముగా ఉపయోగించవలెను. తలిదండ్రులకు జీవించి ఉం డగా ఇష్టమైన యోగ్యపదార్థములను శ్రాద్ధముల యందు ప్రయత్న పూర్వకములగా ఉపయోగించవలెను.

**భోక్తృధర్మములు:**శ్రాద్ధము నందు నియంత్రుడైన భోక్త, కర్తయూ, స్త్రీసంగము చేయరాదు. ఆ నియమమును ఉల్లంఘించినచో పితృ దేవతలు ఆరు మాసములు రేత భోజనము చేయవలసి వచ్చును. ఒక శ్రాద్ధమునందు నియంత్రుడైన భోక్త ఆశ్రాద్ధమునకు గాక, వేరొక చోటకి భోజనమునకు వెళ్ళినచో అట్టి భోక్త నూరు నరకములనుభవించి,చండాల జన్మనొందగలడు.శ్రాద్ధభోక్త, మరల భోజనము చేయుట అరణ్య సంచారము, బరువులెత్తుట. వేదధ్యయము చేయుట, రతిక్రియ సల్పుట, సంధ్యావందనములో దశాధికముగా గాయత్రీ జపము, వేరొక చోట ప్రతిగ్రహణము, హోమములు చేయుట (ఔపాసన) పనికిరాదు–

ప్రత్యాబ్దిక భోక్త ఒక రోజులో పవిత్రుడగును.

మాసికములయందు ఆరు రోజులు పవిత్రుడగును.

ఉనషాణ్మాసిక, సంపిండీకరణ, ఏకోద్దిష్ట శ్రాద్ధ భోక్త 1 సంవత్సర మునకు శుద్ధుడగును.

శ్రాద్ధ పాకమున వంకాయ, సొరకాయ, గోంగూర, మునగతోపాటు టామోటా, క్యాబేజీ, కేలిఫ్లవర్, బీట్‌రూట్, కేరట్, ఆలుగడ్డ, వంటి ఆధునిక కూరగాయలూ వర్జనీయములే.

ప్రత్యాబ్దికమున భూరి భోజనము పెట్టవలనని శాస్త్రవచనము. అనగా శ్రాద్ధ పాకముగాక వేరే వంట చేయించి శ్రాద్ధము అయిన పిమ్మట భోజనము పెట్టించవలెను. – శ్రాద్ధపాకము (పితృ శేషము) జ్ఞాతులు, బంధువులకే పరిమితము, స్నేహితుని ఇంటనూ, గురువుగారి ఇంటనూ, మేనమామ ఇంటియందును, సోదరి మామ గారి ఇంటభోజనము చేసిననూ పరాన్నము గాదని పెద్దల వచనము.

**శ్రాద్ధధర్మములు:**ఈ కలియుగమున శాస్త్రీయముగా కర్మలను ఆచరించుట బహుదుర్లభముగా ఉన్నది. ప్రత్యాబ్దికము పెట్టుటకు (వంట చేసిపెట్టుటకు) వసతి కుదరకపోతే అమశ్రాద్ధము, అనగా బియ్యం,పచ్చికూరలు,పప్పుదినుసులు మొదలగు వస్తువులను ఇచ్చి శ్రాద్ధము జరుపుట యుక్తము – వస్తువులు లభించని సందర్భములోనే హిరణ్య శ్రాద్ధము (బంగారము గాని, డబ్బుగాని, శ్రాద్ధము జరుపుట) చేయవలెను. సదుపాయములన్ని ఉండి చేయుట అశక్తుడగుచో సంకల్పవిధిగా భోజనము పెట్టి చేయునది సంకల్ప శ్రాద్ధమన బడును. ఏ వసతీ కుదరని పక్షములోనే తిలతర్పణగా వించి పితృదేవతలను తృప్తులను చేయవలెను. ఆ తిలలు సంపాదించుటకు గూడా అశక్తుడై (దరిద్రుడైనచో) ఊరి వెలుపలకు వెళ్ళి చేతులు పైకి చాచి ఓ పితృదేవతలారా! నేను దారిద్ర్యపీడితు డనై ఆహారము లేక శుష్కించుచున్నాను. నాకన్నీటిని మీరు స్వీకరించి తృప్తులగుదురుగాకయని రోధించ వలెను. పైవేవీ ఆచరించక శ్రాద్ధ త్యాగము చేసినవాడు జీవనీయుడుగాదని స్కాంధపురణాము చెప్పుచున్నది. **శ్లో॥ ధనవంత మదాతారం, దరిద్రవమత పస్వినమ్।**

**ద్వావంభసి నివేష్టన్యౌ, కంఠే బధ్వా దృఢాంశిలాం॥**

ధనవంతుడై ధర్మ కర్మాచరణ చేయకున్న, దరిద్రుడై తపో, జప భగవన్నామస్మరణ రహితుడైననూ, కర్మ, భ్రష్టులను మెడలో బండరాయి గట్టి నీటిలో పడవేయ వలెనని భావము

(సమాప్తం)



మిగతా 31వ పేజీలో . . .

## ఒంగోలు బ్రాహ్మణ సంఘం ద్వారా విద్యార్థులకు రూ.75వేల స్కాలర్‌షిప్‌ల పంపిణి

ఒంగోలు: జులై 26వతేదీన ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితివారు ఆలూరి కమ్యూనిటీహాలులో బీద బ్రాహ్మణుల విద్యార్థినీ విద్యార్థులకు ఉపకార వేతనాలుగా రూ.75వేలను పంపిణీచేశారు. ఇంటర్మీడియట్ ఆపై తరగతులు చదువుతున్న అభ్యర్థులకు వారి విద్యను బట్టి ఉపకారవేతనాలు అందజేయబడింది. ఈ సమావేశానికి బొల్లాపల్లి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి రాంబాబు,కోశాధికారి కస్తూరి రామకృష్ణమూర్తి,సభ్యులు ఏ.శివ యం.వి.యస్.శర్మ,యం.వి.శేషయ్య,యం.సాయికుమార్‌సిహెచ్.హరి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.వియల్.సుబ్రహ్మణ్యం సభానిర్వహణ చేయగా,విశిష్ట అతిధులు డా॥బి.జవహర్, రామారావు ఉపకార వేతనాలు వారిచేతులు మీదుగా పంపిణీ చేశారు. –చీమలమర్రి వెంకట సుబ్బారావు.

### నెల్లూరులో ఘనంగా జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినోత్సవం



నెల్లూరు: ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య మాజీ అధ్యక్షులు వెల్లంచేటి చంద్రమౌళి ఆధ్వర్యంలో నెల్లూరు నడిబొడ్డున గల ప్రకాశం పంతులు కాంశ్యవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యం.యల్.సి. చంద్రమోహన్‌రెడ్డి,కార్పొరేటర్ భువనేశ్వరి ప్రసాద్ జిల్లా కార్యదర్శి యం.సుబ్రహ్మణ్య సూరి,భాస్కర్,శ్రీహరిరావు,శిరోమణిశర్మ,డి.టి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..........................................................

ఊరు:..........................................................

మీప్రశ్న:......................................................

..................................................................

..................................................................

పంపినవారి సంతకము.

వార్తలు

## నల్గొండలో జరిగిన రాష్ట్ర అర్చక సంఘం సమావేశం

తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం కార్యవర్గ సమావేశం ఆగష్టు 12వ తేదీన నల్గొండలో జరిగింది. జిల్లా అధ్యక్షులు వాసుదేవశర్మ అధ్యక్షత వహించారు. ఈ సభలో ఉద్యోగ ఐ.కా.స చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ హాజరై అర్చక,ఉద్యోగుల సమస్యల పట్ల స్పంధించి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు గంగు భానుమూర్తి శర్మ ప్రసంగిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్చకుల,ఉద్యోగుల సమస్యలపట్ల తెలంగాణ ప్రభుత్వం తొందరగా స్పందించాలని కోరారు. పి.ఆర్.సి.ప్రకటన,గృహ నిర్మాణం,ఆరోగ్యభీమా,వాహన,వివాహ రుణాలు రాష్ట్రంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని,గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరావును దేవాదాయశాఖమంత్రి ఇంద్రకిరణ్‌రెడ్డిలను తమ డిమాండ్ల పట్ల తగు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని వారు కోరారు. ఉద్యోగ రంగారెడ్డి,నల్గొండ జిల్లాల ఐ.కా.స.రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి రామలింగేశ్వర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

### ధన్వంతరి పౌండేషన్ వారి విస్తృత వాణిజ్య కార్యకలాపాలు

ధన్వంతరి పౌండేషన్‌వారు వారి వ్యాపార వాణిజ్యలావాదేవీలు విస్తృతం చేసుకొనేందుకు ప్రతిమండల స్థాయిలో తాత్కాలికంగా ఒకరిని నియమించుకొని ధన్వంతరి పౌండేషన్ వార్షిక సభ్యత్వం క్రింత రూ.20 వసూలు చేసుకొని,వారి డేటాను తీసుకోవడం జరుగుతుంది. ఆయామండలాల్లో బ్రాహ్మణుల డేటా జనాభా మరియు పెళ్లికావలసినవారి జాబితాను తయారు చేయాలి. ధన్వంతరి ఉత్పత్తులైన రామ్‌బామ్,గోధుమగడ్డితో తయారు చేసిన పౌడర్‌ను విక్రయించడం,ధన్వంతరి పౌండేషన్ వారి జీవిత సభ్యత్వం కొరకు రూ.1500/- వసూలు చేయడం,అలాగే ఈసంస్థ ముద్రించే ధన్వంతరివాణి మాసపత్రిక జీవితచందా రూ.2000/- వార్షిక చందా రూ.200/- వసూలు చేయాలి,అంతేగాక ప్రతి ఇంట్లో విద్యార్థులు వారు చదివేతరగతుల వివరాలు సేకరించాలి అంతే కాదు ధన్వంతరి వారి ఇళ్ళస్థల ప్లాట్లు అమ్మాలి. దీనికి నెలకు రూ.4వేలు జీతం ఇస్తున్నారు. ఇవన్నీ వారు బ్రాహ్మణులకు చేసే సేవలుగా అభివర్ణిస్తున్నారు.

### మార్కాపురంలో రూ.20/ కట్టు –స్కాలర్‌షిప్ పట్టు !

మార్కాపురం పట్టణంలో ఇటీవల ధన్వంతరి పౌండేషన్‌వారు విస్తృతంగా తిరిగారు. రూ.20/- సభ్యత్వం కట్టండి. మీ పిల్లల చదువుకు స్కాలర్ షిప్‌కు ఇంటర్‌నెట్‌లో దరకాస్తుచేసుకోండి స్కాలర్ షిప్ ఇస్తామని ప్రచారం చేశారు. మార్కాపురం పట్టణంలో వెయ్యి మందికి పైగా రూ.20/- వార్షి సభ్యత్వాలను వసూలు చేశారు. ఏమేరకు స్కాలర్‌షిప్‌లు ఇస్తారో వేచిచూడాలి.

“అష్టకష్టాలకు మూలం అజ్ఞానమే”

# బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ద్వారా బ్రాహ్మణ నిరుద్యోగులకు "ద్రోణాచార్య" పథకం

## విద్యా,ఉద్యోగ సమాచారం

బాహ్మణ నిరుద్యోగ యువకులకు ప్రావీణ్యం సంపాదించేందుకు శిక్షణాతరగతులు నిర్వహించేందుకు "ద్రోణాచార్య" పథకం ప్రవేశపెట్టనున్నట్లు కార్పొరేషన్ యం.నడి వెంకట్ వెల్లడించారు. తొలుతగా సెప్టెంబరు 1వ తేదీ నుండి విజయవాడలో బ్యాంకు పి.ఓలకు శిక్షణ యివ్వనున్నట్లు ఆయన చెప్పారు.త్వరలో సివిల్ సర్వీసెస్‌కు కూడా శిక్షణా తరుగతులు ఏర్పాటు చేయగలమని వెంకట్ అన్నారు.ఈ పథకానికి ఈ ఏడాది రూ.15కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకు ఉద్యోగుల నోటిఫికేషన్లు ఏవీ జారీ చేయబడలేదు. గతంలో జరిపిన డియస్.సి.పోస్టులకు రాతపరీక్ష పూర్తిచేసి రెండు నెలలైనా ఇప్పటివరకు దాని రిజల్ట్సు విడుదల చేయలేదు. తప్పుల తడకతో డి.యస్.సి పరీక్షాపేపరు తయారు చేసారు. దీనిపై తర్జ భర్జన జరుగుతూ కాలయాపన జరుగుతన్నది. త్వరలో పంచాయితీ సెక్రటరీ మరియు పోలీసు ఎకానిస్టేబుల్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్స్ పడతాయని కోచింగ్ సెంటర్లవారు మభ్యపెడుతండడంతో నిరుద్యోగులు ఎక్కువగా ఈ నోటిఫికేషన్లకోసం ఆద్రుతతో ఎదురు చూస్తున్నారు.కాగా ఇక తెలంగాణాలో . ..

తెలంగాణాలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ జారీ కావడంతో తెలంగాణా కొత్త రాష్ట్రాలతో సర్కారీ కొలు8వుల జాతర ప్రారంభమయ్యింది. తెలంగాణా ప్రభుత్వం 15,522 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన 20రోజులు వ్యవధిలోనే తెలంగాణ్యా స్టేట్ పబ్లిక్ కమీషన్ ఏ.ఇ.ఇ పోస్టులు నోటిఫికేషన్ జారీచేయడం విశేషం. ఆమోదం తెలిపిన 15,522 పోస్టులలో టి.యస్.పి,యస్.సి భర్తీ చేయాల్సి ఖాళీలు 3,783 వుండగా తెలంగాణా స్టేట్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 9,058పోస్టుల భర్తీకి రానున్నట్లు తెలిసింది. చివరగా 2,681 అసిస్టెంట్ ఇంజిన్ సబ్ ఇంజనీర్ పోస్టులు టి.యస్. జె.యన్.కో,టియస్.ట్రాన్స్‌కో,టి.యస్. టి.డి.పి.యల్,టి.యస్.యస్.పి.డి యల్ నుంచి నోటిఫికేషన్లు వెలువడాల్సి వుంది. ఆయా ఉద్యోగాలకు సంబంధించి ప్రీనోటిఫికేషన్ ఏర్పాట్లు సంస్థాగతంగా పూర్తికాగానే ఆయా నియామక సంస్థలు వరుసబెట్టి వేటికి అవ్వే విడి విడిగా కొత్త నోటిఫికేషన్లు అభ్యర్థుల ముందుకి తీసుక రానున్నాయి.అయితే ఎక్కువ సమయం తీసుకోకుండానే 15,522పోస్టులకు ఒకటి,రెండునెలల్లో ఆయా నియమానికి సంస్థలు నోటిఫికేషన్లు ప్రకటించేందుకు భారీ ఎత్తున కసరత్తు చేస్తున్నాయి.

సాయిసన్నిధి
బాబా ఆత్మీయుల మాసపత్రిక
విడిప్రతి రు.15/- వార్షికచందా రు.200/-

**కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్లు:-**

బ్యాంకు ఉద్యోగాలు

సెప్టెంబర్ 5వతేదీ నుంచి 27వతేదీ వరకు ఐ.బి.పి.యస్. సి.డబ్ల్యు.ఇ - ఆర్.ఆర్.బి -4 ఎగ్జామ్

అక్టోబరు 3వతేదీ నుంచి 11వతేదీ వరకు ఐ.బి.పి.యస్. సి.డబ్ల్యు.పి.-ఓ.యం.టి-5 మెయిన్ ఎగ్జామ్

అక్టోబరు 31వతేదీ ఐ.బి.పి.యస్ సి.డబ్ల్యు.ఇ.-స్పెషలిస్ట్ ఆఫీసర్స్-5 ఎగ్జామ్

సెప్టెంబరు 10 తెలంగాణా స్టేట్‌కో - ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు లిమిటెడ్- సాఫ్ట్ అసిస్టెంట్

సెప్టెంబరు 8వతేది తెలంగాణా స్టేట్‌కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ -మేనేజర్(స్కేల్-1)

సెప్టెంబరు 4వతేది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా -క్రెడిట్,సెక్యూయరిటీ ఆఫీసర్స్,(యం.యం.జి)స్కేల్-2

***యు.పి.యస్.సి. పరీక్షలు:-***

27 సెప్టెంబర్ - యన్.డి.ఏ యన్.ఏ ఎగ్జామ్ (2)-2015

యస్.యస్.సి పరీక్షలు:-

సెప్టెంబరు 6వతేదీ స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి డి-ఎగ్జామ్-2015

సెప్టెంబరు 27 జూనియర్ హిందీ (ట్రాన్స్‌లేటర్ ఇన్ సబార్డినేట్ ఆఫీస్ ఎగ్జామ్)- 2015.

అక్టోబరు 4వతేదీ యస్.యస్.సి-కానిస్టేబుల్ (జి.డి) ఎగ్జామ్.

ఆర్.ఆర్.బి.

సెప్టెంబర్ 7వతేది -డి.యం.ఆర్.సి.యల్-జి.యం/ఎలక్ట్రికల్2015

సెప్టెంబరు 3వతేదీ ఆర్. ఆర్.బి.సికింద్రాబాద్ యస్.యస్. ఇ,సి.డియం.యస్ జే.ఇ డి.యం.యస్,సి.యం.ఏ-4,జే.ఇ.(ఐ.టి) నెం 01/2015.

సెప్టెంబరు 5వతేది సీనియర్ సెక్షన్ ఇంజనీర్ అండ్ చీఫ్ డిపార్టుమెంట్ మెటీరియల్,సూపరిండెంట్ నెం.01/2015.

గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!


బ్రాహ్మణులచే నిర్వహించబడుతున్న
A to Z కన్సల్‌టెన్సీ

వివాహాది శుభకార్యాలకు కళ్యాణమండప
వసతి,రూములు,భజంత్రీలు,పురోహితడు,లైటింగ్‌తో
ఏర్పాటు చేయబడును.
'బ్రాహ్మణ కేటరింగ్ మాప్రత్యేకత
ఆర్గనైజర్: శ్రీమతి వసుంధర,
W/o వి.యస్.గిరిబాబు,ద్వారకాతిరుమల,
పశ్చిమగోదావరిజిల్లా,సెల్:9177123988,9391372225.

# శుక్రాచార్యులు,కచుడు-ఆదర్శగురుశిష్యులు

మహాభారతంలోని కథ




చిన్నారుల పేజి



ఇది క్షీరసాగర మంథనమునకు పూర్వం జరిగిన కథ. దేవదానవులకు అమృతకలశం అప్పటికింకా లభించలేదు. దేవదానవ యుద్ధాలు అతి భీకరముగా జరిగేవిజ. ఇరు పక్షాల ఎందరో సైనికులు అసువు బాసేవారు. ఇలా ఉండగా రాక్షసుల గురువైన శుక్రాచార్యుడు తీవ్ర తపస్సు చేసి మృతసంజీవనీ విద్యను సంపాదించాడు. ఇంకేమున్నది? యుద్ధములలో చచ్చి రాక్షసులనుసంజీవనీ విద్య ద్వారా బ్రతికించేవాడు శుక్రుడు. వాళ్ళు మళ్ళీ దేవతలపై పడి పోరు సాగించేవారు. దేవతలు ఎంత బలవంతులైనా ఇలా జరిగేసరికి వారి శక్తి క్షీణించసాగినది. మంచికి అపజయం కలుగుట చూడలేని దేవతాగురువు బృహస్పతుల వారు తన కుమారుడైన కచుని పిలిచి శుక్రుని శిష్యుడవై మృతసంజీవని అభ్యసించి రమ్మని ఆదేశించారు.

పాపభీతి లేని రాక్షసులతో వ్యవహారము తన కుమారుని ప్రాణాలకే అపాయమని తెలిసి కూడా ధర్మస్థాపనార్థం తన కుమారుని ఆ అసాధ్యకార్యము నిర్వర్తించుకొని రమ్మని పంపినాడు బృహస్పతి. పిత్రాజ్ఞాపాలకుడైన కచుడు వెంటనే బయలుదేరి శుక్రాచార్యుని వద్దకు వెళ్ళి సాష్టాంగ ప్రనామము చేసి “గురుభ్యోనమ: స్వామీ నేను అంగీరస గోత్రజాతకుడను. దేవగురువులైన బృహస్పతులవారి తనయుడను. నన్ను కచుడని పిలుస్తారు. విద్యార్థినై మీ వద్దకు వచ్చాను” అని ప్రార్థించాడు. కచుని వినయానికి సంతోసించి శుక్రుడు “నాయనా! వినయవిధేయతలే విద్యార్జనకు ప్రథమ సోపానాలు. నీవంటి అర్హుడిని శిష్యునిగా స్వీకరించుట నాకు ఆనందదాయకము” అని ఆశీర్వదించి తన శిష్య బృందములో చేర్చుకొన్నాడు.

కచుడు రోజూ సూర్యోదయాత్పూర్వమే లేచి కాలకృత్యాలు తీర్చుకుని సలిలోదకాలతో స్నానాది క్రియలు నిర్వహించి సంధ్యావందనాది ఆహ్నికాలు యథావిధిగా చేసేవాడు. తీవ్రమైన బ్రహ్మచర్య నిష్ఠను అవలంభిస్తూ ఎంతో ప్రీతితో గురుశుశ్రూష చేసేవాడు. భక్తి ఏకాగ్రతలతో వేదశాస్త్రాలు అభ్యసించేవాడు.

శుక్రాచార్యునికి యవ్వన త్రిలోకసౌందర్యవతి దేవయాని అను పేరుగల కుమార్తె ఉండేది. ఆమె సౌందర్యం అద్వితీయం. పైగా కచునిపై మనసుపడింది. కానీ కఠోర బ్రహ్మచర్య వ్రతుడైన కచుడు ఆమెను సరిగా చూడనుకూడా లేదు. కచుడు గురుపుత్రి అయిన దేవయానిని సోదరిగా భావించేవాడు. కచుని వినయం సంస్కారం విద్యలపైనున్న కుతూహలం అతనిని శుక్రునికి ఎంతో ప్రియునిగా చేసినాయి.

కచుని మంచితనం చూచి అసూయతో మిగతా రాక్షస శిష్యులందరూ సమావేశమై ఇలా అనుకొన్నారు, “వీడు మన శత్రువల పక్షము. వీడికి మృతసంజీవనీ విద్య లభిస్తే అదగి మనకు అపకారము. కనుక వీడిని చంపిపారేద్దాము” శుక్రుని గోవులను కాచి అడవి నుండి ఇంటికి తిరిగివస్తున్న కచుని నిర్దాక్షిన్యంగా చంపేశారు. ఆ రక్కసులు. కచుడు రావటం ఆలస్యమైనదని చింతించి దేవయాని తండ్రితో “నాన్నా! ఎంతో అవసరం వచ్చినా కనీసం సాయంకాలం సంధ్యావందన సమయానికైనా ఆశ్రమానికి తిరిగి వచ్చేవాడు కచుడు. కానీ ఇవాళ ఇంత ప్రొద్దెక్కినా ఇంత వరకూ రాలేదు. దయచేసి మీ దివ్య దృష్టితో కచుని జాడ తెలుసుకోండి” అని ప్రార్థించింది. శుక్రుడు దివ్య దృషట్టతో జరిగినది తెలుసుకున్నాడు. వెంటనే తన మృత సంజీవనీ విద్యతో కచుని బ్రతికించాడు.

ఈర్ష్యాగ్నిచే జ్వలించబడుతున్న రాక్షసులకు ఈ విషయం తెలిసినది. మరునాడు మళ్ళీ కచుని సంహరించి దేహాన్ని కాల్చి బూడిద చేసి దాన్ని మదిరలో కలిపి వినయంగా శుక్రుని ఇచ్చారు. శుక్రుడు ఆ మదిరను పానము చేశాడు. కచుడు ఎంతకీ రాకపోయేసరికి దేవయాని మళ్ళీ తండ్రితో మొరపెట్టుకున్నది. శుక్రుడు దివ్యదృష్టితో జరిగినది తెలుసుకుని ఎంతో బాధపడి “ఈ రాక్షసులు చాలా కిరాతకులు. తెలియకుండా నేనెంత తప్పుచేసాను! ఈ మదిరాపానము చాలా ఘోరమైనది. దీని మత్తు ప్రభావము వలన నా వివేచన నశించినది” అనుకొని ఇక పై ఎవరిచే ఇట్టి తప్పులు జరుగరాదని ఈ విధముగా కట్టడి చేసినాడు.

“ఎంతో కొంచమైనా మదిరాపానము చేయరాదు. అది మహాపాపము”. ఇలా ధర్మనియమం తెలియజెప్పి మళ్ళీ ఇలా అన్నాడు. కానీ తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే కదా! నేను చేసిన తప్పును సరిదిద్దుకొనెదను. మృతసజీవని విద్యను నా కడుపులో సూక్ష్మరూపములో ఉన్న కచునకు ఉపదేశించెదను. ఆపై అతనిని బ్రతికించెదను. కచుడు నా ఉదరము చీల్చుకు వచ్చి మృతుడనైన నన్ను బ్రతికించెదడు” శుక్రుడు అలాగే చేశాడు. కచుడు శుక్ర గర్భం నుంచి బయటకు వస్తూనే గురువుగారిని బ్రతికించినాడు.

అప్పుడు దేవయాని తన ప్రేమను వ్యక్త పరచి తనను వివాహమాడమని నిర్బంధించింది. అంతట కచుడు “సోదరీ! నీవు నా గురు పుత్రికవు. కావున నాకు చెల్లెలివి అవుతావు. నీకిట్టి అధర్మ కోరిక కలుగరాదు” అని హితవు చెప్పాడు. నిరాకరించిన కచునిపై క్రోధిత అయి దేవయాని కచుని ఇలా శపించినది. “నన్ను హింసిచిన ఫలముగా ఈ విద్య నీకు ఉపకరించదుపో!” దేవయాని అమయాకత్వాన్ని చూసి ఇలా సమాధానమిచ్చాడు కచుడు:

“చెల్లీ! విద్య ఎన్నడూ నిరుపయోగం కాదమ్మా! ఈ విద్య నాకు ఉపకరించకపోతేనేమి? అర్హులైన పరులకు నేర్పి వారికి ఉపయోగపడతాను. సమాజశ్రేయస్సుకై నా విద్య ఉపకరించుట కన్నా నాకేమి కావాలి?” అని చెప్పి ఆనందముగా తిరిగి వెళ్ళిపోయాడు కచుడు.

పిల్లలూ! మనమీ కథలోని నీతులను మరొక్కమార చూద్దాము:

– దేశం కోసం ఒక గ్రామాన్ని, గ్రామం మేలుకై ఒక కటుంబాన్ని, కుటుంబ శ్రేయస్సుకై ఒక కుటుంబ సభ్యుని త్యజించుట ధర్మము. ఈ సూక్ష్మం ఎరిగిన బృహస్పతి తన ప్రియ కుమారుని ప్రాణాలను సైతం లెక్కసేయక దేవతలను కాపాడటానికి కచుని రాక్షస గురు వద్దకు పంపిచాడు.

– శత్రువని తెలిసి కూడా అర్హుడైన వాడు కాబట్టి కచునికి సంతోషముగా విద్యనేర్పించి ఆదర్శ గురువైనాడు శ్కుఉడు. కచుడు శ్రద్ధాభక్తులతో విద్యలను అభ్యసించాడు. దేవయాని పట్ల ప్రవరాఖ్య నిగ్రహం చూపించి ఉత్తమ శిష్యుడైనాడు కచుడు. కావున వనకు ఈ శుక్ర కచులు ఆదర్శప్రాయులు కావాలి.

– ఈర్ష అనేది పెనుభూతము. మత్సరముచే దారుణముగా కచుని చంపివేసినారు రాక్షసులు. అట్లు చేసి కచునికి సంజీవనీ మంత్రోపదేశం కలుగుటకు చేచేతులారా వారే కారణమైతిరి. వివేకహీనులు తెలియకనే వారికి వారే కీడు కలిగించుకొనెదరు.

“జాగ్రత్త గల వారికి కాలమే పూలబాట”



# సెప్టెంబర్లు నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : **9848520336.**

**మేషం :**



**సు**ఖసంతోషాలతోను ధైర్యమయిన బుద్ధి ప్రదర్శనతోను కాలక్షేపం చేస్తారు. కుటుంబంలోని పెద్దలు ఆరోగ్యం విషయంలో అనుకూలము. 15వ తేదీ తరువాత యింకా అనుకూలము. కొన్ని పనులలో సోమరితనం అధికంగా ప్రదర్శిస్తారు. స్నేహితుల వలన చికాకులు తప్పవు అనే చెప్పాలి. 15వ తేదీ తరువాత దైనందిన కార్యము అకాలంలో పూర్తి అవుతాయి. ప్రతి విషయంలోను అసంతృప్తి ఉంటుంది. ఋణ విషయంగాక చికాకులు తప్పవు. ఆర్థిక విషయంలో ఆదాయం శ్రమ యుక్తంగా అందుతుంది. ఖర్చులు అధికంగా ఉంటాయి. చికాకు ఉంటుంది. ఆరోగ్యం విషయంలో బాగా యిబ్బందులు ఉన్నట్లు భావిస్తాయి కాని యిబ్బందులు ఉండవు అనే చెప్పాలి.

**వృషభం:**




**కొ**త్త వ్యవహారములు జోలికి వెళ్ళవద్దు. అందరి నుండి మంచి సహకారం లభిస్తుంది. సోమరితనం బాగా పెరుగుతుంది. చెడు ఆలోచనలు ఎక్కువ దృష్టి పడతాయి. కొత్త వ్యవహారములు జోలికి పోవద్దు అని సూచన. వ్యాపార పెట్టుబడులయందు చికాకులు రాగలవు. మానసిక ఆందోళనలు ఎక్కువగా ఉంటుంది. పుణ్యకార్యముల యందు శుభకార్యముల యందు ఆసక్తి పెరుగతుంది. వృత్తి విషయములయందు సానుకూల వాతావరణం ఉంటుంది. ఆర్థిక విషయములయందు ఆదాయం సాధారణ స్థాయిగా లాభదాయకంగా అందుతుంది. ఖర్చులు సానుకూలమే. ఆరోగ్యం విషయంలో అవయవ ప్రతికూలతలు ఎక్కువ. విద్యార్థులకు కాలం అనుకూలమే.

**మిధునం:**



**కు**టుంబ సౌఖ్యం బాగా ఉండడంతో చాలా పనులలో ఉల్లాసంగా కాలక్షేపం చేస్తారు. అన్ని పనులు సరదాగా చేసుకుంటూ వెళ్ళే అవకాశం ఉన్నది. దేనికీ వెనుకడుగు వేయరు. వృత్తి విషయంలో ప్రశాంత చిత్తంతో మెలుగుతారు. అందరి నుండి సహాయ సహకారములు బాగా అందుతాయి. వ్యాపారస్తులకు వర్కర్స్ ప్రాబ్లమ్స్ అసలు ఉండవు. షేర్ వ్యాపారులు మంచి వ్యాపారం చేయుటకు అనుకూలం. ఋణ విషయములలో చికాకులుంటాయి. ఆర్థిక విషయములయందు ఆదాయం బాగా ఉన్ననూ ఖర్చులూ అధికంగా ఉంటాయి. అయితే యిబ్బంది ఉండదు. ఆరోగ్యం విషయంలో అంతా సుఖప్రదమే యిబ్బందులు ఉండవు. విద్యార్థులకు కాలం అనుకూలము.

**కర్కాటకం:**



**ఏ**దో తెలియని నిస్సత్తువ వెంబడిస్తుంది. 15వ తేదీ నుండి అంతా మంచి కాలమే ప్రతి పనిలోనూ సానుకూల ఫలితాలు అందుకుంటారు. ఎవరినీ ఏ పని గురించి ఆశ్రయించకండి. మీరు స్వయంగా ఆలోచించి చేయు పనులు అన్ని సక్రమంగా సకాలంలో నడిచి పోతాయి. అంతేకాకుండా కుటుంబము మరియు వృత్తి విషయాలలో మీకు సమస్యలు రాకుండా మీరే స్వయంగా జాగ్రత్తలు తీసుకుంటారు. ఋణ ప్రతిబంధకములు అధికము అనే చెప్పాలి. ఆర్థిక విషయములయందు ఆదాయము, ఖర్చు రెండూ కూడా కొంచెం విచిత్రమై యిబ్బందులు కలుగ చేయును. ఆరోగ్య విషయంలో కొంచెం 15వ తేదీ వరకు జాగ్రత్తలు పాటించాలి. విద్యార్థులకు కాలం అనుకూలమే.

**సింహం :**



**మం**చి పనులు కూడా చెడు అయ్యే సరిస్థితి ఉంటుంది, చాలా జాగ్రత్తగా కాలం గడవలెను. అంతేకాక దూరప్రాంత ప్రయాణములు చేయవద్దని సూచన, మితభాషణ ఓర్పు చాలా అవసరం. ఋణ విషయంగా అవమానస్థితి పొందవలసి ఉంటుంది. అందరితోను జాగ్రత్తలు పాటించండి. శుభకార్య విషయంగా అడ్డంకులు వాహనము నడిపే విసయంకా చికాకులు సర్వత్రా కార్యఆలస్యం ఈనెల ప్రత్యేక చికాకులు. స్నేహ పూర్వక వాతావరణం సృష్టించుకోండి. ఆర్థిక విషయాలయందు ఆదాయం సాధరణ స్థాయి ఫలితాలతో ఉండి ఖర్చు అధిక స్థాయిలో ఉంటుంది.

మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



15వ తేదీ వరకు పనులు వేగిరం చేయండి. చక్కగా పనులు పూర్తి అవుతాయి. 15వ తేదీ నుండి కాలం అనుకూలం లేదు. అప్పుడు చికాకులు తప్పవు. ప్రణాళికా బద్ధంగా వ్యవహరించండి. ఋణ విషయాలయందు ఎంతో అనుకూలము ఉంటుంది. వుద్యోగ వ్యాపార పనుల యందు అధికారుల నుండి ఒత్తిడి తప్పదు. రోజూవారి మరియు బంధుమిత్రుల రాకపోకలయందు మీకు అధిక శ్రమం ఖర్చు ఎక్కువగా ఉంటాయి. ఆర్థిక విషయముల యందు ఆదాయం ఖర్చు  రెండూ కూడా అధికంగా ఉండి యిబ్బంది పెడతాయి. ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తలు పాటించాలి. ముందు జాగ్రత్తలు పాటించాలి.

**తుల :**



చక్కటి జీవన శైలితో మంచి ఫలితాలు అందుకుంటారు. మంచి సలహాలు సంప్రదింపులు జరుగుతాయి. కుటుంబ విషయాలలో సత్ఫలితాలు అందుకుంటారు. అంతేకాదు ప్రతి పనిలోను సకాలంలో సత్ఫలితాలు అందడం వలన ప్రశాంతంగా ఉంటారు. మిత భాషణ, ఓర్పు, తెలివి ప్రదర్శించి అంతటా విజయం అందుకుంటారు. మాతృసౌఖ్యం ఉంటుంది. స్వేఛ్ఛా ప్రవర్తన కలిగి ఉంటారు. వాహన లాభం విద్యాభివృద్ధి కలిగి ఉంటారు. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగా ఉంటుంది. ఖర్చులు కూడా స్వాధీనం చేసుకుంటారు. ఋణ బాధ ఉండదు. ఆరోగ్య విషయాలలో అంతటా శుభ ఫలితాలు అందుతాయి. విద్యార్థులకు కాలం అనుకూలము.

**వృశ్చికం:**



అంతటా కార్య ఆలస్యం ఉంటుంది. అయితే  అంతటా కార్య జయమే. మీరు తెలివి, చాకచక్యం, ధైర్యం సందర్భానుసారంగా ప్రదర్శించి మంచి ఫలితాలు అందుకుంటారు. నూతన ప్రయోగాలు చేయకుండా ఉంటే ఈ నెలఅంతా సానుకూలమయిన కాలమే. ద్వితీయార్థం చాలా అనుకూలము తక్కువ. ముఖ్యంగా స్నేహితులతో జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలి. తరచు ఉద్యోగ విధినిర్వహణా అవరోధము కలుగుతాయి. ఆర్థిక విషయాల యందు ఆదాయము మరియు వ్యయము, ఋణ విషయములు సానుకూలంగానే ఉంటాయి. ఆరోగ్య విషయాలలో యిబ్బందులు లేని విషయంగానే ఉంటుంది. విద్యార్థులకు కాలము అనుకూలమే.

**ధనుస్సు :**



ముఖ్యమయిన విషయాలలో మాత్రమే ప్రయాణాలు చేయండి. కుటుంబ సభ్యుల కలహాలకు దూరంగా ఉండండి. ఓర్పు చాలా అవసరం. తెలివిగా ప్రణాళికలు చేస్తారు. భార్యా పిల్లల సహకారం, సహాయం పొంది మంచి జీవనం ఉంటుంది. కార్యాచరణ అంతా తెలికపాటిగా సాగుతుంది. ఆర్థిక విషయాలయందు ఆదాయం ఖర్చులకు సరిపడా అందుతుంది. ఖర్చులు ఋణములు పరిధిలో ఉంటాయి. ఆరోగ్య విషయంలో అనూకూల స్థితి ఉంటుంది. విద్యార్థులకు అంతా శుభసూచకమే.

**మకరం :**



యిబ్బందికరమయిన గ్రహచారం అయితే కాదు., కానీ జాగ్రత్తలు తీసుకోవలసిన కాలము. తొందరపాటు నిర్ణయాలు శ్రేయోదాయకం కాదు. కలహాలకు దూరంగా ఉండండి. భయము అధికంగా ఉంటుంది. తెలియక చేసిన పొరపాట్ల వలన కొన్ని చికాకులు తప్పకుండా వస్తాయి. దుర్మార్గుల వలన కూడా మీ వృత్తి విషయంలో యిబ్బందులు రాగలవు. ప్రయాణములు అధికంగా చేయవలసి వస్తుంది. జాగ్రత్తలు పాటించండి. ఆర్థిక విషయముయందు ఆదాయం తక్కువ అయినా ఖర్చులు నియంత్రించి జాగ్రత్త పడతారు.

**కుంభం :**



బంధుమిత్ర సహకారం తక్కువ. అంతేకాదు ఈ నెల గ్రహచారం ఏమీ అనుకూలంగా లేదు. బహు జాగ్రత్తలు తీసుకోండి. నవ గ్రహారాధన చేయండి. 15వ తేదీ తరువాత చాలా జాగ్రత్తలు తీసుకోండి. అన్నవస్త్రములు సకాలంలో అందని స్థాయి దోషం ఉంటుంది. భార్యా పుత్ర జ్ఞానులతో మీరు బహు జాగ్రత్తగా సంచరించి కలహములు రాకుండా జాగ్రత్త పడాలి. ఋణ ప్రతిబంధకములు ఉండవు. ఆర్థిక విషయములయందు ఆదాయం మరియు ఖర్చు మీ యొక్క కార్యములకు అనుకూలంగా అందుతుంది. ఆరోగ్య విషయంలో శారీరక బడలికలు ఎక్కువ అవుతాయి. విద్యార్థులకు అనుకూలం లేదు.

**మీనం :**



తెలివిగా ఓర్పుగా పనులు సానుకూలం చేసుకుంటారు. అందరూ సహకరిస్తారు. ఉద్యోగ వ్యాపార విధినిర్వహణ చాలా అనుకూలం. అంతా బాగుంటుంది. తెలివిగా ప్రవర్తించి ప్రతి పనిలోను సానుకూలం చేసుకుంటారు. వర్కర్స్ బాగా ప్రతిపనిలోను సహకరిస్తారు. మంచి ఆలోచనలు చేయడం, వాటిని అమలు చేయడం, లాభాలు అందుకోవడం సహజంగా ఉంటుంది. ఆర్థిక విషయములయందు ఆదాయం అవసరాలకు తగిన రీతిగా సకాలంలో అందుతుంది. ఆరోగ్య విషయములో శారీరక బడలికలు అధికంగా ఉంటాయి కాని యిబ్బందులు ఉండవు.

## వధువులు:

యజ్ఞోపవీతం వివాహబంధం

**1.**వైదికి,కర్ణకమ్మ,శ్రీవత్సస,25-12-1989,కురుమేటి గాయత్రి,లనూరాధ నక్షత్రం,యం.సి.ఏ.,బి.ఇ.డి.,5.4",ఎరుపు,నెల్లూరు,నారాయణ జూనియర్ కాలేజిలో నెలకు:10వేలు,**కా.వి:**సాఫ్ట్‌వేర్/లెక్చరర్/ఉపాధ్యాయుడు,**కాంటాక్ట్:** కె.వి.రాధా కృష్ణమూర్తి,గుంటుపల్లి,బి.ఓ,బొడ్లగూడూరు.యస్.ఓ, ప్రకాశం జిల్లా-523110,సెల్:889708970.

**2.**వైదికి,తెలగాణ్యం,ఇసుకపల్లి వెంకట సాయి శ్రవంతి.(డైవర్సీ),పు.తే:23-9-1989,తెల్లవారుఝామున 4.15ని॥లకు,మైత్రేయస, ఆరుద్ర-4వ పాదం,సింహ లగ్నం,బిటెక్ (ఈ.ఈ.ఈ),5.5",తెలుపు,ఉద్యోగం ప్రస్తుతం చేయడంలేదు. **కా.వి:** శాఖాభేదం లేదు, ఉద్యోగం మరియు ఇల్లు ఆస్తులు ఉండాలి,30సం॥ల లోపు వుండాలి,రెండవ వివాహమైనా ఫర్వాలేదు**కాంటాక్ట్:** ఐ.పి.ఆర్.శర్మ,పోస్టల్ అసిస్టెంట్,7/2,ఏ.టి.అగ్రహారం,గుంటూరు-522004.సెల్: 9492732655,9492046244

## వరుడు:



**1.**వైదికి,కర్ణకమ్మ,శ్రీవత్సస,25-12-1989,కురుమేటి గాయత్రి,లనూరాధ నక్షత్రం,యం.సి.ఏ.,బి.ఇ.డి.,5.4'',ఎరుపు,నెల్లూరు,నారాయణ జూనియర్ కాలేజిలో నెలకు:10వేలు,**కా.వి:**సాఫ్ట్‌వేర్/లెక్చరర్/ఉపాధ్యాయుడు,**కాంటాక్ట్:** కె.వి.రాధా కృష్ణమూర్తి,గుంటుపల్లి,బి.ఓ,బొడ్లగూడూరు.యస్.ఓ, ప్రకాశం జిల్లా-523110,సెల్:889708970


**కొద్ది కాపీలే ఉన్నాయి!**

### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3

**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.**

**వివరాలకు:**
యజ్ఞోపవీతం,శివాలయం వీధి,
మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!

### ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి, 3నెలలు పత్రిక పంపబడును.
సెల్:9966250595


### జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు....................................................................
పుట్టిన తేది..................................
పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం..................................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)............................
..........................................................................................
..........................................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


www.sriskandamarriage.org
Brahmana Vivahavedika
updated/Photogallery
Free Registration
Register with e-mail Obtain
I.D. No & pass word
malakpeta Hyderabad-36
phone : 040-24152229
cell: 9177362229
cell: 9493698858


**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్

శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.



### వధువులు:

**1.**జి.వి,శ్రీవత్సస,పానుగంటి సుమ,తెలుపు,14-4-1989,ఉదయం .9.05, విశాఖపట్నం,పుష్యమి-4,బి.డి.యస్,5.4, బెంగుళూరు లో హెల్త్‌కేర్ హాస్పటల్‌లో ఉద్యోగం, నెలకు.రూ.30వేలు, **కా.వి.:** శాఖ, ఉపశాఖలు, డాక్టరు/ ఇంజనీరు/ గవర్నమెంటు/ బ్యాంకు ఉద్యోగం, **కాంటాక్ట్:** తండ్రి:పి.నాగేశ్వరరావు,విశాఖపట్నం,సెల్:9949686359, 9618087598.

**2.**ఆ.ని,పరాశర,వల్లూరి లక్ష్మీ భార్గవి,16-1-1990,ఉదయం: 11. 12,కాకినాడ,5.4",బి.ఫార్మశి,**కావి:** సాఫ్ట్‌వేర్/మెడికో,శాఖ,ఉప శాఖలు,**కాంటాక్టు:** తండ్రి: రామమోహన్,కాకినాడ,సెల్: 879072 6672,9063358322.

**3.**వై.ములికినాడు,భరద్వాజస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10,కర్నూలు,ఆరుద్ర-3,5.3",కా.వి:మెడికో పనిచేయుచున్న వారు (యం.డి/యనస్తేషియా,**కాంటాక్టు:**తండ్రి:రాఘవశర్మ, కర్నూలు, సెల్: 9490 552488,8008959269.

**4.**గోల్కొండవ్యాపారులు భారద్వాజస, బోయనపల్లి రుక్మిణి, పుతే: 17-10-1984, సమయం: రాత్రి 7.32, రామచంద్రాపురం, నక్షత్రం:పునర్వసు 3వ పాదం, ఎత్తు:5.2, విద్య:యం.బి.బి. యస్, ఉద్యోగం:**కాకినాడలో డాక్టర్**, **కావి:**యంబిబియస్, యండి సాఫ్ట్ వేర్, **కాంటాక్టు:** తండ్రి రామదాసు, కాకినాడ, సెల్:090087 67327, 918978942404.

**5.**అని.కౌశికస,ఉల్లగంటి నాగ ఐశ్వర్య,5.5,1-9-90,ఉదయం. 3.15,అద్దంకి,పూర్వాషాడ,ఎరుపు,బి.టెక్.(ఐ.టి),యల్.డబ్లు.ఇ: ఆర్.యస్. నెలకు రూ.30వేలు,**కా.వి:** శాఖ/ఉపశాఖ,పి.జి./సాఫ్ట్ వేర్ **కాంటాక్ట్:** తండ్రి వై.రాంబాబు,సెల్:9966621489,

**6.**స్మార్త,ములికినాడు,హరితస,పి.నాగప్రవల్లిక,12-9-1988,ఉత్తర-3,5.5".ఎరుపు,యం.టెక్,హైదరాబాద్‌లోఉద్యోగం,**కావి:**శాఖ/ఉప శాఖ,యం.టెక్,**కాంటాక్టు:** తండ్రి: రామమోహనశాస్త్రి, అనంతపురం, సెల్:7032731920.

**7.**వై.వి,బేతనభట్ల కావ్యలక్ష్మీ, అమృతవల్లి, 21-3-1986, 5.7", బి.టెక్ (ఇ.సి.ఇ),మంచి ఉద్యోగం,ఆస్తి,అందం,**కావి:** అదేశాఖ,పి.జి, సాఫ్ట్‌వేర్,పి.జితో మంచి ఆస్తిపాస్తులు వుండాలి, **కాంటాక్టు:** తల్లి: సరస్వతి, గుంటూరు,సెల్:5229258.

**8.**వై.వె,హరితస,మద్దూరి హరిప్రియ, పుతే:23 - 1- 1991, నక్షత్రం: భరణి, ఎత్తు:5.1, విద్య:బి.టెక్, రంగు:ఎరుపు, ఉద్యోగం: క్రిశంన్ట్ చెన్నయ్ జీతం:నెలకు 25వేలు, **కాంటాక్టు:** తండ్రి: శ్రీనివాసరావు, బెంగళూరు, సెల్:9866902910.

**9.**నందవదికి, కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే:30-10- 1989, నక్షత్రం:స్వాతి 4వ పాదం. ఎత్తు:5.0, రంగు:ఎరుపు, విద్య:యం.టెక్, **కావి:**పిజి, శాఖ/ఉపశాఖ, **కాంటాక్టు:** తండ్రి రాము, టెలిఫోన్, మహబూబ్‌నగర్, ఫోన్:0854-2247577.

**10.**కైడిన్యస,వై.వె,బురుగుల సుచిత్ర,ఆరుద్ర-3,16-81990, గుంటూ రు, రాత్రి.10.20,బిటెక్,5.3,కోటక్ మహేంద్ర రూ.35 వేలు,తండ్రి: లక్ష్మీనారాయణ,సెల్:9885536313, 98858 99480,9885229258

**11.**ఆ.ని.,కౌండిన్యస,నడింపల్లి పావని,పుతే:12-12- 1984, సమయం: ఉదయం 11.10 నక్షత్రం:పుష్యమి 3వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్, ఉద్యోగం:కాలేజ్ లెక్చరర్, కావి:అదే శాఖ, పిజి/సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:** తండ్రి:సాంబశివరావు, గుంటూర్, సెల్:9949525008.

### వరులు:

**1.**ఆ.ని.,హరితస, గంజాము సత్యనారాయణ, పుతే:20-7-1974, సమయం: ఉదయం 10.30, వేటపాలెం నక్షత్రంము: పుష్యమి 4వ పాదం, విద్య:యం.సి.ఎ., ఉద్యోగం:టెక్‌మహేంద్ర సాఫ్ట్‌వేర్, టీమ్ లీడర్, **కావి:** శాఖ/ఉపశాఖ,డిగ్రీ/పీజి,**కాంటాక్టు:** శివరామకృష్ణ,హైదరాబాద్, ఫోన్:040 -27973414, సెల్: 9866145583.

**2.**ఆ.ని.,హరితస,భట్రాజు రవిశంకర్,పుతే:8-12-1983,ఉదయం: 4.05, నక్షత్రం:ఉత్తరాషాఢ 2వపాదం, విజయవాడ, ఎత్తు:5.8,ఉద్యోగం :సీటియస్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం: సంవత్సరానికి 8లక్షలు, సొంతఫ్లాట్సు, **కావి:** డిగ్రీ/పీజీ, **కాంటాక్టు:** తండ్రి: లక్ష్మయ్య, ఆంధ్రాబ్యాంక్, హైదరాబాద్, ఫోన్:040-27650116.

**3.**ఆ.ని,భరద్వాజ,వుండవల్లి నవీన్ కుమార్,20-6-1985, పునర్వసు-4పాదం,ఎరుపు,5.9'',బి.టెక్,మెకానికల్,విప్రో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు,హైదరాబాద్,టీమ్ లీడర్,వార్షికంగా రూ.8.5 లక్షలు,ఆస్తిపాస్తులు కలవు**కావి:**అదేశాఖ,డిగ్రీ/సాఫ్ట్‌వేర్**కాంటాక్టు:** తండ్రి: వుండవల్లి శేషప్రసాదు,సెల్:08645272312.

**4.**ఆ.ని., భారద్వాజస,ఖండవల్లి సందీప్, పుతే:23-5-1986, సమ యం:ఉదయం10.00, కాకినాడ, ఎత్తు:5.7, నక్షత్రం: విశాఖ2వ పాదం, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, యం.యస్. యుయస్ఎ, ఉద్యోగం: సాఫ్ట్ వేర్ ఇంజనీర్, జీతం:సం॥ రూ.36లక్షలు **కావి:**బి.టెక్/శాఖాబేధం కలదు, **కాంటాక్టు:** తండ్రి: పార్థసారధి, హైదరాబాద్, ఫోన్:040-240 41472. సెల్: 9985432106.

**5.**హరితస,వైదికి,వెలనాడు,ఆకెళ్ళ ప్రశాంత్ దీప్,20-10-1981, సాయంత్రం:4.30,తణుకు,పునర్వసు-4, యం.టెక్, సాఫ్ట్‌వేర్,హైదరాబాద్,రూ.10లక్షలు,ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ప్రాజెక్టు,**కా.వి.** శాక/ఉపశాఖ,పి.జి/సాఫ్ట్‌వేరు అవసరము,అయితే ఫారెన్, **కాంటాక్టు:**తండ్రి: ఏ.కె.కృష్ణమూర్తి,హైదరాబాద్,సెల్: 040- 27639609, 9969 569400.

# వివాహ పరిచవేదికల సమాచారం

## ఒంగోలులో అక్టోబరు 4వతేదీన వివాహ పరిచవేదిక

ఒంగోలు: ఒంగోలు లాయర్‌పేటకు చెందిన శ్రీవెంకట రమణ ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికను అక్టోబరు 4వతేదీన ఒంగోలులోని పోలీస్‌గ్రౌండ్స్ ఎదురుగా గల స్వాతి కళ్యాణమండపం లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించబడనున్నట్లు పరిచయవేదిక నిర్వాహకులు శ్రీమతి మంచళ్ళ జానకిదేవి,గుడ్లూరు ప్రకాశరావు,మాగంటి శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 25వతేదీ వరకు రిజిస్ట్రేషన్ జరుగు తుందని వారు తెలిపారు. స్పాట్ రిజిస్ట్రేషన్ అక్టోబరు 4వతేదీన జరుగుతుందని వారుచెప్పారు. ఈ పరిచయ వేదికకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,దివంగిత గుండ్లాపల్లి ఆదినారాయణ కుమారులు వెంకట కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వారు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిచయ వేదిక గురించి మరింత సమాచారం కోసం:సెల్: 898526 1128,9440540051, 9985962097లను లేదా 9247817335, 9949572556లను సంప్రదించవచ్చు.

## డిసెంబరు 25వతేదీన హైదరాబాద్‌లో వైష్ణవి వివాహ పరిచయవేదిక

హైదరాబాద్: హైదరాబాద్ కొత్తపేట మోహన్‌నగర్‌లోని వైష్ణవి కేటరర్స్ వారి వైష్ణవి బ్రాహ్మణ వధూవరుల వివాహ సమాచార కేంద్రం వారురాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల భారీ ఉచిత వివాహ పరిచయవేదికను డిసెంబరు 25వ తేదీన హైదరా బాద్‌లోని న్యూనాగోల్‌లో న్యూనాగోల్ సిటి బస్‌స్టాప్ దగ్గర గల శ్రీ ఆనంతుల అంజిరెడ్డి గార్డెన్స్ నందు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగనున్నట్లు పరిచయ వేదిక నిర్వాహకులు పి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్స్ డిశంబరు 7వ తేదీ వరకు స్వీకరించగల మని వారు తెలిపారు. తదుపరి ఎట్టి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ చేసుకోబడవని వారు చెప్పారు. ఈ పరిచయ వేదికలో పాల్గొనే వారు ఎలాంటి రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించవలసిన పనిలేదని,ఉచితంగా వచ్చిన వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం: 9848492121, 9030023143ను సంప్రదించవచ్చు.

**ఫోటోతో రూ.200/- ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంవేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:..........................................................................................

పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:....................................................జీతం వివరాలు (నెలకు)రూ.................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..........................................................................

.............................................................................................................................

పూర్తి చిరునామా:: –...............................................................................................

.............................................................................................................................

ఫోన్:............................. సెల్:..................................మీరు యం.ఓ. చేసినతేది:...................


**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**


**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik



# దసరా నవరాత్రి రోజులలో అన్నదానం చేయండి. శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారి కృపకు పాత్రులు కండి !



అక్టోబరు 13వ తేది నుండి 22వ తేది వరకు ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మహా క్షేత్రంలో వెలసిన మహిమాన్విత శ్రీమత్ బాలా త్రిపురసుందరీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతాయి.

ఈ ఉత్సవాల సందర్భముగా తొమ్మిది రోజులు భక్తులు విశేషంగా ఈ క్షేత్రానికి విచ్చేస్తారు. విరివిగా విచ్చేసే భక్తులకు " అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం " నిత్యం పులిహోర, పాయసం అమ్మవారికి నైవేద్యం సమర్పించబడుతుంది.

ఈ శరన్నవరాత్ర మహోత్సవాలు 9 రోజులు మీ పేరు మీద అన్నదానం జరుపుటకు **రూ. 50,116/- లు** చెల్లించిన మీ పేరు మీద తొమ్మిది రోజులు అన్నదానం జరుపబడును. మీ గోత్ర నామాలతో పూజ చేయించి, ప్రసాదం అమ్మవారి ఫోటో, కుంకుమ రిజిష్టర్ పోస్టు / కొరియర్‌లో పంపబడును. ఒక్కరోజు మీ పేరుతో (మీరు కోరుకున్న రోజు) అన్నదానం జరుపుటకు **రూ. 5,116/-లు** పంపిన ఆ రోజు అన్నదానం జరిపి, మీ పేరుతో పూజ చేయించి, ప్రసాదం, కుంకుమ, అమ్మవారి ఫోటోను రిజిష్టర్ పోస్టు / కొరియర్‌లో పంపబడును.

ఈ మహత్ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకొనేవారు **" అఖిల భారత నిత్యాన్నదాన సత్రం "** కు ఒక్క రోజైతే రూ. 5,116/-లు, 9 రోజులైతే రూ. 50,116/-లు SBI Tripuranthakam Online No. **34626606882**, **IFSC Code SBIN0003728** పంపగలరు. వివరములకు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, అమ్మవారి దేవస్థానం వద్ద, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 9440458916,

**Website:www.tripuranthakambrahmanasatram.com E-Mail : abnas.tripuranthakam@gmail.com**

## యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిష్టర్ చేయించుకోండి.



యజ్ఞోపవీతం వివాహ బంధం ద్వారా మా వివాహం జరిగింది.

### యజ్ఞోపవీతం వివాహ బంధం రిజిస్ట్రేషన్ వివరాలు

బయోడేటా + మంచి కార్డు సైజు ఫోటో + మీకు కావలసిన అబ్బాయి / అమ్మాయికి వుండవలసిన లక్షణాలు తెలుపుతూ ఈ క్రింది కేటగిరిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

**1) క్లాసిక్ - 90 రోజులు రు. 1050/-** చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు+ ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాస పత్రికలో మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.


**2) క్లాసిక్ ప్లస్ - 120 రోజులు రు. 1550/-** చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు+ ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును 4 నెలల పాటు పత్రిక ఉచితంగా పంపబడును.

**3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/-** లు చెల్లించిన మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించబడును. + 6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ పైకం SBI ఆన్‌లైన్ నెం. **30186257961 లేదా సిండికేట్ బ్యాంక్ ఆన్‌లైన్ నెం. 36673070001720** కు జమ చేసి yagnopaveetham@gmail.com కు ఫోటో + వివరములు పంపగలరు. లేదా వివరాలు + ఫోటో కొరియర్ / పోస్ట్ పంపదలచినవారు యజ్ఞోపవీతం మార్కాపురం పేరుతో డి.డి. తీసి **యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం- 523 316,** ప్రకాశం జిల్లా చిరునామాకు పంపగలరు.

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/DLGS/2012-2015 Despatch Date : every Month 4th
September 2015 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postel Licence No. L/RNP/YV/NDL-2/1-1-2014 to 31-12-2016

# నైమిశారణ్యములో శ్రీ సత్యనారాయణ వ్రతము, శ్రీ రుద్ర హోమములు నిర్వహించుకొనుట





మీకు జీవితంలో కష్టనష్టాలను తొలగించుకుంటూ, తలపెట్టిన కార్యక్రమములో విజయాలను సాధించుకుంటూ మీ వృత్తి వ్యక్తిగత అభివృద్ధులకు,మీరు ఆయురారోగ్య అష్టఐశ్వర్యములు పొందుటకు నైమిశారణ్యములో ప్రతి పౌర్ణమి యందు మీ పేరిట శ్రీసత్యనారాయణ వ్రతము, శ్రీసుదర్శన, శ్రీరుద్రహోమములను నిర్వహింపజేసి ప్రసాదాలను కొరియర్/రిజిష్టర్‌పోస్టులో పంపగలము.

## నైమిశారణ్య వివరములు-ప్రాశస్త్యము.

ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రరాజధాని లక్నోకు 100కిలోమీటర్ల దూరంలో వాయవ్య దిశలో ఉన్నది. సత్యయాగములో ఆవిర్భవించినదై భారతదేశంలోని ప్రాచీన ముఖ్య అరణ్యములలో ప్రథమములైన భారతదేశ సంస్కృతి ఆధ్యాత్మికతల చరిత్రలో సంబంధం వున్న ప్రతి ఒక్కరికీ ఆశ్రమన్నది కల్పించినదై యున్నది. చక్ర తీర్థము,ఆది| గంగా,(గోమతి నది),దధీచిగుండు,లింగధారిణి లలితాదేవి,రుద్రఘాట్,సర్వేశ్వర మహాదేవ్,సూతగదద్దె,
వ్యాస గద్దె,హనుమాన్ గర్హి వంటి దర్శనీయమైన స్థలములెన్నో ఇక్కడ గలవు.మనము వారిచే నోములు,వ్రతాలుఅన్నీ సూతక మహర్షిచే ప్రవచించబడినది ఒక్కడే. 18పురాణములను ప్రవచించ బడినదీ ఇక్కడే.చిరంజీవులు,మహర్షులెందరో చెట్ల రూపమున,సూక్ష్మరూపములో తపమాచరిస్తున్న ఈ అరణ్యం మహా పురాతనమైనది.పుణ్యప్రదమైనది.ఇక్కడ ఒక్క క్షణం ఆధ్యాత్మికతను కేటాయించినా,వేలరెట్లు ఫలితమునిస్తుంది.

ప్రతి పౌర్ణమి తిథులయందు నైమిశారణ్యములో నిర్వహించుకార్యక్రమములు – పారితోషికములు

1. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము ఒక్కొక్కదానికి రూ.351/-
2. పైవాటిలో ఏదైన రెండు కార్యక్రమములకు – రూ.551/-
3. పై మూడు కార్యక్రమములకు రూ.711/-
4. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము లను ఒక్కొక్కదానికి (12 నెలలు) నిర్వహించుటకు – రూ.3,516/-
5. సంవత్సరములో 12 పౌర్ణమిలలో ఏవైనా రెండు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.5,116/-
6. సంవత్సరములో 12 పౌర్ణమిలలో మూడు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.7,216/-

పై మొత్తమును "యజ్ఞోపవీతం"యస్.బి.ఐ ఆన్‌లైన్ అకౌంట్ 30186257961,(ఐ.యఫ్.యస్.కోడ్: యస్.బి.ఐ.యన్ 0012918) లేదా సిండికేట్ బ్యాంకు ఆన్‌లైన్ అకౌంట్‌కు నెం. ..............................ఐ.యఫ్.యస్.కోడ్ .................... పంపుతూ మీ గోత్రనామాలు,చిరునామా,సెల్ నెంబరు తెలిపిన యెడల,ప్రతి పౌర్ణమికి పూజాదికాలు మీ గోత్రనామాలుతో జరిపించి,మీకు ప్రసాదము,హోమ భస్మము కొరియర్/రిజిష్టర్‌పోస్టు నందు పంపగలవారము.

**ఈ కార్యక్రమములు ప్రత్యక్షంగా వచ్చి జరిపించుకునేవారు :**

నైమిశారణ్యమునకు మన తెలుగు రాష్ట్రాల నుండి వెళ్ళుటకు 5 లేదా 6రోజులు పట్టును.5 రోజులకు రూ.5,500/- 6 రోజులైతే రూ.6,600/-లు ఒక్కొక్కరికిఖర్చు అగును. అక్కడ పూజలకయ్యే పారితోషికములకు మరియు రానూ,పోనూ లక్నో వరకు టిక్కెట్లు (అక్కడ నుండి నైమిశారణ్యమునకు వెళ్ళిరాను రవాణాచార్జి ఉభయదాతే భరించవలసి వుంటుంది.)
నైమిశారణ్యములో 2లేదా 3రోజుల వరకు వసతి,భోజనము,పై పారితోషికములు
లలో చేరి ఉన్ననూ,మరియు అదనముగా ఈ కార్యక్రమములలో స్వయముగా పాల్గొనుటకు ఒక కార్యక్రమమునకు స్వయముగా పాల్గొనుటకు రూ.1,116/-,రెండింటికి రూ.1,616/-,మూడింటికి రూ.2,116/-లు చెల్లించాలి.
గమనిక:-రైలు రిజర్వేషనుల కారణముగా 3నెలల ముందే మీ ప్రతిపాదన తెలపాలి.
లక్నోకు రైలు తెలుగు రాష్ట్రాల నుండి ప్రతి రోజు హైదరాబాద్,వరంగల్/విజయవాడ నుండి ఉండును. కనుక ఈ నెలకు వీలైనట్లు రిజర్వేషన్ చేయబడును.

మరిన్ని వివరాలకు: **యజ్ఞోపవీతం,5/51 శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా, సెల్:9966250595 / 9440458966 / 9912417906 లను సంప్రదించవచ్చు.**

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK